WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జూన్ 21, 2025 | సంపుటి - 21 | సంచిక 275 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



TV3 CHANNEL

## రోడ్డు ప్రమాదంలో 9మంది దుర్మరణం

బెంగాల్‌లో లారీని ఢీకొన్న బొలెరో వాహనం

02

## భారత్ కోసం గగనతలం తెరిచిన ఇరాన్

### ఇరాన్ నుంచి భారతీయ విద్యార్థులు వెనక్కి



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉద్ధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసి వేసిన ఎయిర్‌స్పేస్‌ను ఆ దేశం తెరిచింది.

02

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

- వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర
- ఇంగ్లీష్ ఒక వారధిలాంటి భాష మాత్రమే
- అమిత్ షా వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్



02

## కాళేశ్వరం దండగమారి ప్రాజెక్ట్



- దానిపై మరిన్ని నిధులు వృధా చేయడం తగదు
- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని కీలక వ్యాఖ్యలు

02

# బనకచర్లపై చర్చలకు సిద్ధం

## జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం

## ఏపీతో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం



- ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
- 23న కేబినేట్‌లో చర్చించి ఏపీని చర్చలకు ఆహ్వానిస్తాం
- బీఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు
- ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్ రెడ్డి

02

*బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు.*

**న్యూఢిల్లీ, జూన్20(నినాదం):**

ఏపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయన్నారు.

## లాల్ సలామ్.. రవన్న...



- కడసారి కన్నీటితో వీడ్కోలు
- తల్లడిల్లిన వెలిశాల...తరలివచ్చిన నేతలు
- ఎర్రజెండాల నడుమ ఘన నివాళులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ఆంధ్రా సరిహద్దుల్లో రెండు రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, అలియాస్ గణేష్‌కు కన్నీటితో కడసారి వీడ్కోలు పలికారు. గురువారం రాత్రి రంపచోడవరంలో పోస్టుమార్టం నిర్వహించిన పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యుల కు అప్పగించారు. ప్రత్యేక వాహనంలో గాజర్ల రవి అలియాస్ గణేష్ భౌతిక కాయాన్ని స్వస్థలం జయశంకర్ భూపాల పల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాలకు శుక్రవారం ఉదయం తీసుకొచ్చారు. గాజర్ల రవి అంత్యక్రియలను గ్రామంలోనే నిర్వహించడంతో పెద్ద ఎత్తున గ్రామస్తులు, మాజీలు తరలి వచ్చారు. అంత్యక్రియలు మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత మొదలు కాగా సాయంత్రం 4.30 వరకు కన్నీటితోనే సాగింది. అంతిమ యాత్రలో ఎర్రజెండాలతో వెలిశాల గ్రామం ఎరుపెక్కింది. అంత్యక్రియల్లో పాల్గొన్న విమలక్క గాజర్లపై ప్రత్యేక విప్లవ గీతం ఆలపించింది. గాజర్ల రవి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీలు మధు సూదనాచారి, తీన్మార్ మల్లన్న, చెరుకు సుధాకర్, గద్దర్ కొడుకు సూర్యం, జనశక్తి అమర్, విమలక్క, గాదె ఇన్నయ్య, వివిధ సంఘాల నేతలు, మాజీ మావోయిస్టులు పరామర్శించారు.



## కేసీఆర్‌ను విలన్ చేసే యత్నంలో హరీష్

02

- నీళ్లతో రాజకీయం చేసిన పార్టీ బిఆర్ఎస్
- జగన్‌తో కుమ్మక్కయి కృష్ణ జలాలకు తిలోదకాలు
- భువనగిరి ఎంపి చామల కిరణ కుమార్

## బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

02

### ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం

- 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం
- 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా
- పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి
- బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు





## కడియం శ్రీహరిది నల్లికుట్ల వ్యవహారం

నా మంత్రి పదవి పోతుందని ప్రచారం చేస్తాడా

02

- టిడిపిలో సాగించుకున్నట్లు ఇక్కడ సాగదు
- నాముందు కూర్చోవాలంటేనే నామోషీ ఫీల్
- 22న జరగాల్సిన భద్రకాళి అమ్మవారి బోనాలు వాయిదా
- మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి కొండా సురేఖ విమర్శలు

## పోలవరంతో భద్రాచలం మునక

- రాముడు తెలంగాణలో..భూములు ఎపిలో
- ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి
- తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్

**హైదరాబాద్,జూన్20(నినాదం):**

పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ▸▸తరువాయి2లో..





5లో..

## భూమన కరుణాకర్ బురదజల్లే యత్నాలు

- వేదపారాయణానికి ఎక్కడా లోటు లేదు
- అర్చకులపై వేధింపులు పూర్తి అబద్ధం
- నిర్దిష్ట ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారు
- భూమన ఆరోపణలను తిప్పికొట్టిన టిటిడి

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట



02

రాష్ట్ర హైకోర్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టివేయాలని బండి సంజయ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ డే

### మంత్రి అనగాని సత్యప్రసాద్

5లో..

*అమరావతి, నినాదం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ దినోత్సవ వేడుకలకు సిద్ధమైంది.. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు నిర్వహించనుంది.. దీని కోసం జిల్లాకు 2 లక్షల రూపాయల చొప్పున రూ.52 లక్షలు రెవెన్యూ డేకు ప్రభుత్వం విడుదల చేసింది.. రెవెన్యూ డే సందర్భంగా ప్రతీ రెవెన్యూ జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహించనున్నారు..*

# బనకచర్లపై ఏపీ సీఎంతో చర్చలకు సిద్ధం




న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిరదే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016-2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్దాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరైన నాలెడ్జి లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

# పోలవరంతో భద్రాచలం మునక

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిరదన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీలను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

# కడియం శ్రీహరిది నల్లికుట్ల వ్యవహారం

**వరంగల్,జూన్ 20(నినాదం):**

నా మంత్రి పదవి పోతుందంటూ కడియం శ్రీహరి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు. తన ముందు కూర్చోవడానికి కడియం నామోషీగా ఫీలవుతున్నారని అన్నారు. మీడియాతో ఆమె ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. పలు అంశాలపై స్పందించారు. కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్‌లోని కాంగ్రెస్ కీలక నేతలపై మంత్రి కొండా సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నల్లికుట్ల మనిషి అని ఆరోపించింది. నేను మంత్రిగా ఉంటే నా ముందు కూర్చోవడానికి నామోషీగా ఫీల్ అవుతున్నాడని పేర్కొనింది. అందుకే నా మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడు అని తెలిపారు. ముఖ్యమంత్రి దగ్గరకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గరకు వెళ్లి నా మీద ఉన్నది లేనిది చెబుతున్నాడని చెప్పుకొచ్చారు. తెలుగు దేశం పార్టీలో నడిపించుకున్నట్లు.. ఇక్కడ కూడా నడిపించాలని అనుకుంటున్నాడు అని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. అయితే, నా అదృష్టం ఉంది నేను మంత్రి అయ్యాను.. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యాడని కొండా సురేఖ తెలిపారు. నా కూతురికి అదృష్టం లేదు ఎమ్మెల్యే కాలేదు.. కడియం కూతురికి అదృష్టం ఉంది ఎంపీ అయ్యింది.. నేను ఆమె ఎంపీ పదవి తీయాలని అంటున్నానా అని అడిగారు. అలాగే, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై ఆమె తీవ్రంగా మండిపడిరది. భద్రకాళీ టెంపుల్ ఎవరి సొత్తు



కాదు.. కొందరు తమ సొత్తు అన్నట్లు ఫీల్ అవుతున్నారు.. నాయిని రాజేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరికాదు.. ఆయన అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.. ఆగమ శాస్త్రం ప్రకారమే భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడిరచింది. అక్కడ యాటలు కోస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. కొందరి అభ్యంతరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణపై వివక్ష చూపొద్దు. గోదావరి పుష్కరాలకు రూ. 200 కోట్లు ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశాం. భద్రాచల రాముడి పాదాల నుంచే గోదావరి ప్రవహిస్తుంది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపి.. పుష్కరాల కోసం నిధులు ఇప్పించాలి'అని మంత్రి కొండా సురేఖ కోరారు.

# బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

**పాట్నా,జూన్20(నినాదం):**

బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ




తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద 6,600 మంది లబ్దిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్దిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట

హైదరాబాద్, నినాదం:

రాష్ట్ర హైకోర్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టి వేయాలని బండి సంజయ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారణ చేపట్టిన



ధర్మాసనం తదుపరి విచారణను జూలై 14వ తేదీకి వాయిదా వేసింది. దీంతో పాటుగా కోర్టుకు హాజరు నుంచి బండి సంజయ్‌కు మినహాయింపు ఇచ్చింది.కాగా, 2021 నవంబర్ 15వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండిరగ్‌లో ఉండగా, ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. కాగా సూర్యపేట జిల్లా పెన్‌పహడ్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదయిన కేసు న్యాయస్థానం కొట్టివేసిన విషయం విధితమే. ఈక్రమంలోనే మిగిలిన కేసులు కొట్టివేయాలని హైకోర్టులో బండి సంజయ్ పిటిషన్ దాఖలు చేశారు.

# కాళేశ్వరం దండగమారి ప్రాజెక్ట్

**హైదరాబాద్, నినాదం:**


కాళేశ్వరం ప్రాజెక్టు దండగమారి ప్రాజెక్ట్ అని, దానిపై అనవసరంగా నిధులు వృధా చేయవద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిందని, ఇంకా నష్టాలను ప్రజలపై రుద్దవద్దన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు తీసేసి.. వాటిలోని పైపులను వాడుకోవాలని సూచించారు. ఆ మూడు బ్యారేజీల మరమ్మతులకు రూ.20వేల కోట్లు ఖర్చు అవుతోందని, అంత ఖర్చు పెట్టినా వరద ఉద్ధృతి వల్ల బ్యారేజీలు కొట్టుకుపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఆ మూడు ప్రాజెక్టులకు పెట్టే ఖర్చుకు బదులు ప్రాణహిత పూర్తి చేస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. 3 ప్రాజెక్టులు తీసేయడం వల్ల కేవలం రూ.10వేల కోట్ల నష్టం వస్తుంది. వీటికి మరమ్మతులు చేసే బదులు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో గోదావరిపై 14 చిన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వృథా అని నేను చెప్పలేదు. కేవలం ఆ మూడు బ్యారేజీలపై మాత్రమే మా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. తెలంగాణను సంప్రదించకుండా ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టులు చెపడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపేయాలి. పరివాహక ప్రాంతాల వారీగా నిబంధనల మేరకు నీటి వాటాలు జరగాలి. ఇద్దరు సీఎంలు కూర్చొని బనకచర్ల ప్రాజెక్టుపై మాట్లాడుకోవాలన్నారు. నీటి ప్రాజెక్టులపై రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. పోలవరం ప్రాజెక్టు కడుతున్న ఏపీకి కొత్త ప్రాజెక్టులు ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో పెండిరగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కూనంనేని కోరారు. ఉన్న ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలన్నారు.



# కేసీఆర్‌ను విలన్ చేసే యత్నంలో హరీష్

**హైదరాబాద్, నినాదం:**

బీఆర్ఎస్ నేత హరీష్ రావు వాళ్ల మామ.. మాజీ సీఎం కేసీఆర్‌ను విలన్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆరోపించారు. నీళ్ళు అనే పదంతో బీఆర్ఎస్ రాజకీయం చేసిందని, బీఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని, 2016 సీడబ్ల్యూసీ మీటింగ్‌లో కేసీఆర్ ఏం మాట్లాడారో చెప్పాలన్నారు. కేసీఆర్‌కు ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయిందని విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డితో నాలుగు సార్లు మంతనాలు జరిపి తెలంగాణ నీళ్లకు అన్యాయం చేసింది కేసీఆర్ అని, హరీష్ రావు వైఖరి వల్లే ఏపీ నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే ఆలోచన చేశారని చామల కిరణ్ అన్నారు. గోదావరి జలాలపై గొంతు చించుకునే బీఆర్ఎస్ నేతలు.. కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. హరీష్ రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని, బీఆర్ఎస్ నేతలు సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డిని చూడలేక పోతున్నారని అన్నారు. నదీ జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ రావు తెలుసుకోవాలన్నారు. నీళ్ళ అంశంపై తనకు, కేసీఆర్‌కు తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటు



న్నారని, తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిందే కేసీఆర్ అని చామల కిరణ్ ఆరోపించారు. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే ఈ పంచాయితీ మొదలైందన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చునని అన్నారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారన్నారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారన్నారు. బేసిక్స్ కాదు తమకు ఎథిక్స్ ఉన్నాయి కాబట్టే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఎంపీ చామల కిరణ్ అన్నారు.



# యోగాతో యోగ్యత వస్తుంది

**హైదరాబాద్ :**

యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో 9మంది దుర్మరణం

కోల్‌కతా :

పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. శుక్రవారం ఉదయం జాతీయ రహదారి-18పై నోమిషల్ గ్రామ సమీపంలో బొలెరో వాహనం.. ఎదురుగా



వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారంతా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే వారంతా అప్పటికే మృతి చెందారని వైద్యులు వెల్లడిరచారు. ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే పురులియాలోని బారాబజార్ పోలీస్ స్టేషన్ పరిధి అడబానా గ్రామంలో జరిగిన వివాహానికి వీరంతా హాజరై.. కారులో తిరిగి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రం నిమ్డిసమీపంలోని తిలైతాండ్‌కు వారంతా వెళ్తున్నారని వివరించారు. అతి వేగంతోపాటు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ప్రమాద వార్త తెలియగానే వారి కుటుంబలో తీవ్ర విషాదం నెలకొంది. కొన్ని గంటల క్రితమే వీరంతా వివాహ వేడుకల్లో పాల్గొని.. సందడి చేశారని.. పెళ్లికి వచ్చిన బంధువులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వీరు బయలుదేరిన కొన్ని గంటలకే మృతిచెందారని తెలుసుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# భారత్ కోసం గగనతలం తెరిచిన ఇరాన్


**న్యూఢిల్లీ, నినాదం:**

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉద్ధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసివేసిన ఎయిర్‌స్పేస్‌ను ఆ దేశం తెరిచింది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢల్లీకి తీసుకువస్తున్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢల్లీకి చేరుకుంటారు. కాగా, ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థులతో వస్తున్న తొలివిమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు న్యూఢల్లీ చేరే అవకాశం ఉంది. రెండో విమానం శనివారం ఉదయం, మూడో విమానం అదేరోజు సాయంత్రం ఇండియాకు చేరుకుంటాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేసింది. అయితే ఇండియా కోసం ప్రత్యేకమైన క్యారిడార్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇరాన్‌లో 4,000 మందికి పైగా భారతీయులు నివసిస్తుండగా, వీరిలో సగం మంది విద్యార్థులు ఉన్నారు. 'ఆపరేషన్ సింధు' కింద భారత ప్రభుత్వం 110 మంది భారతీయ విద్యార్థులను ఇప్పటికే న్యూఢల్లీకి తీసుకువచ్చింది. వీరంతా ఇరాన్ నుంచి అర్మేనియా చేరుకోవడంతో అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో ఢల్లీతీసుకువచ్చారు. వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. అనంతరం ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతిదాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు పక్రియ సులభం కానుంది. ఇదిలాఉంటే, ఇరాన్‌లో దాదాపు 4వేల మంది భారతీయులు ఉండగా.. అందులో 2వేల మంది విద్యార్థులేనని సమాచారం.

# ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

**న్యూఢిల్లీ,జూన్20(నినాదం):**

ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువు



కోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్త

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, జూన్ 20(నినాదంన్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125-గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ విప్, కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొని ఉన్న సీసీ రోడ్డు పనులు, భూగర్భ డ్రైనేజీ పనుల సమస్యను ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, ఇదే కైసర్ నగర్ ప్రాంతంలో ప్రతీ గల్లీలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్ సదుపాయం కల్పించడంతో పాటు కైసర్ నగర్ ప్రధాన రహదారిని అభివృద్ధి పరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మల్లారెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం మాధవి, ఈఈ కిష్టప్ప, వివిధ విభాగాల అధికారులు, మరియు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, అజయ్ గుప్తా, మక్సూద్, సాయి బాబా, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, నవీన్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, నయీం, శ్రీనివాస్ యాదవ్, కిషోర్, వాహీద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా, మామి తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారం

## దండే విఠల్, ఎమ్మెల్సీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 20(నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలోని 05,14,15,29,27 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్సీ దండే విఠల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరుపేదల సొంతంటి కల సాకారం ప్రజా ప్రభుత్వ యొక్క లక్ష్యమని, ఇందులో ఎవరైనా దళారులు చేతివాటం ప్రయోగిస్తే కఠినచర్యలు ఉంటాయని అని హెచ్చరించారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని ఆయన లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా **HYDERABAD - KHAIRATABAD** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **22.09.2025** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, H.NO: 6-2-664,
Chintal Basti, Khairatabad,
Telangana State, Pin – 500004.
Phone No - 09188902283,
08138911628.
Email id - mgkha3039@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# డా.భూంరెడ్డి, రవీందర్ రావు కుటుంబాలను పరామర్శించిన మంత్రి బండి సంజయ్

## ఆర్ఎస్ఎస్ ప్రముఖులు దక్షిణామూర్తిని, బీజేపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మంత్రి



**కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం రోజున బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో పర్యటించారు. ప్రముఖ వైద్య నిపుణులు, ఎంతో మందికి వైద్య సేవలందించిన డాక్టర్ సీహెచ్. రవీందర్ రావు ఇటీవల మరణించిన నేపథ్యంలో కోరెం గ్రామంలోని రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకు ముందు, కరీంనగర్ లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన డాక్టర్ భూంరెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భూంరెడ్డి కుమారుడితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాక్టర్ భూంరెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది పేదలకు వైద్య సాయం అందించిన డాక్టర్ భూంరెడ్డి, డాక్టర్ రవీందర్ రావుల మరణం బాధాకరమని ఈ సందర్భంగా బండి సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రముఖులు బూర్ల దక్షిణామూర్తి మాతృమూర్తి ఇటీవల మరణించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడులోని వారి నివాసానికి వెళ్లారు. దక్షిణామూర్తిని పరామర్శించారు. అట్లాగే ఇటీవల మరణించిన కరీంనగర్ లోని గాయత్రినగర్ బీజేపీ బూత్ అధ్యక్షులు వెంకటరమణ కుటుంబాన్ని, ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డ చర్లబూత్కూర్ బీజేపీ కార్యకర్త జడ కుమార్ లను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు.

# ఆరోగ్య సూత్రం.. యోగా మంత్రం

- క్రమం తప్పకుండా యోగా చేస్తే రోగాలు దూరం
- యోగాపై యువతలోనూ పెరుగుతున్న ఆసక్తి
- చిన్న పట్టణాల్లోనూ విస్తరిస్తున్న యోగా శిక్షణ కేంద్రాలు
- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం



**కోదాడ,నినాదం:** దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులు, ఒత్తిళ్ల కారణంగా చాలా మంది బీపీ, షుగర్, థైరాయిడ్, ఉబకాయం, ఆస్తమా, నరాల బలహీనత వంటి అనారోగ్య సమ స్యలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆస్పత్రుల చుట్టూ తిరిగి వేల రూపా యలు ఖర్చుచేసినా వచ్చిన రోగాలు మాత్రం పూర్తిగా నయం కావడం లేదు. ఇలాంటి రోగాలు, రుగ్మతలను జయిం చాలంటే నిత్యం యోగా సాధన చేయా లని యోగా గురువులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా ప్రతిరోజు అరగంట నుంచి గంట వరకు యోగాసనాలు వేయడం ద్వారా మానసిక ప్రశాంతత తో పాటు రోగనిరోధక శక్తి పెరిగి ఎటువంటి రోగాలు దరిచేరదని పేర్కొంటున్నారు. యోగాసనాలు వేయడం వలన అన్ని శరీర భాగాలు కదులుతూ శరీరంలో ఎలాంటి కఠినమైన సమస్య వచ్చినా ఎదుర్కోవడానికి సన్నద్ధం కావొచ్చని వివరిస్తు న్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో యోగా, వ్యాయామంపై ప్రజల్లో ఆసక్తి పెరిగింది. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామం ఒక్కటే మార్గ మని భావించిన ప్రజలు రోజులో కొంత సమయా న్ని యోగసనాల కోసం వెచ్చిస్తున్నారు. ఒకప్పుడు నగరాలకు పరిమితమైన యోగా శిక్షణ కేంద్రాలు, వ్యాయామ కేంద్రాలు, జాగింగ్ సంస్కృతి ఇప్పుడు చిన్న చిన్న పట్టణాలు, గ్రామాలకు విస్తరిస్తోంది.

**మానసిక ప్రశాంతత లభిస్తుంది..**
**సిరికొండ శ్రీనివాస్, యోగ నిపుణులు...**
సమాజంలో యోగాపై ఆసక్తి పెరిగింది. వయసుతో సంబం ధం లేకుండా యోగా చేయ వచ్చు. నిరంతరం యోగా, సూర్యనమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ప్రతిఒక్కరూ రోజులో కొంత సమయాన్ని వెచ్చించి యోగా చేస్తే వ్యాధులన్నీ దూరమై, మానసిక ప్రశాంతత లభిస్తుంది. మనకు ఎంత పని ఉన్నా నిత్యం యోగాసనాలు తప్పకుండా వేయాలి. అప్పుడే ఉల్లాసంగా, హుషారుగా ఉంటాం. ఎలాంటి రుగ్మతలు వచ్చినా తట్టుకుని నిలబడే శక్తి వస్తుంది. మానసిక ప్రశాంతతపొందవచ్చు.

# కార్గిల్ వీరుడు గోపయ్య

## దేశం కోసం చేసే సేవలు మరువలేనివి

**కోదాడ,జూన్ 20 (నినాదం న్యూస్):** కార్గిల్ వీరుడు నాయక్ గోపయ్య దేశం కోసం చేసిన సేవలు మరువలేని అని ఆర్మీ ఆఫీసర్లు అవల్దార్ రమేష్ రెడ్డి, అవల్దార్ కింగ్ ఆల్ లక్ష్మణ్, సుబేదార్ పనాంజి, అహల్దార్ సయ్యాజి లు అన్నారు.ఐ వి ఓ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో కోదాడలో నాయక్ గోపయ్య 1999 కార్గిల్ యుద్ధ వీరుడు భారత ప్రభుత్వం తరపున వీరమరణం పొందిన నాయక్ గోపయ్యకు ఢిల్లీ ఆర్మీ హెడ్ నుంచి అవార్డునుగోపయ్య భార్య వీరనారి శారదకు శుక్రవారం అందించారు. ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గూండా మధుసూదన రావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ ప్రెసిడెంట్ పైడిమర్రి సత్యబాబు, ఎంఈఓ సలీం షరీఫ్, మెటల్స్ వై ఉపేందర్ రావ్, కే వెంకన్న, జే వెంకన్న, ఐ వి ఓ యూత్ కమిటీ సెక్రటరీ నవీన్ గోవింద్, జగనీ ప్రసాద్, రహీం, భరత్, కే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని, జూన్ 20(నినాదం న్యూస్):** పాఠశాలలో అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మంథని మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామంలోని మండల పరి షత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంథని లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలికలు, జే.బి.ఎస్ (జూనియర్ బాయ్స్ స్కూల్)లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి బోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని సూచించారు. పాఠశాలలకు వచ్చే పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని అన్నారు. పిల్లల హాజరు రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలని అన్నారు.మంథనిలో ఉన్న బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జే.బి.ఎస్ (జూనియర్ బాయ్స్ స్కూల్)లో కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్ వంటి పనులు నెలన్నర రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏఈ పీఆర్ అనుదీప్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక మహిళా సంఘ సభ్యులు

# పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



**నల్లగొండ ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్):** స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు వివిధ రకాల ఉత్పత్తులు, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన సహాయ, సహకా రాలను ప్రభుత్వ సంస్థల ద్వారా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టిటిడిసి కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్త సహకారంతో అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా) సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ రకాల వస్తువుల ఉత్పత్తి, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటు ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిది ద్దేందుకు ఉద్దేశించి నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులు ఒక్కొక్కరుగా కాకుండా, ఒక సంఘంగా ఏర్పడి, ముఖ్యంగా ఇందిరా మహిళా శక్తి సంఘాలుగా ఏర్పాటై వివిధ రకాల యూనిట్ల తో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లయితే రుణాలతో పాటు, వ్యాపార నిర్వహణకు అవసరమైన మెళకువలు, పరిజ్ఞానాన్ని ఆయా సంస్థల ద్వారా అందించడమే కాకుండా పూర్తి సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇదివరకే అనేక రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్నందున వాటికి మార్కెటింగ్, బ్రాండింగ్ తో పాటు ,ఏ ప్రాంతంలో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేస్తే మంచి ఆదాయం వస్తుందో, లాభసాటిగా ఉంటుందో అన్న విషయాలను అలీప్ సంస్థతో పాటు, వివిధ రకాల కంపెనీల సహకారాన్ని తీసుకొని వారికి తోడ్పాటును అందించే కార్యక్రమా లను చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిద్వారా మహిళలే సొంతంగా ఒక కంపెనీని ప్రారంభించి సీఈఓ స్థాయికి ఎదగవచ్చని ఆమె సూచించారు. అందువల్ల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు నూతన వ్యాపారాలు, యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఏపీ డి శ్రవణ్ కుమార్,అలీప్ సంస్థ సెక్రటరీ పద్మజ, కమిటీ సభ్యురాలు పద్మావతి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి లక్ష్మీ ప్రియ, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్యాంసుందర్ తదితరులు, పాల్గొన్నారు.

# కాస్తులో ఉన్నాం..

## భూ రికార్డుల్లో పేర్లు నమోదు చేయండి

### జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో నిమ్మగూడెం రైతుల వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎన్నో ఏండ్లుగా కాస్తులో ఉన్న భూముల రికార్డుల్లో తమ పేర్లను నమోదు చేయాలని మహాముత్తారం మండలం నిమ్మగూడెంకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. నిమ్మగూడెం గ్రామ శివారు లోని సర్వేనెంబర్ 113, 114, 117, బిట్లు బాసర పహాని ద్వారా 1954 -55వ సంవత్సరంలో అటవీ శాఖ భూమిని తమ పూర్వీకులు ఆదివాసీలుగా గుర్తించి ఆ భూమిలో ఉన్న చెట్లను చదును చేసి సాగు చేసుకున్నట్లు తెలిపారు. ఆ సమయంలో అటవీశాఖ అధికారులు భారత అటవీ హక్కు చట్టం 1927 ప్రకారం తమ పూర్వీకులను అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరు పరిచారని, అయితే తమ పూర్వీకులు సాధించుకున్న భూమిలో తాము మోకాపై ఉన్నామని, కానీ అనర్హుల పేర్లను స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు షెడ్యూల్డ్ ప్రాంతం వారు అని తెలిసి కూడా వీరి పేర్లను రికార్డులో నమోదు చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అయితే జిల్లా కలెక్టర్ టూర్‌లో ఉంటడంతో ఏవో కు వినతి పత్రం అందించారు. వినతిపత్రంను జిల్లా కలెక్టర్‌కు అందించి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఏఓ రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిమ్మగూడెం రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**HFS | Hiranandani Financial Services**

**హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, • వెబ్‌సైట్: www.hfs.in, • టెలిఫోన్ నం. (022)-25763623. • CIN No.: U65999MH2017PTC291060

**స్వాధీనతా ప్రకటన**
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు) అనుబంధం-4 ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,** (ఇకమీదట HFS రిఫర్ చేయబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు కంపెనీ యొక్క అధీకృత అధికారిచే దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)కు జారీ చేసిన **డిమాండ్ నోటీసు(ల)** ప్రకారము సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత(ల)కు/ సహ రుణగ్రహీత(ల)కు/ హామీదారు(ల)కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) క్రింద నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే HFS వారికి చెల్లించవల్సిన దిగువ తెలిపిన రుణబకాయి మొత్తం దానిపై వడ్డీతో ఛార్జీకి లోబడియుండను.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ సహ రుణగ్రహీత పేరు మరియు చిరునామా | సెక్యూర్డ్ ఆస్తులు తనఖా ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
| --- | --- | --- | --- | --- |
| 1. | కస్టమర్ ఐడి: 57485 క్రింద లోన్ ఎక్స్‌పోజర్ LAN : 4375034101017951 1) జక్కుల వెంకట రమణ (రుణగ్రహీత) 2) జక్కుల జయలక్ష్మి (సహ- రుణగ్రహీత) క్ర.సం.1 & 2 చిరునామా : ప్లాట్ నెం.161, ఈస్ట్ వినాయక హిల్స్, ఫేజ్-2, హైదరాబాద్, తెలంగాణ (ఇండియా)-500058. | టి.ఎస్. రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద బాలాపూర్ రెవెన్యూ మండలం, అల్మాస్‌గూడ గ్రామంలో గల సర్వే నెం.91లో ఆర్‌సిసి రూఫ్‌తో 2340 చ.అ.ల ప్లింత్ ఏరియా (గ్రౌండ్ ఫ్లోర్ 780 చ.అ.లు, మొదటి అంతస్తు, 780 చ.అ.లు, రెండవ అంతస్తు, 780 చ.అ.లు కలిగినది) కలిగి 150 చ.గ.లు లేదా 125.41 చ.మీ.ల విస్తీర్ణం, ప్లాట్ నెం.161 తూర్పు భాగముపై నెం.22-161/ఇపి, (పిటిఐఎన్ నెం.1177037725) గల ఇంటి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 20' వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నెం.222, తూర్పు : ప్లాట్ నెం.162, పడమర : ప్లాట్ నెం.161 పడమటి భాగము. భూమికి జత చేయబడిన ఏవైనా లేదా ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో వాటిపై కట్టడాలతో భూమికి ఏవైనా జత చేయుటకు శాశ్వతంగా బిగించిన వాటితో కలిపి. | తేది: 11.04.2025 రూ. 63,05,142/- (రూపాయలు అరవై మూడు లక్షల ఐదు వేల ఒక వంద నలభై రెండు మాత్రమే) | 18.06.2025 |

ప్రదేశం : రంగారెడ్డి, తెలంగాణ
తేది : 21.06.2025
సం/-
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు

**HINDUJA HOUSING FINANCE**

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క చట్టం నెం. 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు/ LAN | తేది నాటికి రావలసిన బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | భౌతికముగా స్వాధీనతా తేది |
| --- | --- | --- | --- | --- |
| 1. | 1. శ్రీమతి మల్లరోలు రాజ్యలక్ష్మి ...రుణగ్రహీత, 2. శ్రీ మధుగాని రాజేందర్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: పోతిరెడ్డిపేట్, దుబ్బాక, సిద్దిపేట, 502102, దుబ్బాక, ప్రభుత్వ పాఠశాల దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502102 మరియు సర్వే నం. 1917, 1922ఎ, పోతిరెడ్డిపేట్, దుబ్బాక, సిద్దిపేట-502102, దుబ్బాక, ప్రభుత్వ పాఠశాల దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502102 రుణ నెం. AP/WGL/SDPH/A000000032 &CO/CPC/CPOF/A000001553 | 12/07/2024 & రూ. 20,79,751/- (రూపాయలు ఇరవై లక్షలు డెబ్బై తొమ్మిది వేల ఏడు వందల యాభై ఒకటి మాత్రమే) | 25-06-2025 Rs. 21,85,563 - | 14-06-2025 |
| | **ఆస్తి వివరణ:** మధుగానివాడ, పోతిరెడ్డిపేట గ్రామ పంచాయతీ పరిధిలో సిద్దిపేట జిల్లా, దుబ్బాక మండలం, పోతిరెడ్డిపేట గ్రామం వద్ద సర్వే నెం. 1917 & 1922/ఎలో 240 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 45 & 46లలో 745.20 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్‌లో అసెస్‌మెంట్ నెం. 844, డోర్ నెం. 1-1ఎ51తో గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 24' రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 44లోని ఖాళీ ప్రదేశము, **ఉత్తరం:** ప్లాట్ నెం. 36 & 37 లోని ఖాళీ ప్రదేశము, **దక్షిణం:** 18' రోడ్డు. | | | |
| 2. | 1. శ్రీమతి అలియజా మహేబూ షేక్, ...రుణగ్రహీత, 2. శ్రీ శ్రీనివాస్ అద్ల, ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: ప్లాట్ నం 37, గుర్రం బాబీ రెడ్డి కాలనీ, అల్మాస్‌గూడ రోడ్, గుర్రం గూడ, నాదర్గుల్, రంగారెడ్డి, తెలంగాణ - 501510 రుణ నెం. AP/KPL/KMPL/A000000095 | 04/01/2025 & రూ. 37,60,654 /- (రూపాయలు ముప్పై ఏడు లక్షల అరవై వేల ఆరు వందల యాభై నాలుగు మాత్రమే | 04-01-2025. & Rs. 37,60,654/- | 18-06-2025 |
| | **ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, ఉప జిల్లా నకిరేకల్, నకిరేకల్ నగర పంచాయతీ క్రింద నల్గొండ జిల్లా, నకిరేకల్ మండలం & గ్రామం వద్ద హరిజనవాడ కాలనీలో బ్లాక్ నెం. 2, సర్వే నెం. 507లో 368.94 చ.గ.లు లేదా 308.47 చ.మీ.ల విస్తీర్ణములో 1153.0 చ.అ.లతో గ్రౌండ్‌ఫ్లోర్ (ఆర్‌సిసి) మరియు 474.0 చ.అ.లతో (ఏసిసి)లతో నెం. 2-134తో గల గృహము యావదాస్తి. **ఇంటి సరిహద్దులు: ఉత్తరం:** 10' రోడ్డు, **దక్షిణం:** వరికుప్పల వెంకన్న గృహము, **తూర్పు:** వరికుప్పల తిరుపతయ్య గృహము, **పడమర:** వరికుప్పల రాములు గృహము. | | | |
| 3. | 1. శ్రీ గంగాల రామచంద్రం ...రుణగ్రహీత, 2. శ్రీమతి బైతి జ్యోతి ...సహ-రుణగ్రహీత, ఇ.నెం. 1-10, నర్సాపురం, సిద్దిపేట తెలంగాణ, ఇండియా-502375 మరియు నెం. ఇ.నెం. 16-5-33/4 నర్సాపురం, సిద్దిపేట, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502375. రుణ నెం. AP/WGL/SDPH/A000000002&CO/CPC/CPOF/A000000396 | 27/02/2024 & రూ. 11,52,626/- (రూపాయలు పదకొండు లక్షల యాభై రెండు వేల ఆరు వందల ఇరవై ఆరు మాత్రమే | 20-07-2025. & Rs. 11,03,201/- | 14-06-2025 |
| | **ఆస్తి వివరణ:** సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మండలం, మున్సిపాలిటీ మరియు సిటీ, నర్సాపురం పాత గ్రామ పంచాయతీ, నర్సాపురం వద్ద సర్వే నెం. 477/రూ మరియు 477/ఎ/ఎ లలో మొత్తం 110.83 చ.గ.లు తత్సమానమైన 92.66 చ.మీ.ల విస్తీర్ణములో 826 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగిన సెల్లార్ ఫ్లోర్ & 740.50 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగిన 1వ అంతస్తులతో ఇ.నెం. 16-5-33/4 కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** గారిపల్లి కనకయ్య గృహము మరియు ఖాళీ ప్రదేశము, **పడమర:** బట్టా యాదవ్వ మరియు ఖాళీ ప్రదేశము, **ఉత్తరం:** నర్సాపురం రోడ్డు, **దక్షిణం:** గంగళ్ళ కనకవ్వ ఖాళీ ప్రదేశము. | | | |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉందును.
తేది: 21.06.2025, ప్రదేశము: కరీంనగర్
సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**Chola** Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సి54 & 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032, టి.ఎన్.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డు ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు)లను సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)**లో వివరించిన విధముగా నిర్మాణాత్మక స్వాధీనములోకి తీసుకోబడినవి, వాటిని దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడును. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా రుణగ్రహీత/తనఖాదారు(లు)/ సంబంధిత రుణగ్రహీత/ తనఖాదారులు (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు),** ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://www.cholamandalam.com** మరియు **www.auctionfocus.in**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| [A] రుణ ఖాతా నెం. / రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
| --- | --- | --- | --- | --- | --- |
| రుణ ఖాతా నం.(లు): HL050DA000037193 1. శ్రీ/ శ్రీమతి రాజశేఖర్ ఆలేక 2) శ్రీ/ శ్రీమతి యెల్క యల్లమ్మ క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా : ఇ.నం. 1-1-45/1/బి/2, తాల్లగడ్డ, సూర్యాపేట్, ఎస్‌వి కాలేజీ దగ్గర వెనుకవైపు, సూర్యాపేట - 508213. మరియు క్ర.సం. 1 & 2 కొరకు సర్వే నం. 781, ప్లాట్ నం. 127, దక్షిణ భాగం, బ్లాక్ నం. 1, వార్డు నం. 1, సూర్యాపేట రెవెన్యూ, సూర్యాపేట మున్సిపల్ పరిధిలో నల్గొండ జిల్లా, ఎస్‌వి కాలేజీ దగ్గర వెనుకవైపు, సూర్యాపేట - 508213. | 19.06.2025 నాటికి బకాయి మొత్తం రూ. 22,62,617/- (రూపాయలు ఇరవై రెండు లక్షల అరవై రెండు వేల ఆరు వందల పదిహేడు మాత్రమే) | సూర్యాపేట మండలం మరియు జిల్లా, పరిధిలో సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని సర్వే నం. 781 లోని బ్లాక్ నం. 1, ప్లాట్ నం. 127లోని 101.05 చ.గ.ల. విస్తీర్ణం లోని నివాసిత గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ఎస్‌వి డిగ్రీ కాలేజి, ఉత్తరం: ప్లాట్ నం. 127 లోని భాగము, దక్షిణం: ప్లాట్ నం. 128. | నిర్మాణాత్మక స్వాధీనత | రూ. 19,00,000/- (రూపాయలు పంతొమ్మిది లక్షలు మాత్రమే) / రూ. 1,90,000/- (రూపాయలు ఒక లక్ష తొంభై వేలు మాత్రమే) | 09.07.2025న ఉ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |

తనిఖీ తేది & సమయం : 07.07.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 08.07.2025న సా॥ 05.00 గం॥ల వరకు

* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు అదనం. ఆస్తి తనిఖీకి సంబంధించి ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందుటకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **శ్రీ షేక్ అల్తాఫ్ మరియు అతని మొబైల్ నెం. 9966867687, శ్రీ శ్రీనివాస్ మరియు అతని మొబైల్ నెం. 9652322006 / శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖావి,** సంప్రదించు నెం. **7305990872,** అధికారిక **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణ భారములు లేవు.

తేది : 21.06.2025
ప్రదేశం : సూర్యాపేట, తెలంగాణ
సం/- అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

# వివాదాలలో ఉన్న ఇండ్ల స్థలాల విషయంలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్):** పంచాయితీ కార్యదర్శులు సివిల్ వివాదాలు,న్యాయస్థన విచారణలో ఉన్న సివిల్ కేసులలో జోక్యం చేసుకోకూడదు-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. శుక్రవారం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు సివిల్ వివాదాల్లో, ముఖ్యంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో జోక్యం చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కొన్ని సందర్భాల్లో, న్యాయస్థానాల్లో విచారణ జరుగుతుండగానే పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద స్థలాల్లో/ఇళ్లలో ఇంటి నంబర్లు కేటాయించడం లేదా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల గ్రామస్థాయిలో న్యాయపరమైన సంక్లిష్టతలు పెరిగి, వివాదాలు మరింత తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఈ రకమైన చర్యలు అనధికారికమైనవిగా, పరిపాలనా హెూదాకు అతీతమైనవిగా పరిగణించబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.అందువల్ల పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద ప్రాంతాల్లో/ఇళ్లలో లేదా వివాదాల్లో ఉన్న సందర్భాల్లో ఇంటి నంబర్లు లేదా ఆస్తి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ఇలాంటి అనధికారిక చర్యలను జిల్లా యంత్రాంగం ఇకపై సహించబోదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ విషయం పై ఎంపిడిఓలు, ఎంపిఓలు పై సూచనలపై పంచాయతీ కార్యదర్శులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

# ఆరోగ్య ప్రదాయిని యోగా !

నవ్వించడం యోగం..నవ్వకపోవడం రోగం అన్నారు. నవ్వుకూడా ఓ ఆరోగ్యప్రక్రియ అని అందరూ తెలుసుకోవాలి. ఇకపోతే యోగా అన్నది భారతీయ జీవన విధానంలో ఉన్న ప్రాచీన ప్రక్రియ. ఇది శాస్త్రీయంగా రుజువు చేయబడింది. యోగాను పరిచయం చేసిన మనదేశం..ఇప్పుడు అంతర్జాతీయ యోగాను కూడా జరుపుకునేలా చేసింది. మనావులు ఎక్కడ ఉన్నా, ఏ స్థితితలో ఉన్నా యోగా వల్ల అనేకానేక రుగ్మతలను నిర్మూలించవచ్చు. యోగాతో శరీరం క్రమపద్ధతిలో మార్పు చెందడమే గాకుండా, జీర్ణప్రక్రియయతో పాటు, నాడీ వ్యవస్థను అదుపులో ఉంచుతుంది.. ఓ రకంగా చెప్పాలంటే యోగా అలవర్చుకున్న వారికి వారి శరీరం చెప్పినట్లుగా నడుచుకుంటుంది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురా వటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపితం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్య కర మైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి. యోగా తో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్య రాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడా నికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచిం చారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమం గగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు , ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంత మైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాద నతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము, రాజయోగం, కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజు కునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతర మైన శ్వాసపక్రి యతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమ తౌల్యం ఏర్పడు తుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్ని కలిగించే కార్యక్ర మం. ఇందులో యోగాసనాలు, శ్వాస పక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందుపరుచబడి ఉంటాయి. శరీరం సౌష్ట వంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రొతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుత మేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగా ఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్దీ ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారీరక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహ దపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వచ్ఛతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణా యామం మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. అందుకే విధిగా అంతా యోగాను అలవాటు చేసుకుంటే ఉత్తమమైన జీవన విధానం అలవడుతుంది.

ఎడిటోరియల్

# "ఆచార్యుని యాదిలో ధర్మపురి"

**నేడు జయశంకర్ వర్ధంతి**



తెలంగాణ జాతిపితగా, తెలంగాణకు పెద్దదిక్కుగా, మేధావులకు మేధావిగా, నిజాం నిరంకుశ పాలన నుండి, విలీనం అనంతరం, తెలంగాణకు జరిగిన అన్యాయాలను, అణువణువునా వ్యతిరేకించి తెలంగాణ తొలి, మలి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ పెద్దసారుగా, పేరెన్నికగన్న ఆచార్య జయశంకర్ ధర్మపురి క్షేత్రంలో చేసిన, ఉత్తేజిత ప్రసంగం క్షేత్ర వాసులకు నిత్య జ్ఞాపకం గానే ఉంది. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఉపకులపతి, తెరాస మార్గ నిర్దేశకులు, దివంగత కొత్తపల్లి జయశంకర్ 2008 లోక్ సభ ఉప ఎన్నికల సందర్భంగా, ధర్మపురి పుణ్యక్షేత్రంలో చేసిన సుదీర్ఘ ప్రసంగం, జగిత్యాల జిల్లా మేధావి వర్గానికి దిశా నిర్దేశం చేసింది. తెలంగాణ విద్యావంతుల వేదిక ధర్మపురి మండల శాఖ ఆధ్వర్యంలో, 2008 మే 24 వ తేదీన, క్షేత్రస్థ గోదావరి తీరాన కర్నె అక్క పెల్లి కళ్యాణ మండపంలో నిర్వహించిన, విద్యావంతుల సదస్సులో జయశంకర్ ప్రధాన ప్రసంగికుని గా చేసిన ప్రసంగం, తెలంగాణ వేర్పాటు వాదుల హృదయాలను తట్టి లేపింది. "తెలంగాణ ఉద్యమానికి విరామాలున్నా, విరమణ లేదు", అంటూ ప్రారంభించి మాజీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ జయశంకర్, "ఆరు దశాబ్దాల కాలగమనంలో, తెలంగాణ ఉద్యమాలను ప్రత్యక్షంగా చూడ గలిగి, ప్రత్యక్ష సాక్షిగా తాను ఉన్నానని, వెనుకబాటు తనంపై, తెలంగాణలో జరుగుతున్న ఉద్యమాలకు, అప్పుడప్పుడు విరామాలు ఉన్నా, విరమణ అనేది లేదని" తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని వివరించిన తీరును, విద్యావంతులు ఇంకా గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ఆ సందర్భంగా జయశంకర్ మాట్లాడుతూ 1952 లో వరంగల్ విద్యార్థి ఉద్యమించి, కాల్పులలో అసువులు బాసినాడు అని, 50 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమాల నేపథ్యంలో, వలసపాలకులు అణగ తొక్కుతునే ఉన్నారని, తెలంగాణ విద్యావంతుల వేదిక పార్టీలకు అతీతంగా, ప్రజలను చైతన్యవంతులను చేసే, గురుతర బాధ్యత నిర్వహిస్తున్నారని కీర్తించారు. భావజాల వ్యాప్తి, ఆందోళనలు, రాజకీయ ప్రక్రియ అనే 3 పార్శ్వాలుగా ఉద్యమాలు కొనసాగుతాయని, తప్పని స్థితిలో వీటిని ముడిపెట్టడం జరుగుతుందన్నారు. 2004 మార్చిలో కరీంనగర్ లో, సోనియాగాంధీ బహిరంగ సభలో తాము అధికారంలోకి వస్తే,ప్రజలు తెస్తే, తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా మెదలగలమని ప్రకటించారని, ఆ తర్వాత మౌనముద్ర దాల్చారని, రాజశేఖర్ రెడ్డి పూటకో మాట మారుస్తూ, తెలంగాణకు అడ్డు తగులు తున్నారని ఆరోపించారు. తేప తేపకు మాట మార్చి, తెలంగాణ ఎవరు ఇస్తారు అని ప్రశ్నించి, వివిధ స్థాయిలలో ప్రకటనలు ఇప్పించిన వేళ, తెలంగాణ వాదాన్ని మరోమారు నిరూపించేందుకు, ఈ ఉప ఎన్నికలు అని, ఈ ఎన్నికలు కెసిఆర్ తెచ్చినవి కావని, కాంగ్రెస్ మోసపూరిత విధానాలే కారణాలు అని నొక్కి చెప్పారు. ఈ ఎన్నికలలో చావో రేవో తేల్చుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉందని, ఉద్యమం కీలక దశకు చేరుకుందనీ, జయశంకర్ స్పష్టం చేశారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, ప్రముఖ కవి, గాయకుడు దేశపతి శ్రీనివాస్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు గోపు లింగారెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, సలహా మండలి చైర్మన్ సిహెచ్ వి ప్రభాకర్ రావు, ధర్మపురి మండల శాఖ కన్వీనర్ గుర్రాల రాజేందర్ తదితరులు ఆ నాడు వేదిక ఆసీనులై ప్రసంగించగా వందలాది మంది పాల్గొన్నారు.

**- రామ కిష్టయ్య సంగనభట్ల...**
**9440595494**

# పాఠశాల స్థాయిలోనే యోగాకు ప్రణాళిక రావాలి

**పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభ్యం**

**ఆరోగ్యకరమైన సమాజానికి ఇది ఎంతో అవసరం**

**ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాఠశాలస్థాయి నుంచే యోగాను అలవాటు చేయాలన్న డిమాండ్ ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పుడిప్పుడే దీనిని ఓ క్లాస్‌గా గుర్తించి అలవాటు చేస్తున్నారు. సరస్వతీ శిశుమందిర్ లాంటి వాటిలో ఇది తప్పనిసరిగా ఉంటోంది. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు ముందుకు రావాల్సి ఉంది. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి.**

**-న్యూఢిల్లీ:**





ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యా యులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పుడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలి. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇవ్వాలి.. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలి. యోగాకు ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని సూచిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్న డిమాండ్లు ఉన్నాయి. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడు కోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరువే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటులో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.

# విశాఖ తీరంలో యోగోత్సవం

**నేడు ప్రధాని మోడీ సమక్షంలో అంతర్జాతీయ యోగా**

**6 కిలోమీటర్ల పొడవున యోగా విన్యాసాలకు ఏర్పాట్లు**

**సుమారు పది వేల మంది పోలీసుల మోహరింపు**

**విశాఖపట్టణం, జూన్ 20 (నినాదం): ఈ నెల 21న విశాఖ వేదికగా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణకు రంగం సిద్ధం అయ్యింది. ప్రధాని మోడీ ఈ వేడుకలకు హాజరు కానుండడంతో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. దాదాపు 5 లక్షల మందితో గిన్నిస్‌బుక్ రికార్డు నెలకొల్పేలా ఏర్పాట్లు చేశారు. అందుకే అంతర్జాతీయ యోగా సందర్భంగా ప్రభుత్వం విపరీత ప్రచారం చేస్తోంది. 26 కిలోమీటర్ల మేర సాగే ఈ వేడుకలకు సుమారు ఎనిమిది వేల బస్సుల్లో జన సమీకరణకు పూనుకుంటోంది. ఇప్పటికే ఈ యోగాంధ్ర కోసం విశాఖ సాగర తీరం మెత్తాన్ని భద్రతా కారణాల రీత్యా మూసివేశారు.**





అత్యంత అట్టహాసం, ఆర్భాటంతో యోగా డేను నిర్వహించి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. టిడిపి, బిజెపి, జనసేన రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది తర్వాత యోగా పేరుతో విశాఖ కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ భారీ యోగా డేకు భారీగా ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరం మీదుగా ప్రయాణాలు సాగించాలనుకునేవారు, రోజువారీ పనులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే కార్మికులు చాలా మంది తమ ప్రయాణాలను గురువారం మానుకున్నారు. శనివారం ఐదు లక్షల మంది నగరానికి ఒకేసారి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఊహించుకుంటేనే భయంగా ఉందని అంటున్నారు. విఐపిలు ఆశీనులయ్యే కాళీమాత టెంపుల్ నుంచి పార్క్ హోటల్ వరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు కనిపిస్తున్నాయి. జనం యోగా చేసే ప్రాంతాల్లో టాయిలెట్లు, మంచినీరు, ఆహార ఏర్పాట్లను చేశారు. యోగాంధ్ర పేరుతో ఏర్పాట్లు, పది వేల మందితో పోలీస్ బలగాల మోహరింపు తదితరాలతో పరిపాలన అంతా సాగర తీరానికే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం చేసింది. ట్రాఫిక్ డైవర్షన్ చేసి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రధాని మోడీ శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఐఎన్ఎస్ డేగాకు చేరుకోనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాయంత్రం ఆరు గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. తూర్పునౌకాదళం గెస్ట్‌హౌస్‌లో ప్రధాని బస చేస్తారు. 21న ఉదయం 6.25 గంటలకు ప్రధానిని చంద్రబాబు రిసీవ్ చేసుకుంటారు. ఏడు గంటల నుంచి 8.30 గంటల వరకూ బీచ్‌రోడ్డులో జరిగే యోగా డే వేడుకల్లో అంతా పాల్గొంటారు. విశాఖపట్నం ఎయు కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు యోగా వాక్‌థాన్ నిర్వహించారు. ఇందులో మంత్రులు డోలా వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పాల్గొన్నారు. విశాఖ వేదికగా ఈ నెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని మంత్రులు కోరారు. స్పెషల్ సిఎస్ ఎమ్‌టి.కృష్ణబాబు మాట్లాడుతూ.. మూడు దశల్లో యోగాపై పోటీలు నిర్వహించామని, 25 లక్షల మందికి సర్టిఫికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 126 మంది విజేతలుగా నిలిచారని, వారంతా ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు ప్రధాన వేదికలో యోగాసనాలు వేస్తారని పేర్కొన్నారు.

# ఆరోగ్య సిరి

ఆది యోగి నుంచి..
ఏఐ మనిషి వరకు..
అల్బర్ట్ ఐన్‌స్టీన్ నుంచి..
నరేంద్ర మోదీ వరకు..
పరంపరగా సంక్రమించిన..
శరీరాన్ని చురకత్తిలా మార్చే..
మానవాళి ఆరోగ్య నగ..
అందరి చేతుల్లో మంత్రదండం
అమోఘ అమృత యోగాస్త్రం !

దృఢమైన శరీరం
ఈర్ష్యాజనక సౌష్టవం
మానసిక ఆహ్లాదం
గుండె నిండా ధైర్యం
చక్కటి చిక్కటి ఆరోగ్యం
సంపూర్ణ ఆయుష్షు భాగ్యం
అన్నీ గంపగుత్తగా దొరికే జాగా..
భారతావని అందించిన యోగ !

యోగాస్త్ర ఆలవాట్లు
శ్రేయస్సును వర్షించే వరాలు
యోగాసనాల అభ్యాసాలు
ప్రాణాయామ ప్రయోగాలు
ధ్యానాల మనో తపస్సులు
సకలం పరమాత్మ ప్రసాదాలు !

ఆత్మ శుద్ధికి చిరునామాలు
ప్రశాంతతకు రాజమార్గాలు
ఒంటికి వ్యాయామ యోగాలు
ఉచ్ఛ్వాస నిశ్వాసాలపై పెట్టే గురి
కదలికల్ని అదుపు చేసే మది
బహిష్కరించు ఆరోగ్యాల సిరి !

**మధుపాళీ**
**9948700037**

# మన నేరెళ్లను మనమే మరిచామా?

**మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్**

**ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు**



**వరంగల్,జూన్20 (నినాదం)** :మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహనుభావుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. అయితే 19న పెద్దగా ఆయనను ఎవరూ పట్టించుకోలేదు. స్మరించుకోలేదు. ఆయన ప్రేమించి, ప్రవచించిన మిమిక్రీని సజీవంగా మనకందించారు. మిమిక్రీ ఉన్నన్నాళ్లూ నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగువారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం. తనకు అబ్బిన మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల్లో ప్రదర్శనలుగా ఇవ్వడం ఒక ఎత్తయితే 1971లో ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ప్రముఖుల గొంతులను అనుకరించి ప్రపంచం దృష్టినీ ఆకర్షించడం మరొక ఎత్తు. తన గొంతులో వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కళాకారుడు తెలుగువాడయినందుకు... భారతీయుడైనందుకు మనమంతా గర్వపడాలి. పదో ఏటలోనే మిమిక్రీ కళపై మక్కువ పెంచుకున్న నేరెళ్ల తన ఆశయం మేరకు మిమిక్రీపైనే దృష్టి సారించి దానిని జగద్విఖ్యాతం చేయకుండా ఉండివుంటే ఇవాళ మిమిక్రీ అన్నది ప్రపంచానికి తెలిసేది కాదు. ఆయన జీవితం ఓ పాఠం. ఆధునిక తరానికి ఓ సక్సెస్ స్టోరీ. పోతన పుట్టిన ఓరుగల్లులో పుట్టిన మట్టిబిడ్డగా వేణుమాధవ్ తన గళం బలంతో ప్రపంచాన్ని శాసించారు. తొలితరం నటుడైన చిత్తూరు నాగయ్య స్వరాన్ని అనుకరించడం ద్వారా తన కళా ప్రస్థానానికి బాటలు వేసుకున్నది మొదలు ఆయన గొంతుకలో ఎందరి గొంతుకలు ఇమిడి పోయాయో చెప్పలేం. మహామహులే ఆయన గొంతుకకు పాదాక్రాంతులయ్యారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినా..తనకు గుర్తింపు తెచ్చిన మిమిక్రిని మాత్రం వదలకుండా పెనవేసుకుని పోయారు. అలా మొదలైన ప్రస్థానం పది వేల ప్రదర్శనల వరకు కొనసాగిందంటే ఆయన పట్టుదల ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు.



మిమిక్రీకి ఏమాత్రం గుర్తింపు లేని రోజుల్లోనే ఆ కళపై మక్కువ పెంచుకుని దానికి అర్థం పరమార్థం చెప్పి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన వేణు మాధవ్ ధన్యజీవి. ఆయన ప్రతిభాపాటవాలను గుర్తించిన భారత ప్రభుత్వం 2001లో పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం, జెఎన్‌టీయూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. వివిధ రాష్ట్రాల్లో ఆయన లెక్కలేనన్ని పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. తిరుపతిలో అభిమానుల నుంచి గజారోహణ సత్కారం అందుకున్నారు.

# యోగాతో...ఆరోగ్యమే మహా భాగ్యం

**హైదరాబాద్, జూన్ 20 (నినాదం)**: ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు పెద్దలు. శరీరం ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో సుఖం, సంతోషం, సమృద్ధి సాధ్యం. దీనికి ఆర్థిక ఆరోగ్యమూ ఎంతో ముఖ్యం. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జూన్ 21, అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో ప్రపంచమంతా ఏటా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. యోగాలో ఒక ఆసనాన్ని సాధన చేయాలంటే ఎంతో శ్రద్ధ, క్రమశిక్షణ అవసరం. ఒక్క రోజు సాధనతో పరిపూర్ణత రాదు. ఇది నిరంతర అభ్యాసం. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలంలో గణనీయమైన ఆరోగ్యాన్ని సృష్టించవచ్చు. యోగా సాధనలో మనసు, శరీరం సమతుల్యంగా ఉండాలి. అప్పుడే ఆరోగ్యం సాధ్యం.యోగాలో ఒక ఆసనాన్ని పరిపూర్ణంగా చేయాలంటే ఓపిక అవసరం. ఒక్క రోజులోనే శరీరం ఆ ఆసనానికి అనువుగా మారదు. మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు యోగా, ధ్యానం ఎంతో తోడ్పడతాయి. కష్టమైన ఆసనాల్ని వేసినప్పుడు వచ్చిన సంతృప్తి, మనల్ని ధైర్యవంతులుగా మారుస్తుంది. అదే విధంగా మన మీద మనకు విశ్వాసం అవసరం. యోగా ఒత్తిడిని తగ్గించడంలో సాయం చేస్తుంది. ప్రాణాయామం, ధ్యానం వంటివి మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆర్థిక జీవితంలోనూ ఒత్తిడిని ఎదుర్కోవడం కీలకం. ఈ సమయంలో ప్రశాంతంగా ఆసనాలు వేయడం అవసరం.



# సినిమా డైలాగులు హాలు వరకే బాగుంటాయి

- జనారణ్యంలో అవి మాట్లాడితే కుదరదు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా జగన్ పర్యటన
- ప్రజలు ఓ కంటకనిపెట్టి ఉండాలన్న డిప్యూటీ సీఎం



**అమరావతి, జూన్20(నినాదం న్యూస్):** అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడే వారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ సినిమా డైలాగుల చెబుతూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పవన్ స్పందించారు. 'సినిమాలో చెప్పే డైలాగ్‌లు సినిమా హాల్ వరకే బాగుంటాయి. వాటిని అనుసరిస్తామంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదు. ఎవరైనా చట్టం, నియమ నిబంధనలను పాటించాల్సిందే. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాల్సిందే. దీనిపై పోలీసులకు ప్రభుత్వం ఇప్ప టికే దిశానిర్దేశం చేసింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని కూటమి ప్రభు త్వం ఉపేక్షించదు. రౌడీషీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తాం. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయాలి. కట్టడి చేయకపోగా సమర్థించేలా మాట్లాడేవారి నేర ఆలోచనను ప్రజలంతా గమనించాలని పవన్ అన్నారు. . అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోవద్దని పవన్ కల్యాణ్ తెలిపారు. వైఎస్ జగన్ పల్నాడు జిల్లా, సత్తెపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు చంపేస్తాం, నరికేస్తాం అంటూ బహిరంగంగానే విధ్వం సం సృష్టించడంపై పవన్‌కల్యాణ్ స్పందించారు. అనుమతులు లేకుం డా డీజేలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు నిబంధనలు తుంగలో తొక్కి ఇరువురు వ్యక్తుల మరణానికి కారణమైనందుకు ఇప్పటికే పోలీసులు చర్యలకు దిగారు. అల్లర్లకు కారణమైన వారిపై వరసగా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఉపముఖ్యమంత్రి పవన్ ఆదేశమిచ్చారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని సూచించారు. జగన్ ఓదార్పు పర్యటనలో వైసీపీ నేతలు సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. 2029లో తాము అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరికేస్తామంటూ పుష్ప డైలాగులతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమయ్యారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ ఘాటుగా స్పందించారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి..వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4 స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | 1. శ్రీ సర్వేపల్లి శ్రీకాంత్, తండ్రి మల్లిఖార్జున రావు, ..రుణగ్రహీత 2. శ్రీమతి కామరాజుగడ్డ సాయి ప్రియ, భర్త ఎస్. శ్రీకాంత్, ..సహ-రుణగ్రహీత అందరి నివాసం: ఇం.నెం.1-2-సి9/12, గొలగముడి గ్రామం, వెంకటాచలం మండలం, సర్వేపల్లె బిట్-1, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర., పిన్ కోడ్ 524321. LAN NO: AP/NLR/NLOR/A000000353 | 06-09-2024 నాటికి రూ. 56,68,695/- (రూపాయలు యాభై ఆరు లక్షలు అరవై ఎనిమిది వేల ఆరు వందల తొంభై ఐదు మాత్రమే) | 16.05.2024 | 13-06-2025 |
| | ఆస్తి వివరణ - ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుజ బుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వెంకటాచలం మండలం, చెముడుగుంట పంచాయతీ, బురాన్‌పురం గ్రామం, హెచ్/ఓ. చెముడుగుంట సర్వే నెం: 207/1, లేఅవుట్ ప్లాన్‌గా భూమి ఆమోదించబడింది. ఐటం నెం:1- ప్లాట్ నెం. 37 కొలతలు 45 అంకనామాలు 57 చదరపు అడుగులు, ప్లాట్ నెం.38 కొలతలు 37 అంకనామాలు 25 చదరపు అడుగులు, ప్లాట్ నెం.39 కొలతలు 40 అంకనామాలు మొత్తం 123 అంకనామాలు 10 చదరపు అడుగులు లేదా 823.677 చదరపు మీటర్ల స్థలం. సరిహద్దులు: తూర్పు: లేఅవుట్ రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం: 40, ఉత్తరం: లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం. ఈ సరిహద్దులలో 123 అంకనామాలు 10 చదరపు అడుగులు లేదా 823.677 చదరపు మీటర్ల స్థలం ఉంది. ఐటం నెం.:2- ప్లాట్ నెం. 40 కొలతలు $87^{1/2}$ అంకనామాలు లేదా 585.287 చదరపు మీటర్ల స్థలం ఉంది. సరిహద్దులు: - తూర్పు: ప్లాట్ నెం. 38 & 39, పశ్చిమం: ప్లాట్ నెం. 41 & 50, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం. ఈ సరిహద్దులలో $87^{1/2}$ అంకనామాలు లేదా 585.287 చదరపు మీటర్ల స్థలం ఉంది. పైన పేర్కొన్న రెండు ఐటంలలో మొత్తం 210 అంకనామాలు 46 చదరపు అడుగుల ఖాళీ స్థలం, దీనిలో 62.5 చదరపు గజాల స్థలం విభజించబడని విస్తీర్ణం మరియు దానికి సంబంధించిన అన్ని సౌలభ్య హక్కులతో సహా. షెడ్యూల్-బి- వారి అంతస్తు కొలతలో ఫ్లాట్ నెం ఎ-44, 1595 చదరపు అడుగుల కామన్ యుటిలిటీ ప్రాంతాలు, కీర్తి సిగ్నేచర్ రెసిడెన్సెస్. సరిహద్దులు: తూర్పు: కామన్ ప్యాసేజ్, పశ్చిమం: కామన్ ప్యాసేజ్, ఉత్తరం: టోట్లాట్ ఏరియా, దక్షిణం: ఖాళీ ప్రదేశం. ఈ సరిహద్దులలో 1595 చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఆర్.సి.సి. నిర్మాణం అన్ని ఉపకరణాలతో, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మొదలైనవి మరియు దానికి అనుబంధంగా ఉన్న అన్ని సౌలభ్య హక్కులతో సహా ఉన్నాయి. | | | |
| 2. | 1. శ్రీమతి గున్నం ప్రసూన, భర్త విజయ్ శేఖర్ భక్తవత్సలం, ...రుణగ్రహీత, 2. శ్రీ బల్లి రితీష్ బాబు ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం- 13-132, రాజీవ్ నగర్, ముత్తుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర- 524344. LAN NO: AP/NLR/VERN/A000000091 & CO/CPC/CPOF/A000000512 | 24-02-2025 నాటికి రూ. 21,47,649 (రూపాయలు ఇరవై ఒక్క లక్షల నలభై ఏడు వేల ఆరు వందల నలభై తొమ్మిది మాత్రమే) | 29.04.2024 | 13-06-2025 |
| | ఆస్తి వివరణ - ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు రిజిస్ట్రార్ జిల్లా-ముత్తుకూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు మండలం, ముత్తుకూరు గ్రామ పంచాయతీ, రాజీవ్ నగర్, (ఎసి పురం) డి.నెం. 135 దగ్గర, సర్వే నెం. 255/ఎ1 లో, ఎ.5-24 సెంట్లు దానిలో 30 అంకణంలు లేదా 240 చదరపు గజాల స్థలం. సరిహద్దులు (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు). తూర్పు: వీధి, పడమర: సెలోమ్ తెలుగు బాపిస్ట్ చర్చి స్థలం, ఉత్తరం: రెసిడెన్షియల్ పాఠశాల యొక్క ప్రహరీ గోడ, దక్షిణం: వీధి. | | | |

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి ఉండును.

తేది: 22/06/2025, ప్రదేశం: కర్నూలు, సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సింగయ్య కుటుంబానికి పదిలక్షల సాయం ప్రకటించిన జగన్

- సింగయ్య భార్యను కలిసి చెక్కును అందించిన అంబటి



**గుంటూరు, జూన్20(నినాదం న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా ఏటుకూరు బైపాస్ వద్ద కారు ఢీకొని మృతి చెందిన వెంగళాయపాలెంకు చెందిన చీలి సింగయ్య కుటుంబానికి జగన్ పదిలక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, బలసాని కిరణ్ కుమార్, నూరిఫాతిమాలు శుక్రవారం వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వైసీపీ పార్టీ తరఫున 10 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును అందజేశారు. సింగయ్యను ఢీకొట్టిన వాహనం వైసీపీ నేత దేవినేని అవినాష్ ప్రధాన అనుచరుడు గొట్టిపాటి హరీష్‌కు చెందినదిగా పోలీసులు గుర్తించారు. గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ 'సింగయ్య వైసీపీ కార్యకర్త, వైఎస్ జగన్ అభిమాని. జగన్ పర్యటనలో కారు యాక్సిడెంట్‌తో సింగయ్య మృతి చెందారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది. విషయం తెలిసిన వెంటనే జగన్ ఆయన కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును సింగయ్య భార్యకు అందించాం. సింగయ్య మృతిని కూడా ప్రభుత్వం రాజకీయం చెయ్యాలని చూసింది. జగన్ పర్యటనపై వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు పెడుతున్నారు. పోలీసులు ఎన్ని కేసులు పెట్టినా ఎవరూ భయపడరు, వాటిపై న్యాయపోరాటం చేస్తాం. వైసీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా నిర్బంధిస్తే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. జగన్ పర్యటనకు ప్రజలను రానివ్వకుండా చేయాలని ప్రభుత్వం, పోలీసులు ద్వారా కుట్ర పన్నింది. ఆ కుట్రను ఛేదించుకుంటూ వేలాది మంది జనం తరలి వచ్చారన్నారు. 'సింగయ్య వైసీపీకి కరుడుగట్టిన కార్యకర్త. యాక్సిడెంట్‌లో ఆయన చనిపోవడం బాధాకరం. ఈ విషయం తెలుసుకోగానే వైఎస్ జగన్ మమ్మల్ని అందరినీ సింగయ్య ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి అండగా ఉండమని ఆదేశించారు. జగన్ పంపిన 10 లక్షలు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును ఆ కుటుంబానికి అందించాం. సింగయ్య కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా
# రెవెన్యూ డే

- మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, జూన్20 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ దినోత్సవ వేడుకలకు సిద్ధమైంది.. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు నిర్వహించనుంది.. దీని కోసం జిల్లాకు 2 లక్షల రూపాయల చొప్పున రూ.52 లక్షలు రెవెన్యూ డేకు ప్రభుత్వం విడుదల చేసింది.. రెవెన్యూ డే సందర్భంగా ప్రతీ రెవెన్యూ జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహించనున్నారు.. రెవెన్యూ ఉద్యోగుల బాధ్యతలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జరగనున్నాయి.. రెవెన్యూ దినోత్సవ వేడుకలపై రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. రేపు జరిగే రెవెన్యూ దినోత్సవాన్ని జయప్రదం చేయండి అంటూ పిలుపునిచ్చారు.. ప్రతి ఏటా జూన్ 20వ తేదీన అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో రెవెన్యూ దినోత్సవాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.. ప్రజలకు, రైతులకు భూ సంబంధ అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.. రెవెన్యూ దినోత్సవంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు.

# పవన్‌కళ్యాణ్ కనిపించారా.?

- వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల

**శ్రీసత్యసాయి, జూన్20(నినాదం న్యూస్):** వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏవేవో మాట్లాడిన పిఠాపురం పీఠాధిపతి ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కనబడటం లేదని వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల విమర్శించారు. శ్రీ సత్యసాయిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో 'డిప్యూటీ సీఎం' పవన్ కళ్యాణ్ ఎక్కడైనా కనిపించారా? అంటూ శ్యామల ప్లకార్డ్ ప్రదర్శించారు. పవన్ గురించి శ్యామల చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ సహా నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణపై కూడా యాంకర్ శ్యామల హాట్ కామెంట్స్ చేశారు. 'రాష్ట్రంలో కూటమి నాయకుల గెలుపు కానే కాదు.. అంతా మాయ. హిందూపూర్‌లో ఓ పోలింగ్‌లో వైసీపీకి ఒక్క ఓటు వచ్చిందంటే.. నందమూరి బాలకృష్ణ గెలుపు ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. బాలకృష్ణది అసలు గెలుపు కానే కాదు. మూడుసార్లు ఎమ్మెల్యేగా బాలకృష్ణ గెలిచినా.. హిందూపూర్‌లో అభివృద్ధి శూన్యం. హిందూపూర్‌లో డిగ్రీ కళాశాల లేని పరిస్థితి ఉంది, కేవలం బోర్డుకే పరిమితమైంది. బాలకృష్ణ సినిమా షూటింగ్‌లో బిజీ, ఆరు నెలలకు ఒకసారి హిందూపూర్ వస్తారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏవేవో మాట్లాడిన పిఠాపురం పీఠాధిపతి ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కనబడటం లేదు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఎక్కడైనా కనిపించారా?' అంటూ శ్యామల ప్లకార్డ్ ప్రదర్శించారు.

## వైసిపి దాష్టీకం తట్టుకోలేకే
# కూటమికి పట్టం

- అప్పులు, దోపిడీలతో వ్యవస్థలను కుప్పకూల్చిన వైసిపి
- మండిపడ్డ జనసేన ఎమ్మెల్సీ నాగబాబు



**అమరావతి, జూన్20 (నినాదం న్యూస్):** వైసీపీ చేసిన దాష్టీకం తట్టుకోలేక జనం గత ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని, అయినా దాష్టీకం ప్రదర్శిస్తూనే ఉన్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు అన్నారు. గత ఏడాది నాటికి రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రూ.5 లక్షల కోట్ల అప్పులతో, వ్యవస్థల దోపిడీతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని మండిపడ్డారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని నాగబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాజా పరిణామాలపై ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు స్పందించారు. 'రుణ భారంతో అప్పుజెప్పిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడిపిస్తోంది. స్వార్థ ప్రయోజనాలకై ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ చేసిన దాష్టీకం తట్టుకోలేక జనం గట్టిగా బుద్ధి చెప్పారు. అయినా దాష్టీకం ప్రదర్శిస్తూనే ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి హంతకులకు వంత పాడడం, పోలీస్ వ్యవస్థను బెదిరించడం దేనికి నిదర్శనం. సమస్యలు, సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకురండి.. ప్రతిస్పందించే యంత్రాంగం అందుబాటులో ఉందని నాగబాబు అన్నారు. ' మొదటి ఏడాదిలోనే సంక్షేమం, మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలనలతో ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ముగ్గురు కలిసి మరింత అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ధీమా వ్యక్తం చేశారు.

## మీ నమ్మకం.. ఆశీర్వాదమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి

- మంత్రి కందుల దుర్గేష్‌సోషల్ ఆసక్తికర ట్వీట్



**అమరావతి, జూన్20(నినాదం న్యూస్):** మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా కందుల దుర్గేష్‌సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. 'నేటితో నేను పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయింది. నన్ను నమ్మి నాకు ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సర కాలంలో నేర్చుకున్న అనుభవాలు, మీ అందరి ఆశీర్వాదం, సహకారం నాకు ఎప్పటికీ మరిచిపోలేనివి. నా పదవీ కాలం ప్రారంభ దశ నుండే ప్రజల ఆశయాలను నిజం చేయడానికి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేందుకు నిస్వార్థంగా అహర్నిశలూ పనిచేస్తున్నాను. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన నా నేతలకి, సహచర మంత్రులకు, అధికార యంత్రాంగానికి, పార్టీ శ్రేణులకు, మీడియా మిత్రులకు మరియు ముఖ్యంగా నన్ను ప్రేమానురాగాలతో ఎంతగానో ఆదరిస్తున్న ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ నమ్మకమే నాకు ప్రేరణ, మీ ఆశీర్వాదమే నాకు బలంగా నిలుస్తోంది. మీరు చూపిన ప్రేమ, విశ్వాసానికి న్యాయం చేయడానికి ప్రతి క్షణం ప్రజల కోసమే పనిచేస్తానని, నిస్వార్థంగా సేవ చేస్తానని ఈ వేదికగా మరొక్కసారి తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు.

# విశాఖలో అంతర్జాతీయ యోగా డే



**విశాఖపట్టణం, జూన్20(నినాదం న్యూస్):** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ సాగరతీరం ముస్తాబయింది. యోగాంధ్ర 2025 కోసం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిమీ మేర వేదికలు సిద్ధం చేశారు. అన్ని వేదికలలో మ్యాట్‌లు, విద్యుద్దీపాలు, ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. రికార్డు స్థాయిలో ఒకేచోట 5 లక్షల మంది యోగాసనాలు వేసేలా ఏర్పాట్లు చేశారు. ఒకవేళ వర్షం పడితే.. కార్యక్రమాన్ని కొనసాగించేందుకు ఆంధ్ర వర్సిటీలో ప్రత్యామ్నాయ వేదిక కూడా సిద్ధంగా ఉంది. జూన్ 21న ఉదయం 6.25 గంటలకు యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఉదయం 6.30 నుంచి 7 గంటల వరకు అతిథులు ప్రసంగించనున్నారు. 6.30 నుంచి 6.45కు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఏపీ ముఖ్యమంత్రి, ఏపీ ఉపముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. అనంతరం ప్రధాని 15 నిమిషాలు ప్రసంగించనున్నారు. ఇక 7 గంటలకు ఆసనాలు ప్రారంభించి.. 7.45 వరకు నిర్వహిస్తారు. దాంతో యోగాంధ్ర 2025 ముగుస్తుంది. యోగాంధ్ర 2025 నేపథ్యంలో నేడు విశాఖ నగరానికి వీవీఐపీల తాకిడి ఉంటుంది. ఇంటర్నేషనల్ యోగా డే కోసం సాయంత్రం విశాఖకు ప్రధాని నరేంద్ర మోడీ చేరుకోనున్నారు. సాయంత్రం ప్రత్యేక విమానంలో నగరానికి ప్రధాని చేరుకుంటారు. ఇప్పటికే నగరంలో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక విమానంలో సాయంత్రం 5.30 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఐఎన్ఎస్ డేగాకు వెళ్లి.. ప్రధానికి స్వాగతం పలుకుతారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సాయంత్రం 4 గంటలకు విశాఖ చేరుకుంటారు. ప్రధాని మోడీ స్వాగత కార్యక్రమాల్లో పాల్గొని పోర్టు అతిథి గృహానికి వెళ్తారు. మంత్రి నారా లోకేశ్ విశాఖ చేరుకుంటారు. రాత్రికి పార్టీ కార్యాలయంలోనే బస చేస్తారు.


# ఆయేషా మీరా హత్య కేసులో ముగిసిన సీబీఐ దర్యాప్తు



**అమరావతి, జూన్20(నినాదం న్యూస్):** 18 ఏళ్ల క్రితం దారుణ హత్యకు గురైన ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు రీ ఓపెన్ చేసి దర్యాప్తు ప్రారంభించిన సీబీఐ హైకోర్టుకు తన తుది నివేదికను సీల్డ్ కవర్ లో అందజేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ కోర్ట్ ఈనెల 26కు వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ ఘటనలో సీబీఐ అందజేసిన నివేదికపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. ఆయేషా మీరా హత్య జరిగిన 2007 నాటి నుంచి ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. ఆయేషా మీరా హత్య కేసు.. 2007 డిసెంబర్ 27న విజయవాడ దగ్గర ఇబ్రహీంపట్నంలోని శ్రీ దుర్గ లేడీస్ హాస్టల్‌లో17 ఏళ్ల బీ.ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా వాష్‌రూమ్‌లో దారుణంగా అత్యాచారానికి గురై హత్య చేయబడింది. ప్రారంభంలో స్థానిక పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేసి, 2008లో పిడతల సత్యం బాబు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. 2010లో విజయవాడ మహిళా కోర్టు అతన్ని అత్యాచారం, హత్య ఆరోపణలతో 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. కానీ, 2017లో హైదరాబాద్ హైకోర్టు సత్యం బాబును నిర్దోషిగా ప్రకటించి, పోలీసు దర్యాప్తులో లోపాలను ఎండగట్టింది. దీంతో ఆయేషా తల్లిదండ్రులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారు. 2018లో హైకోర్టు ఈ కేసును రీ ఓపెన్ చేసి సీబీఐకి అప్పగించింది. అలాగే, 2014లో కేసు రికార్డులు నాశనం చేయబడ్డాయని తెలిసి, దానిపై మరో కేసు నమోదు చేయాలని ఆదేశించింది. సీబీఐ 2019లో ఆయేషా మృతదేహాన్ని తవ్వి రీ-పోస్ట్‌మార్టం చేసింది. ఫోరెన్సిక్ నిపుణులు తలపై గాయాలను నిర్ధారించి, 2020లో ఒక నివేదికను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు ఇచ్చారు. 2023లో సీబీఐ ఆయేషా కుటుంబ స్నేహితుడు పుసపటి కృష్ణ ప్రసాద్, నాటి నందిగామ డీఎస్పీ ఎం. శ్రీనివాసులతో సహా పలువురు సాక్షులను విచారించింది. ఈ కేసులో రాజకీయ ఒత్తిళ్లు, ఆధారాలు నాశనం కావడం, దర్యాప్తులో జాప్యం వంటి సమస్యల వంటి పరిణామాల అనంతరం సీబీఐ తన తుది నివేదికను నేడు సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సమర్పించగా.. కోర్టు ఈ కేసు విచారణను జూన్ 26కు వాయిదా వేసింది. ఈ కేసు గత 18 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎంతో చర్చనీయాంశంగా మారింది. ఆయేషా తల్లి షమ్షాద్ బేగం, తండ్రి ఇక్బాల్ బాషా ఈ కేసులో న్యాయం కోసం 18 ఏళ్లుగా నిరంతరం పోరాడుతున్నారు.

# ఆయన మూసేసినా.. నేను ఓపెన్ చేస్తా

- లోకేశ్ రెడ్ బుక్‌పై గుంతకల్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**అనంతపురం, జూన్20 (నినాదం న్యూస్):** మంత్రి నారా లోకేశ్ రెడ్ బుక్‌ను మూసివేసినా తాను ఓపెన్ చేస్తానని గుంతకల్ టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. 2029లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతల తలలు రప్పా రప్పా నరుకుతామంటూ జగన్ పర్యటనలో ప్లకార్డులు ప్రదర్శించడంపై ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత తాను రెడ్ బుక్ తెరుస్తానని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో వైసీపీ నాయకులు నామినేషన్లు వేయకుండా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాగా అనంతపురం జిల్లా గుత్తి టీడీపీ పట్టణ, మండల కమిటీల ఏర్పాటుపై శుక్రవారం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జయరాం సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులపై వందల కేసులు పెట్టారని గుర్తు చేశారు. కానీ తాము కేసులు పెట్టాలనుకుంటే వైసీపీ వాళ్లందరిపైనా కేసులు పెట్టేవాళ్లమన్నారు. కానీ తమకు అలాంటి వ్యవహారాలు తెలియదని చెప్పారు. తనను వైసీపీ నేతలు రౌడీ అని, కూనీకోరు అన్నారని మండిపడ్డారు. కార్యకర్తలతోపాటు తాను కూడా వచ్చే ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిచేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే జయరాం తెలిపారు.


## వారానికి 5 రోజుల వర్కింగ్ డేస్

- మరో ఏడాది పొడిగించిన సర్కార్

**అమరావతి, జూన్20(నినాదం న్యూస్):** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగుల 5 రోజుల వర్కింగ్ డేస్ ఉత్తర్వులను మరో ఏడాది పొడిగించింది. రాజధాని అమరావతి ప్రాంతంలోని రాష్ట్రస్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల 5 రోజుల పనిదినాలను ఇంకో ఏడాది పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సచివాలయ ఉద్యోగులు, విభాగధిపతులు, వివిధ శాఖల కార్పొరేషన్ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఆఫీసుల ఎంప్లాయీస్ కి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. గతేడాది ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఈనెల 26తో ముగుస్తుండగా.. దీనిని మరో ఏడాదికి పెంచింది. ఈ మేరకు అన్ని శాఖలకు సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేసింది.

# భూమన కరుణాకర్ బురదజల్లే యత్నాలు

- వేదపారాయణానికి ఎక్కడా లోటు లేదు
- అర్చకులపై వేధింపులు పూర్తి అబద్ధం
- నిర్దిష్ట ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారు
- భూమన ఆరోపణలను తిప్పికొట్టిన టిటిడి



**తిరుమల, జూన్20(నినాదం న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానంపై వైఎస్సార్ సీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ బోర్డు స్పందించింది. టీటీడీపై భూమన ఆరోపణలు అవాస్తవాలు, అభూత కల్పనలే అని స్పష్టం చేసింది. భూమన నిర్దిష్టమైన ఆధారాలు లేకుండా టీటీడీ మీద బురద జల్లడం శోచనీయమంటూ మండిపడింది. శ్రీవారి ఆలయంలో తరతరాలుగా వస్తున్న వేద పారాయణానికి తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోందని.. వేద పారాయణ చేసే వారితో అవహేళనగా మాట్లాడారనటం పూర్తిగా అవాస్తవం అని టిటిడి పేర్కొంది. తిరుమలలోని అన్ని ముఖ్య ప్రాంతాలతో పాటు కాలిబాట మార్గాల్లో కూడా ఓం నమో వేంకటేశాయ నామాన్ని ప్రతిధ్వనించేలా ఏర్పాటు చేశాం. వేద పాఠశాలల్లో వేద విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వం పెంచే విధంగా కూడా చర్యలు చేపడుతున్నాం. శ్రీవారి ఆలయంలో విధులు నిర్వర్తించే అర్చకులను తనిఖీ చేయడమన్నది పూర్తిగా వాస్తవ దూరం. అర్చకులకు ఇచ్చే గౌరవంలో ఎలాంటి లోటుపాట్లు లేవు. ఆలయం లోపల ఇటీవల కాలంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. శ్రీవారి దర్శనాలు, తీర్థ ప్రసాదాలు, తదితర అంశాలపై భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ విధానాన్ని ప్రారంభించి పారదర్శకతకు పెద్దపీట వేశాం. టీటీడీ కేటాయించిన స్థలానికన్నా ఎక్కువ స్థలం ఆక్రమించి నిర్మాణం చేపట్టినందుకు కోర్టు ఆదేశాలు ప్రకారం విశాఖ శారదా పీఠం, మరో రెండు మఠాలకు నోటీసులు జారీ చేశాం. ఏఐ టెక్నాలజీతో దర్శనం చేయిస్తామని చెప్పి.. భక్తులను అడ్డుకుంటున్నారని అవాస్తవాలు పలికే ముందు నిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది.తంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషించి భక్తుల సౌకర్యార్థం శాస్త్రీయ పద్ధతిలో సమయ పాలన పాటిస్తూ.. క్యూలైన్లను పకడ్బందీగా నిర్వహిస్తూ వస్తున్నాం. బయట క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు 22 ఫుడ్ కౌంటర్లను అదనంగా ఏర్పాటు చేసి శ్రీవారి సేవకుల ద్వారా అన్న పానీయాలను అందిస్తున్నాం. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా వారాంతాల్లో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలను అందిస్తున్నాం. ఏఐ ప్రాజెక్టు సాకారం కావడానికి టీటీడీ అన్ని చర్యలు తీసుకుంటోంది. 2023 సంవత్సరం పరకామణిలో జరిగిన ఒక సంఘటన కారణంగా ఏర్పడిన అపవాదును తొలగించడానికి ఒక సంవత్సర కాలంగా ఒక పకడ్బందీ వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ వ్యవస్థపై కోల్పోయిన నమ్మకాన్ని పునఃస్థాపించేలా పరకామణిలో ఎస్ఓపీ తయారు చేశాం. ఎవరైనా పరకామణిలో ప్రవేశించాలంటే ఈ ఎస్ఓపీలో పేర్కొన్న విధంగా భద్రతా తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇంతటి పకడ్బందీ వ్యవస్థ వల్ల గత సంవత్సర కాలంగా పరకామణిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం' అని పేర్కొంది.

# ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

• బిటి పిఎస్ ప్లాంట్‌లో విషాదం




మణుగూరు జూన్ 20 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భద్రాద్రి పవర్ ప్లాంట్ లో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. వివరాల్లోకెళ్తే ఇలా ఉన్నాయి భద్రాది పవర్ ప్లాంట్ ను అనుసంధానం చేస్తూ పక్కనే నిర్మించిన బూడిద చెరువు కట్టపై ట్రాక్టర్ ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ రామారావు ప్రమాదకర పరిస్థితులు ఉండగా మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన క్రమంలో మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన డ్రైవర్ రామారావు పినపాక మండలం బోటి గూడెం గ్రామపంచాయతీ మారేడు గూడెం గ్రామానికి చెందిన రామారావు మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు వారు తెలిపారు.

# సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

• ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
• ఏఐ టూల్స్ వంటి ఆధునిక సాంకేతికతను అధికారులు అంది పుచ్చుకోవాలి
• కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పనితీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించిన కలెక్టర్



ఖమ్మం, జూన్20(నినాదం న్యూస్): అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పని తీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టరేట్ లో పని చేసే సిబ్బంది మొత్తం ఒక బృందంగా పని చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని, ప్రజలకు, అధికారులకు మంచి వారధిగా సిబ్బంది పని చేయాలని అన్నారు. సోమవారం వచ్చే ప్రజావాణి దరఖాస్తులు, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల దగ్గర నుంచి వచ్చే ప్రజావాణి దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ పెట్టడానికి వీలు లేదని, మన పరిధిలో సమస్య పరిష్కారం ఐతే వెంటనే చేయాలని, లేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ ఫైల్ క్లోజ్ చేయాలని, లబ్దిదారునికి ఎందుకు ఆ పని చేయలేక పోతున్నామో కారణాలతో కూడిన లేఖ రాయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై రెగ్యులర్ గా సమీక్షలు నిర్వహించాలని అన్నారు. సమస్యలను పరిష్కరించే ధోరణితో అధికారులు,సిబ్బంది పని చేయాలని అన్నారు. కలెక్టరేట్ లో ఆఫీస్ సబార్డినేట్ నుంచి సూపరింటెండెంట్ వరకు అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, సకాలంలో కార్యాలయానికి హాజరు కావాలని, అనుమతి తీసుకుని మాత్రమే సెలవుపై వెళ్లాలని అన్నారు. కలెక్టరేట్ లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని, కలెక్టర్ టాయిలెట్ ఎంత నీట్ గా మెయింటైన్ చేస్తామో పబ్లిక్ టాయిలెట్స్ కూడాను అలాగే మెయింటైన్ చేయాలని, టాయిలెట్స్ ఎవరు ఎప్పుడు క్లీన్ చేయాలో సిబ్బంది షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. కలెక్టరేట్ లో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రోటోకాల్ పకడ్బందీగా అమలు చేయాలని, సీఎం, మంత్రుల మీటింగ్, పబ్లిక్ ప్రోగ్రాం, జిల్లా స్థాయి సమీక్షలకు పాటించాల్సిన ప్రోటోకాల్, ఫుడ్, ఆహ్వానం, సౌండ్, మినీట్స్ తయారు చేయడంపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ తయారు చేసి, ప్రతి అధికారికి వారి వారి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. జిల్లా పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి సులువుగా పనులు ఏ విధంగా పూర్తి చేయగలుగు తామో వివరిస్తూ అధికారులకు త్వరలోనే వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తు లో ఏఐ టూల్స్ చాలా కీలక పాత్ర పోషిస్తాయని, ఆధునిక సాంకేతికతను అధికారులు అందిపుచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ విభాగాలకు చెందిన సెక్షన్ ఇంచార్జి లను పరిచయం చేసుకుని వారు నిర్వహిస్తున్న విధులపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మ శ్రీ, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలి..

• 3 నెలల పాటు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో స్టేషన్ చేసే విధంగా చర్యలు
• వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించాలి
• విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్



ఖమ్మం, జూన్20(నినాదం న్యూస్): విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు స్టేషన్ లో ఉండేలా చర్యలు చేపట్టి, అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని, ఏ ప్రాంతం ప్రజలను ఏ సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు అనే విషయమై మ్యాపింగ్ చేసి సోమవారం నాటికి వివరాలు అందించాలని అన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో హెలికాప్టర్ అందుబాటులో పెట్టుకోవాలని, వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. వరద తర్వాత పారిశుధ్య నిర్వహణకు సంబంధించి సిబ్బంది, జవాన్ లను ఇళ్ల వారీగా కేటాయించాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన బ్లాంకెట్, బట్టలు, ఆహార సామాగ్రి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధం చేసుకోవాలని అన్నారు. విపత్తుల సమయంలో ప్రజలు ప్యానిక్ కాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, జిల్లా యంత్రాంగంతో ఎలా సహకరించాలి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో విపత్తు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని, వాటి పనితీరు ఒక్కసారి చెక్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సన్నద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్డిఆర్ఎఫ్ బృందం కమాండర్ ఎస్. గౌతం, ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె. జనార్ధన్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీలో 11వ అంతర్జాతీయ
# యోగా దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 ( నినాదం న్యూస్) : జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులు అయినప్పటికీ విద్యార్థులందరూ సుమారు 30 ఆసనాలకు సకలాంగులకు దీటుగా ప్రదర్శించారు. విద్యార్థులు వేస్తున్న ఆసనాలను చూసి ఆశ్చర్యచక్తులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి మాట్లాడుతూ మన పురాతన కాలం నుండి యోగా అనేది చాలా ప్రాముఖ్యత కూడుకున్నదన్నారు.. పురాతన కాలంలో యోగ శరీర అవయవాలు కదలికకు అనుగుణంగా పనిచేయడం ద్వారా ప్రశాంతమైన జీవితం కొనసాగేదన్నారు.. అలాగే కనీసం మందులు కూడా చాలా తక్కువగా వాడే వారన్నారు.. ఆ మందులు సైతం చెట్ల మూలికలతో ప్రాచీన ఆయుర్వేద ఔషధాలతో ఎంతటి పెద్ద వ్యాధినైనా అధిగమించి ఎన్నో సంవత్సరాలు కాలం వెళ్లదీసే వారన్నారు... కానీ ప్రస్తుత తరుణంలో ఉరుకుల పరుగుల జీవితంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఎక్కువగా మందులు వాడడం జరుగుతుందన్నారు.. కెమికల్స్ తో కూడిన మందులతో సైడ్ ఎఫెక్ట్స్ అనేవి వచ్చే ఆస్కారం ఉంటుందన్నారు.. కానీ ప్రాచీన వైద్యము మరియు యోగాతో మానసిక ప్రశాంతత శరీర అవయవాలు కదలిక మరియు నాడీ వ్యవస్థ ప్రతి ఒక్కటి ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు.. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలు వారిని అసలు దివ్యాంగులు అనే పదం వాడకుండా విద్యార్థులను స్నేహ సొసైటీ నిర్వాహకులు ఎస్ సిద్దయ్య, అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎస్. జ్యోతి మరియు మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, యోగ ఉపాధ్యాయురాలు వీణా మరియు సిబ్బంది అన్ని రంగాల్లో రాణించేందుకు వారిని ఎంత అభినందించిన తక్కువేనని వారు అన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా 17 మంది పిల్లలు అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొనడం ఎంతో శుభ పరిణామం అన్నారు. అనంతరం స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు ఒక స్థాయికి రావడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం మరియు జిల్లా పాలన యంత్రాంగం జిల్లా కలెక్టర్ మరియు న్యాయమూర్తులు అలాగే జిల్లా సంక్షేమ అధికారి మరియు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరి సహకారంతోనే పిల్లలు రాణించగలుగుతున్నారని తెలిపారు.. అలాగే స్నేహ సొసైటీ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ప్రతి ఒక్కరి సహకారంతోనే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయడంలో ప్రతి ఒక్కరి కృషి దాగి ఉందని అభినందించారు.. ఈ యోగా కార్యక్రమంలో అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకం

• రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి



ఖమ్మం,జూన్ 20(నినాదం న్యూస్): రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో లిజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి మయూరి సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ఎక్స్టెండెడ్ ఎక్స్ క్యూటివ్ సమావేశం సుమారు 300 మంది జిల్లా, అసెంబ్లీ, మండల,కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మన పని మనం చేసుకు పోవాలని పార్టీ తన పని తాను చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిపోతే అయినా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఏ మాత్రం రాజీ పడకుండా అనుకున్న విధముగా అన్ని వాగ్దానాలు అమలు చేసుకుంటూ పోతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ అదే పనిగా కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని దాన్ని మనం గ్రామ స్థాయిలో తిప్పి కొట్టాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మాట్లాడుతూ...రాబోవు లోకల్ బాడీ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజారిటీ తో గెలుపొందేలా కృషి చేయాలని అన్నారు. సీనియర్ల సలహాలు సూచనలతో నూతన కార్యవర్గం ముందుకు పోతున్నదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మారుమూల ప్రాంతాల్లో కి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. రాబోవు ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పటిష్ఠంగా ఉన్న దగ్గర యువజన కాంగ్రెస్ కే అత్యధిక సీట్లు వచ్చే విధాంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో కోట్లాడదామని అన్నారు. జిల్లా ఇంచార్జి దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడానికి యువజన కాంగ్రెస్ ఒక ఫ్లాట్ ఫామ్ వంటిదని అన్నారు. కష్టపడి పని చేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. యువజన కాంగ్రెస్ లో కొత్త పాత ఏమీ లేదని ఎవరికీ ఏ సాయం కావాలి అన్నా జిల్లా ఇంచార్జి గా ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రతి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పని చేసి మీరు చేసిన పని గుర్తు పెట్టుకునేలా చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చేసిన ప్రతి పని దాని ద్వారా రాష్ట్ర నాయకులు తెలిసే విధముగా సర్క్యులేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని కుమార్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ఖలీల్ పాషా, బెజ్జం గంగాధర్, భానోత్ కొటేష్, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్, క్రాంతి,బెల్లంకొండ శరత్,రాధాకృష్ణ, ఉత్తేజ్, భూక్యా భద్రం, కార్తీక్ మరియు అన్ని అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు , యువజన కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా బగ్గలి అజయ్

నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్): బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా బగ్గలి అజయ్ ను నియమించినట్టు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. గతంలో బీసీ యువజన సంఘం నగర అధ్యక్షునిగా పనిచేసిన బగ్గలి అజయ్ బీసీ సంక్షేమ సంఘానికి ఎన్నో రోజులుగా చేస్తున్న సేవలను చూసి గుర్తించి పదవి ఇవ్వడం జరిగిందని నరాల సుధాకర్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రావాలంటే యువత గట్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. యువత సాధించలేనిది ఏమీ లేదని యువత గట్టిగా పోరాడితే అధికార పీఠాలు కూడా కదులుతాయని అన్నారు. బీసీలకు చెందాల్సిన హక్కులు చెందుతాయని రాష్ట్ర కార్యదర్శి ఆకలి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, విజయ్, గంగాధర్, సాయి, బసవ చంద్రకాంత్, మురళి, విజయ, సాయిలు, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు




ఖమ్మం,జూన్ 20(నినాదం న్యూస్):11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరంలోని అన్ని యోగా సెంటర్స్ ఆయుష్ డిపార్ట్మెంట్ మరియు యువజన క్రీడల శాఖసంయుక్తంగా నిర్వహించిన యోగా ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ వద్ద ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పద్మావతి గారు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం వద్ద జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి సునీల్ రెడ్డి గారు ముగింపు ఉపన్యాసం మాట్లాడుతూ నేడు మన దేశంలో పురాతన యోగవిద్యను 194 దేశాల ఆమోదంతో %ఖచీూ% ప్రకటించిన రేపు జరగబోవు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం అని సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా అధికారులు పాల్గొంటున్నారని ఉదయం 6:30 నిమిషాలకు ప్రజలందరూ యోగా చేసి ఆరోగ్యంగా ఖమ్మం ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం యోగ ధ్యాన సమైక్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ రావు అడ్వకేట్ , కో కన్వీనర్ కాసిన ఆనంద ప్రసాద్, ఆయుష్ డిపార్ట్మెంట్ వైద్యాధికారి డాక్టర్ కనక లక్ష్మి, యోగ సెంటర్స్ నిర్వహకులు బాలరాజా,శర్మ, శ్రీనివాసరెడ్డి, కోదండరావు, వరలక్ష్మి, ఆలస్యం సీతయ్య, సంధ్య, సమత, శైలజ, శ్రీనివాస రావు, రాజేంద్రప్రసాద్, వెంకట్, వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు

# ఒలంపిక్ రన్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్): రాష్ట్ర ఒలంపిక్ సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్.ఆర్ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ముఖ్యఅతిథిగా పాల్గొని ఒలంపిక్ టార్చ్ , జెండాను ఊపి ఒలంపిక్ రన్ ను ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఒలంపిక్ ప్రపంచ దేశాలన్నీ ఈ క్రీడల్లో పాల్గొంటారని ప్రతి క్రీడాకారుని కల ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనాలానే ఆశయమని అన్నారు. ఒలంపిక్ డే సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం నిర్వహించిన ఒలంపిక్ రన్ క్రీడాకారులు విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. చదువుతోపాటు అందరి విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని ప్రతి విద్యార్థి ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా క్రీడాకారులు జాతీయ జెండాను అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యులు నిజామాబాద్ నగర ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్) : నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖి చేశారు. అధ్యాపకులు, సిబ్బంది హాజరు, విద్యార్థుల హాజరు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బుద్దిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ కళాశాలలో మరింత మెరుగుగా అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. అలాగే అధ్యాపకులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారినీ ప్రోత్సహిస్తూ కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేట్ల చూడాలని అన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థుల తరగతులను ప్రణాళిక బద్ధంగా ప్రారంభించాలని అన్నారు. కళాశాలలో సిబ్బంది, అధ్యాపకుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

# పేదల స్ఫూర్తిదాత నిరుపేదల పెన్నిధి

• ఆపన్నహస్తం అందించే దాత
• గురితప్పని గురజాల గోపి



మణుగూరు, జూన్ 20 (నినాదం న్యూస్): జీవితంలో మనిషి సంపాదించే దాంట్లో పేరు తప్ప ఇంకా ఏముంది. మనిషి జీవితం ఈ లోకంలో శాశ్వతం కాదు, అనుకున్నవారు సాటి మనిషికి సహాయం చేయాలనే ఆలోచనలో బ్రతుకుతూ ఉంటారు. మానవుల కష్టాల్లో నేనున్నానంటూ ముందుకు వచ్చే స్ఫూర్తి దాత పేదల పెన్నిధి ఆపదలో ఉన్న వారిని హక్కును చేర్చుకొని ఆపన్న హస్తం అందించే దాతే. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ నేత గురితప్పని గురుజాల గోపి పేరు ఎక్కడ చూసినా ఈ పేరే వినిపిస్తుంది. ఆపదలో ఉన్న ఏ మనిషి అయినా టెలిఫోన్ ద్వారా సమాచారం అందించిన పరుగు పరుగున పోయే హక్కును చేర్చుకునే ఈ నేత పేరు చెబితేనే నేను సైతం ముందుంటానని ముందుకు వెళ్లే వ్యక్తి గురుజాల గోపి. పినపాకనియోజకవర్గం లో ఏ మండలంలో ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా ప్రమాదంలో మృతి చెందిన వారికి, ప్రకృతి వైపరీత్యాల వల్ల పిడుగుపాటుకు గురై మృతి చెందిన వారికుటుంబాలను హక్కున చేర్చుకొని నేనున్నాను అని ధైర్యం ఇస్తూ ఆర్థికంగా ఆదుకుంటూ ముందుకు నడిచే వ్యక్తి గురజాల గోపి. పార్టీలకు అతీతంగా ఎక్కడ ఏ మనిషి ఆపదలో ఉన్న నేనున్నానంటూ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకున్న వ్యక్తి నియోజకవర్గంలో ఏకైక స్ఫూర్తి దాత గురుజాల గోపి. సామాన్య కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోదాం వీరయ్య, మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి స్ఫూర్తితో రాజకీయం అరంగేట్రం చేసిన గురజాల గోపి పేదల పెన్నిధిగా ఆపన్న హస్తమందిస్తూ పేద బడుగు వర్గాలకు తలలో నేలకగా మిగిలిపోయారు. ఈ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ప్రతి ఇద్దరు వ్యక్తుల మధ్య ఈయన చర్చ నడుస్తుంది. ఇది చూసి ఓర్వలేని వాళ్లు అనేక కుట్రాలు చేస్తున్నా కుట్రాలను చీల్చుకుంటూ సూర్యుడి కాంతిలా చీల్చుకుని పోతున్నారు. ఈ నియోజకవర్గంలో ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడం కూడా అదో పెద్ద నేరమని కుట్రలు చేస్తూ కుయుక్తులు రకరకాలుగా సోషల్ మీడియాల ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్నారు. అయినా దేనికి అదిరేది లేదు బెదిరేది లేదు పేదల కష్టాలు పేదల ఇబ్బందులు వారిని ఆదుకోవటమే నాకు ముఖ్యమని బహిరంగంగా ప్రకటిస్తున్నాడు. నేటి ప్రపంచంలో ఏ రాజకీయ నేతైన లక్షలు కోట్లు సంపాదిస్తూ వెనకేసుకోవటమే తప్ప పేదలకు ?10 దానం చేసిన నాయకుడు ఈరోజుల్లో లేడు అంటే అతిశయోక్తి లేదు. అయినా ఈ గురుజాల గోపిలో పేదలకు ఆపన్న హస్తము అందించడం, రోడ్డుమీద బిక్షాటన చేసేవారికి ఒక్కరోజు కడుపునిండా తిండి పెట్టడం దేవుడు సహాయంగా ఆయన భావిస్తాడు. ఆపన్న హస్తం అందించడంలో ఎక్కడ కూడా రాజీ పడడు, దేనికి అదరడు ఆయనే గురజాల గోపి. ఆకాశంలో ఇంద్రధనస్సు రంగులు వెదజలిన సూర్యకాంతితోనే ప్రజలకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. ఈయన కూడా సూర్యకాంతి లాగానే దూసుకుని వెళ్తూ పేదల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ ముందుకు వెళుతూ ఉంటారు. ఈయనతో నినాదం రిపోర్టర్ ముచ్చటించగా ఈ సమాజంలో ఎదిరించే వాడే లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం అవుతుందని ఆయన వివరణ ఇస్తున్నారు. తాటాకు చప్పుళ్ళకు దీపావళి బాంబులకు అదరకబెదరక ముందుకు సాగటం ఆయన మార్గదర్శకంగా ఎంచుకున్నారు. ఏ మనిషి అయినా దేనికైనా భయపడి వెనకంజు వేస్తా డోఅదే మళ్లీ నిన్ను మళ్ళీ మళ్ళీ వెంటాడి బెదిరిస్తుంది. ఒక్కసారి ఎదురు తిరిగి చూడు ఆ భయమే నీకు భయపడుతుందని నమ్మే వాళ్లలోమొదటి వాడు గురిజాల గోపి. ఆయన వృత్తి కాంగ్రెస్ పార్టీలో నాయకుడు పేదల కష్టాల్లో తలలో నేలకుగా ఉంటూ ఆయన ప్రధాన కర్తవ్యం. ఇది ఎలా సాధ్యపడుద్దని నినాదం ప్రతినిధి ప్రశ్నించగా నాకు దేవుడిచ్చిన దాంట్లో కొంత పేదలకు సహాయం చేయమని దేవుడి దగ్గరే వాగ్దానం తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి మనిషిలో మంచి చెడు రెండు ఉంటాయని, మనలో మంచిని చూసినవాళ్లు ఆప్తులు అవుతారు. చెడున చూసిన వాళ్లను శత్రువులవుతారు. ఆ రెండిటిని సమానంగా చూసేవాళ్లే మనల్ని ప్రేమించిన వాళ్ళు అవుతారు. మనకి అయినవారని బంధువులని ఎప్పుడైతే సహాయం చేస్తామో అప్పుడే వారు శత్రువులుగా మారిపోతారు. ఆపదలో ఉన్న మనిషికి సహాయం చేస్తే చివరి వరకు మన సేవలను పొంది మనల్ని స్మరించుకుంటూ మనలను దీవిస్తారని ఆశాభవం నాలో దాగి ఉందని ఆయన అన్నారు. పేదలకు సహాయం అందించడంలో భారత రాజ్యాంగంలో ఎక్కడ తప్పు లేదనేది ఈ సమాజం ముందుగా గుర్తించాలని ఆయన అన్నారు.

పరపతి కోసం అహర్బాటం కోసం ప్రచారం కోసం మాట్లాడే వ్యక్తుల మాటలను నేను ఎంత మాత్రం పరిగణలోకి తీసుకోనని అని ఆయన కుండబద్దలు కొట్టారు. ఇది నా జీవిత రాజకీయ సహసయాత్రగా నేను భావిస్తూ ప్రజల కోసం వారి కష్టాల కోసం నేనున్నానని ముందుంటానని నిర్భయంగా ప్రకటించారు.

# పర్యావరణ ప్రేమికుడు మొక్కలు నాటడం బృహత్తర కార్యక్రమం

• పదహారేళ్లుగా మొక్కలు నాటడం ఆదర్శనీయం
• ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్ వెల్లడి



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్) : మొక్కలు నాటడం, పర్యావరణాన్ని రక్షించడం ఎంతో గొప్ప విషయమని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్ అన్నారు. నేటి కాలంలో అటవీ ప్రాంతంలో ఉండే చెట్లను నరికి వేస్తూ తమ స్వలాభం కోసం మొక్కలను నరికి వేసే వారికి పూసల గల్లీకి చెందిన రావుట్ల జనార్ధన్ ఎంతో ఆదర్శప్రాయుడని ఆయన అన్నారు. తనను చూసి మిగతా వారందరూ కూడా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడి ఆకుపచ్చ తెలంగాణగా మార్చాలని కోరారు. పర్యావరణ ని కాపాడుతున్న జనార్ధన్ తన కుటుంబ సభ్యులతో కలకాలం జీవించాలని రేంజ్ ఆఫీసర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన 50 జన్మదిన సందర్భంగా పూసల గల్లీకి చెందిన ప్రింటింగ్ ప్రెస్ కుమారుడు మిథున్ పర్యావరణానికి సంబంధించిన కప్పును బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ సతీష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి కాటూరి నాగయ్య సస్పెండ్



మంగపేట, జూన్ 20 ( నినాదం న్యూస్) : మండలంలోని భిక్షంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి నాగయ్యను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకర్లతో మైల జయరాం రెడ్డి మాట్లాడుతూ క్రమ శిక్షణ లేకుండా పార్టీకి, మంత్రి సీతక్కకు చెడ్డపేరు తీసు కోచ్చేలా చేసే వారిపై వేటు తప్పదని హెచ్చరించారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు మంగపేట మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పధకాల్లో కొందరు నాయకులపై అవినీతి ఆరోపణలు రావడంతో పూర్తిగా విచారణ జరిపించి, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు భిక్షంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి నాగయ్యను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్కకు, కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తీసుకొస్తే ఎలాంటి వారు అయినా, ఎంత పెద్ద నాయకుడు అయినా ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించినా పద్ధతి మార్చుకోలేదు కనుక కాటూరి నాగయ్యను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కాటూరి నాగయ్య భిక్షంపేటలో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాం అని పైసలు వసూల్ చేశారని ఆధారాలు ఉండటంతో అధిష్టానం నిర్ణయం మేరకు నాగయ్యను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఎవరైనా అవినీతి కార్యక్రమాలు చేసిన వారిపై కూడా కఠిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని జయరాం రెడ్డి హెచ్చరించారు.

# అక్రమంగా రేగడి మట్టి తరలింపు

- ప్రభుత్వ ఆదాయానికి గండి
- పట్టించుకోని అధికారులు...
- మరిపెడలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

డోర్నకల్/మరిపెడ జూన్ 20(నినాదం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం లోని మాకుల చెరువు నుండి అక్రమంగా రేగడి మట్టి తరలిస్తూ మాఫియా జోరు చూపిస్తుంది. ఎటువంటి అదురు బెదురు లేకుండా రెండు జేసీబీల సహాయంతో పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో చెరువులోని రేగడి మట్టిని పంట పొలాల్లోకి తరలిస్తున్నామంటూ నమ్మబలుకుతూ..ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. మరిపెడ మున్సిపాలిటీ కూన్య తండ రైతు నుండి వ్యవసాయ పొలాన్ని లీజుకు తీసుకొని రేగడి మట్టిని డ్రంప్ చేస్తున్నారు.రాత్రింబవళ్లు తేడా లేకుండా రేగిడి మట్టిని తరలించి



కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలియజేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ,తమ ఇష్టానుసారంగా రెచ్చిపోతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు.

**చెట్ల పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న ఘనులు..**

ఎటువంటి అనుమతులు లేకున్నా రైతులకు పంట పొలాల్లో తరలిస్తున్నామంటూ..రాత్రి వేళలో మరిపెడ బంగ్లా, మాకుల చెరువు నుండి దగ్గర్లోని చుట్టుపక్కల ప్రాంతాల్లో భూములు కౌలుకు తీసుకొని పెద్ద ఎత్తున రేగడి మట్టిని డంపు చేస్తున్నారు..దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడడమే కాకుండా నల్ల మట్టి అడుగు వరకు తీయడంతో ఒండ్రు మట్టి లేకపోవడం వల్ల వర్షాకాలంలో సైతం నీళ్లు ఎంత ఉన్నా వెంటనే అడుగంటి పోయే ప్రమాదం ఉన్నట్లు రైతులు చెప్పుకొస్తున్నారు. ఈ వ్యవహారం పట్ల అధికారులు స్పందిస్తారో లేదా చార మామూలుగానే వదిలేస్తారో వేచి చూడాలి మరి.మాకుల చెరువు నుంచి మట్టి తరలించడానికి ఎవరికి పర్మిషన్ ఇవ్వలేదని రాత్రి వేళలో సమాచారం వచ్చిన కూడా వెంటనే స్పందించి మరి అధికారులు అక్కడికి వెళ్తున్నామని ఇరిగేషన్ శాఖ ఏ.ఈ నరేంద్ర బాబు అన్నారు.

## రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో వ్యతిరేకత



నర్సంపేట, జూన్ 20(నినాదం): గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ సర్కార్ పై ప్రజలాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ నల్లబెల్లి మండల కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ గ్రామాలలో పరిపాలనను గాలికి కాంగ్రెస్ వదిలేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించే సత్తా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి బయపడుతుందన్నారు.నేను తెచ్చిన నిధులతోనే ప్రస్తుత ఎమ్మెల్యే కాంట్రాక్టు పనులు చేస్తున్నాడన్నారు.గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం రెండు సంవత్సరాల గడుస్తున్న ప్రత్యేకంగా రెండు కోట్ల నిధులు కూడా తీసుకురాలేదన్నారు. సొంత ఏజెన్సీ కాంట్రాక్టు పనుల కోసం అభివృద్ధి పనులను నిలిపి వేస్తున్నాడన్నారు. రామప్ప, రంగయ్య చెరువు ప్రాజెక్ట్‌తో మండలాన్ని సస్యశ్యామలం చేయడంజరిగిందన్నారు.కన్నారావుపేట గ్రామంలో రాష్ట్రస్థాయి సంస్థ అర్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ తీసుకువస్తే ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. నల్లబెల్లి నా సొంత గ్రామం,మండలాన్ని అత్యధిక నీధులతో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కలిసి పని చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారని, రుణమాఫీ పూర్తిగా జరగలేదన్నారు. నియోజక వర్గంలోని తండాలకు మంజూరైన బీటీ రోడ్లను, సీసీ రోడ్లను మహిళా సంఘాల భవనాలను, కమ్యూనిటీ హాల్స్ ను,సెంట్రల్ లైటింగ్ పనులను రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్,మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు , ఎంపిటీసీ లు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా, యూత్ కమిటీ బాధ్యులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికా సాధికారతపై అవగాహన

చింతపల్లి, జూన్ 20( నినాదం న్యూస్): బాలికా సాధికారతపై మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ఆదర్శ పాఠశాలల్లోని బాలికలందరికి కస్తూరిబా పాఠశాలలో ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర బాలికా విద్య , బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు, పోషణ విద్య, ఆడపిల్లలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు, కిషోర ప్రాయం లో జరిగే మార్పుల పట్ల సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు పార్వతి, సుగుణ, అంజమ్మ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అస్మా, కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వాసవి, ఉపాధ్యాయులు విజిత, రాము, ఎం ఎల్ హెచ్ పి. శిరీష, యాదయ్య, అంగన్వాడి ఉపాధ్యాయురాలు వి.పద్మావతి పాల్గొన్నారు.



## పోల్‌టాక్స్ రద్దు చేయాలని వినతి



వరంగల్ జూన్ 20 (నినాదం న్యూస్): ఖానాపురం కేబుల్ ఆపరేటర్లు సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోల్ టాక్స్ రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం ఖానాపురం మండల అధ్యక్షుడు మెరుగు గంగాధర్ ఆధ్వర్యంలో కేబుల్ ఆపరేటర్లు అందరూ కలిసి సిఎండి వరుణ్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఎండి వరుణ్ రెడ్డి ఆపరేటర్ల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్ల సమస్య మా దృష్టి లో ఉందని, ఎన్నో ఏళ్లుగా ప్రజల వినోదానికి అనుగుణంగా కేబుల్ టీవీ ప్రసారాలను కొనసాగిస్తున్న కేబుల్ ఆపరేటర్ల పోల్ టాక్స్ ఏళ్ల తరబడి కొంత భాగం పోల్ టాక్స్ చెల్లిస్తు వస్తున్నారని నూతన విధానం వారికి భారంగా మారకుండా విద్యుత్ శాఖ అధికారులతో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేబుల్ ఆపరేటర్ అధ్యక్షులు పాల్వంచ కోటేశ్వరరావు నర్సంపేట డివిజన్ అధ్యక్షులు జి రాజు కూన చక్రవర్తి గోపు వేణుగోపాల్ రెడ్డి భవాని శంకర్ మల్లారెడ్డి ఉమాశంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు..



కోదాడ,జూన్ 20 (నినాదం న్యూస్): రాష్ట్ర రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాత్ర అత్యంత కీలకమని ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ అన్నారు.కోదాడ పట్టణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రోగులకు పండ్ల, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, డాక్టర్ దశరద్,రావెళ్ల కృష్ణారావు,విద్యాసాగర్,నల్లజాల శ్రీనివాసరావు,కొనతం శ్రీనివాసరెడ్డి,బాగ్దాద్,యాదగిరి, వంటిపుల్లి శ్రీను రమ,నెమ్మది దేవమని,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



కోదాడ (అనంతగిరి), జూన్ 20 (నినాదం న్యూస్): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పండుగ వాతావరణంలో కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి నెల్లూరు వెంకటప్పయ్య,ఉపాధ్యక్షులు కృష్ణ నాయక్,నాయకులు దేగ కొండయ్య,మండల యూత్ అధ్యక్షులు మాగి నరేష్,షేక్ దస్తగిరి,జ్ఞానేందర్ రెడ్డి,,మట్టపల్లి రామకోటయ్య, గాదె వెంకన్న,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఎన్నికల కమిటీ



సూర్యాపేట, జూన్ 20 (నినాదం న్యూస్): పాలకీడు మండలంలోని అలింగాపురం గ్రామంలో ఎంఆర్పిఎస్ కమిటీ ఎన్నికలు పాలకీడు మండల ఇన్చార్జ్ ఇంజమూరి మల్లయ్య మాదిగ కో ఇన్చార్జ్ పోతుగంటి మధుమాదిల హాజరై నిర్వహించడం జరిగినది అల్లింగాపూర గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా బోరుబోతుల సుందర్ మాదిగ ఉపాధ్యక్షులుగా బోరుబోతుల రవీందర్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా బోరుబోతుల అంజి మాదిగ కార్యదర్శిగా అరంగి ప్రభుదాసు మాదిగ అధికార ప్రతినిధిగా అమరారపు విజయ్ మాదిగ కార్యవర్గ సభ్యులుగా బోరుబోతుల దాసు మాదిగ బోరుబోతుల కిరణ్ మాదిగ రాపోలు శ్రీను మాదిగ పోలే వినోద్ మాదిగ అమరారపు వినోద్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి దానీలు మాదిగ బోరుబోతుల శ్రీను మాదిగ బోరుబోతుల రవీందర్ మాదిగ బోరుబోతుల సుదర్శన్ మాదిగలు సమన్వయ చేయడం జరిగినది.

# నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే వ్యక్తి మంత్రి ఉత్తమ్

కోదాడ,జూన్ 20 (నినాదం న్యూస్): నిత్యం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరితపించే వ్యక్తి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అని ఉమ్మడి నల్లగొండ జిల్లా మలిదశ ఉద్యమకారులు సంఘం అధ్యక్షులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం రాయపూడి హిమబిందు జ్ఞాపకార్థంమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని సిపిఎస్ ఎంఆర్ఎఫ్ పాఠశాలలోని పేద ముస్లిం మైనార్టీ విద్యార్థులకు గ్లాసులు స్వీట్లు పంపిణీ చేశారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలో ఉత్తమ్ దంపతుల కృషి అభినందనీయమన్నారు. గడచిన కొన్ని నెలలలోనే కోదాడ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అది కేవలం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషితోనే సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపూడి సాత్విక్ సింధు శ్రీకాకుళం బ్రహ్మం వంగవీటి ఉదయ్,



ప్రధానోపాధ్యాయులు యాదా శ్రీనివాసరావు వెంకటేశ్వర రెడ్డి నాగమణి హేమ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య

- మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి



ఖమ్మం, జూన్ 20 (నినాదం న్యూస్): దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య అని, దాడిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కామెపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పేదలైన చిప్పలపల్లి అచ్చయ్య, పిచ్చయ్య అన్నదమ్ములకు 12.30ఎకరాల ఇనాం భూమిని ఇచ్చారు. అందులో కొంత భూమి అమ్ముకోవడం, కొంత ఆక్రమణకు గురికావడం జరిగిందని వారు ఆరోపించారు. అందులో చిప్పలపల్లి శ్రీనివాసరావు తన తండ్రికి ఇచ్చిన 34 కుంటల భూమిని జూన్ 14న ఉదయం 10గంటల సమయంలో బాగుచేసుకుంటుండగా మాదిగోడా మా భూముల పక్కన నీకు భూమి ఎక్కడుందిరా అంటూ పేరుతో నానా భూతులు తిడుతూ.. కులం తక్కవ నా కొడుకుల్లారా అంటూ అగ్రకులానికి చెందిన దమ్మాలపాటి సత్యం, దమ్మాలపాటి అచ్చయ్య, దమ్మాలపాటి చిన్న వెంకన్న, గుజ్జలపుడి రాంబాబు, పంతంగి శ్రీను, వంకాయలపాటి సత్తమయ్య, శివరాత్రి రామారావు, పంతంగి పార్వతి లు చిప్పలపల్లి శ్రీనివాసరావుపై గడ్డపార, కర్రలతో దాడిచేసి కాలు ఇరగ్గొట్టారన్నారు. శ్రీనివాసరావు భయంతో ఇతరుల సాయంలో స్థానిక కామేపల్లి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఫిర్యాదుచేసిన పట్టించుకోలేదన్నారు. సాయంత్రం 6గంటల సమయంలో శ్రీనివాసరావు తమ్ముడు ఆటో డ్రైవర్ చిప్పలపల్లి ఆనందరావును కొట్టారు. మరలా ఫిర్యాదుచేసిన పోలీసులు పట్టించుకోలేదన్నారు. మరుసటి రోజు జూన్ 15న మా వాళ్ళను ఎందుకు కొట్టారని అడిగినందుకు రేణుక, లక్ష్మి, ఈశ్వరమ్మ లను కూడా విచక్షణారహితంగా కర్రలతో మూకుమ్మడిగా దాడిచేస్తూ నానాబూతులు తిట్టుకుంటూ కొట్టారని బాధితులు ఆవేధనను వ్యక్తంచేశారు. జిల్లా అధికారులు విచారణచేసి దాడిచేసి గాయపరిచిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ ఉపకులాల జేఏసి తెలంగాణ అధ్యక్షులు గవరవరపు డేవిడ్ రాజు, దండోరా జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీను, ఆర్బిఐ పార్టీ రాష్ట్ర నాయకులు నకిరికంటి సంజీవరావు, పరిశాల వెంకన్న, కొండ వెంకన్న, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికల లత, బాధితులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల ఆవిర్భావ దినోత్సవం




కోదాడ,జూన్20(నినాదం న్యూస్): ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తారక్ నాథ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు బ్యాంకు ఉద్యోగులు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగుల యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణ ఎస్బిఐ బ్యాంకులో తారక్ నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అనాధ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల తారకనాథ్ రాజీ లేని పోరాటం చేశారని వారు చేసిన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, వెంకటరత్నం,చిట్టిబాబు, షరీఫ్,సూర్యా, దేవదాసు, శైలజ, సౌజన్య, సాయి శ్రీ,నందన రెడ్డి, పవన్ శర్మ,ఉమామహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



కోదాడ,జూన్ 20(నినాదం న్యూస్): కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ తిరుపతమ్మ మాట్లాడుతూ... నీతి నిజాయితీగా అవినీతి లేకుండా 30 సంవత్సరాల నుండి కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలే వారి కుటుంబ సభ్యులుగా భావించి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడుపుతున్న ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్ లు వీరబాబు మల్లు వెంకటరెడ్డి మనెమ్మ శ్రీనివాస్ సూర్యమ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యోగాతో ఆదర్శంగా నిలిచిన న్యాయవాది



నల్గొండ ప్రతినిధి, జూన్ 20 ( నినాదం న్యూస్): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన న్యాయవాది తడకమళ్ళ రామ్ రంగారావు నలభయ్యేళ్లుగా యోగాభ్యాసం చేస్తూ ఆదర్శంగా నిలిచారు. సర్వంగాసనం, భుజంగాసనం, మయూరాసనం, పవనముక్తాసనం, సర్పాసనం, శీర్షాసనం, హలాసనం, సుఖాసనంలో తనదైన శైలిలో నైపుణ్యం సాధించారు. అన్నింటా నైపుణ్యం సాధిస్తూ, జలయోగాన్యాసంలో దిట్ట. నీటిలో ఈత కొడుతూ యోగా విన్యాసాలు చేయడం ఆయన ప్రతిభాపాటవాలకు నిదర్శనం. మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి, ఆరోగ్యానికి యోగాసనాల కంటే మించిన దివ్య ఔషదం ఏది లేదని రంగారావు అన్నారు. శారీరక, మానసిక వత్తిడుల నుండి విముక్తి పొందాలంటే యోగాభ్యాసం అనివార్యమని, ప్రతి ఒక్కరూ యోగాభ్యసించాలని కోరారు.

## నల్లబెల్లి బీజేపీ మండల వికసిత్ భారత్ సభ



నర్సంపేట, జూన్ 20(నినాదం): భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల సేవా - సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నల్లబెల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రధాని తీసుకున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను,పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా రచ్చబండ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలని,ప్రతి బూత్ అధ్యక్షులు ఒక సైనికుడిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.మోడీ ప్రభుత్వం డిజిటల్ ట్రాన్సాక్షన్ లో 100 శాతం అధిగమించి 40శాతం సంకల్పం సాధించిందని చెప్పారు. మోడీ ప్రభుత్వం 80 శాతం ప్రజలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఆహార భద్రత కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. 370 ఆర్టికల్ భారతదేశంలో అంతర్భాగం అని దీనిని ఎవరు విడదీయరన్నారు. అయోధ్య రామ మందిరం పూర్తి చేయడంలో ప్రధానమంత్రి మోడీ కృషి అమోఘం అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని నలిపివేశారని ఇది మోడీ ప్రభుత్వం ఘనతన్నారు. 2014 నుండి 2024 వరకు రైతులకు బిజెపి ప్రభుత్వం చేపట్టి న ఎంఎస్పి ద్వారా రైతులు రెట్టింపు ఆదాయం పొందారని పేర్కొన్నారు. పిఎం కిసాన్ ద్వారా దేశంలో 12 కోట్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని రాణా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీను ,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్ , మహబూబాబాద్ పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి ,మండల కమిటీ సభ్యులు,బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## భరోసా నిధుల జమతో రైతుల్లో హర్షం

- కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, జూన్ 20 (నినాదం న్యూస్): ప్రభుత్వం ఇచ్చిన సమయానుకూలంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు నేరుగా జమ కావడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఈ మేరకు కలెక్టర్ ఇప్పటివరకు జమ అయిన రైతు భరోసా నిధుల వివరాలను ప్రకటనలో తెలిపారు. వానకాలం సాగును పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో 1,09,034 మంది రైతులకు 114 కోట్ల 43 లక్షల 75 వేల 762 రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో జమ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ నిధుల ద్వారా సాగు పనులను వేగవంతం చేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారన్నారు. రైతులు ఈ నిధులు తన ఖాతాలోకి చేరినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న కృషికి రైతాంగం స్పందిస్తూ సాంత్వనను వ్యక్తం చేస్తున్నారు.

## ఈసీ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్



నాచారం, జూన్20 (నినాదం న్యూస్ ) : చర్లపల్లి డివిజన్ లోని ఈసీ నగర్ కాలనీలో అధికారులతో కలిసి పర్యటించిన, జీహెచ్ఎంసీ స్టాండింగ్‌కమిటీసభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తిచేయిస్తా అని కాలనీ వాసులకు కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ కాలనీ వాసులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాస్టల్ ప్రారంభోత్సవానికి మంత్రివర్యులు రావాలని ఆహ్వానం



మహేశ్వరం, జూన్20 (నినాదం న్యూస్): విద్యార్థుల హాస్టల్ ప్రారంభోత్సవానికి మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ రావాలని వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. ఎస్. జైపాల్ రెడ్డి స్మారక ఇంటర్నేషనర్ మల్టీ నేషనల్ గిరిజన ఎడ్యుకేషన్ అకాడమీ ఫేయిత్ ఫౌండేషన్ వారికి జేగంపేట, రామాంతపూర్ పబ్లిక్ స్కూర్స్ కి సంబందించిన ఎస్టి గిరిజన బాలబాలికల కారకు ప్రభుత్వం ఆద్వర్యంలో వారి ఇబ్బందులను గమనించి డేస్కాట్రర్స్ బాల, బాలికల కొరకు సుమారు 200 మంది విద్యార్థినీ, విద్యర్థులకు హాస్టల్ వసతి కల్పించడం కొరకు ఫేయిత్ ఫౌండేషన్ వారికి ఇవ్వడం జరిగింది. శుక్రవారం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలింగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనారిటీ దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రివర్యుల ని కలిసి నూతన హస్టల్స్ ఎస్టీ, బాల, బాల కల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్, ఫెయిత్ పౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ పి.వి జగన్ నాయక్,సామాజిక వేత్తు ఎం. గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, జూన్20 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం125 – గాజుల రామారం డివిజన్ "ఒక్షిత హిల్ వ్యూ" కాలనీ నందు 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దె ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, శివారు ప్రాంతా లలో రోజురోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నా మని అన్నారు. రానున్న రోజుల్లో కుత్బు ల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృ ద్ధి చేసి సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దు తామన్నారు. అనంతరం ఒక్షిత హిల్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒక్షిత హిల్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు సి.నాగరాజు, అడ్వైజర్ ఎం. సురేంద్ర, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయ కులు తెలంగాణ సాయి, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, శివా నాయక్, జునైద్, ప్రసాద్, గౌస్, వాహీద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

## దంపతుల మధ్య గొడవ

- భర్త అదృశ్యం • పీఎస్‌లో ఫిర్యాదు చేసిన భార్య



జవహర్ నగర్, జూన్ 20 (నినాదం న్యూస్): దంపతుల మధ్య గొడవతో భర్త అదృశ్యమైన సంఘు టన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వైయస్సార్ నగర్ (అంబేద్కర్ నగర్)లో లక్ష్మయ్య(46) విజయా దంపతులు వైయస్సార్ నగర్ లో నివసిస్తున్నారు. లక్ష్మయ్య గతంలో జిహెచ్ఎంసి బోయిన్పల్లి లో పనిచేసే వాడు ఇటీవలే ఐకాన్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ గా చేరాడు. తరచూ భార్యాభర్తల మధ్య గొడవల వల్ల ఈనెల 9వ తేదీన సాయంత్రం 6 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతని ఆచూకీ కోసం బంధువులు చుట్టుపక్కల వెతికినా, తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. గతంలో లక్ష్మయ్య ఇంట్లో అలిగి వెళ్లి పది రోజుల తర్వాత తిరిగి వచ్చేవాడని తెలిపింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## త్వరలో గండిగూడెం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

- ఐదు కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం
- రెండు కోట్ల రూపాయల సొంత నిధులు కేటాయింపు

జిన్నారం/పటాన్ చెరు, జూన్20 (నినాదం న్యూస్): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని గండిగూడెంలో ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన ఫంక్షన్ హాల్ లో అతి త్వరలో ప్రారంభించినున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫంక్షన్ హాల్ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. హాల్ నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయల సొంత నిధులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో ప్రజలందరికీ ఉపయోగపడేలా దీనిని తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. సుల్తాన్పూర్, దాయర, వడకపల్లి, జానకంపేట, తదితర గ్రామాల ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహది శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఫంక్షన్ హాల్ సమీపంలో నిర్మిస్తున్న గ్రామ దేవతల ఆలయాలను పరిశీలించారు. త్వరలోనే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనంతరం సుల్తాన్పూర్ మల్లన్న గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు రాజు, సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.



## మూడు సార్లు గెలిచాడు, ముప్పై చెరువు, కుంటలని కబ్జా చేశాడు



- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేపై మండిపడ్డ కొలన్ హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూన్ 20 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం లోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండి పోయి తీవ్ర నీటి కొరత ఏర్పడింది అంటూ కాలని వాసులు కొలను హనుమంతరెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. నీటి సమస్య పై స్పందించిన కులం హనుమంత రెడ్డి శుక్రవారం కాలనీల్లో పర్యటించి స్థానికంగా ఉన్న నీటి కుంటను కబ్జా చేయడం వల్లనే ఈ ప్రాంతంలో నీటి కొరత ఏర్పడిందని ఆందో ళన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్. 21లో ఉన్న కొత్త కుంట చెరువు ను కొందరు బి ఆర్ ఎస్ నాయకులు మట్టి పోసి పూడ్చి చెరువును కబ్జాలు చేస్తూ రూములు నిర్మించారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పలు చెరువులు, కుంటలను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి,ఆక్రమనలకు పాల్ప డ్డారని, వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక, చెరు వులు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభు త్వం హైడ్రా ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని,ఆక్రమణకు గురైన చెరువులను పునర్మించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కొలను హనుమంత రెడ్డి వివరించారు. త్వరలోనే ప్రజల తాగునీటి ఎద్దడిని శాశ్వత ప్రాతిపదికన నిర్మించుటకు కావలసిన చర్యలు చేపడతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, శ్రీ రామ్ నగర్, కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన కార్పొరేటర్



నాచారం, జూన్20 (నినాదం న్యూస్ ) : మీర్ పేట – హెచ్ బి కాలనీ డివిజన్ లోని న్యూ నరసింహనగర్ కాలనీకి చెందిన నిరుపేద అనారోగ్య బాధితురాలు దిద్దిగ రేణుకకి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన 30,000 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు అందించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి.

## యోగతో ఆరోగ్యం.. జీవితం ఆనందదాయకం

శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం న్యూస్) : నేటి బిజీ లైఫ్‌స్టైల్ వల్ల ఆరోగ్యంపై శ్రద్ధ కాస్త తగ్గింది అనే చెప్పాలి. దీనివల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. అయితే క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందేందుకు అవకాశముంటుందని, యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చునని, యోగతో ఆరోగ్యం జీవితం ఆనందదాయకమని రవికుమార్ యాదవ్ తెలిపారు. నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ మయూరి నగర్ పార్క్ లో భారతీయ పార్టీ సీరియల్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహిం చనున్నారు. ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు, పురుషులకు టీ షర్ట్స్ అందించే కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జీవితం ఆరోగ్యంగా, నిత్యం ఉషారుగా, అనారోగ్య రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం ఒక గంట సేపు యోగాసనాలు వేసి ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నించాలని సూచించారు. నేడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, లక్ష్మణ్ ముదిరాజ్, మహేష్ యాదవ్, గణేష్, ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్, అరవింద్ రాము, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవకు యువత ముందుకు రావాలి

- మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి
- విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, పెన్సిల్ కిట్‌ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అల్వాల్, జూన్20 (నినాదం న్యూస్) : యువకులు సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింతమంది ముందుకు వస్తారని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నేరేడ్ మెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, పెన్సిల్ కిట్ లను అయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఎంతో నాణ్యతగా అందిస్తున్నందుకు ప్రశంసించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య పెరుగుతోందని, బడిబాట కార్యక్రమం కూడా విజయవంతంగా పూర్తి చేసారని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్ తో పాటు మధ్యాహ్నం భోజనం కూడా అందిస్తుండడంతో చాలామంది ఇక్కడ చదువుకునేందుకు ఇష్ట పడుతున్నారని చెప్పారు. స్థానిక యువకులు వినీత్, జగదీశ్, సాయి విద్యార్థులకు అవసరమైన కిట్ అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, బద్దం పరశు రామి రెడ్డి, మేకల రాము యాదవ్, గుత్తి చందు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధికి నోచుకోని కొడంగల్

- కానరాని సిరిసిల్ల, గజ్వేల్ తరహా అభివృద్ధి
- కాగితాలకే పరిమితం కొడంగల్ అభివృద్ధి
- సీఎం ఇలాఖలో అభివృద్ధి శూన్యం
- ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎస్‌బీ గుల్షన్





కొడంగల్, జూన్,20 (నినాదం న్యూస్) : కొడం గల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టడం తో కొడంగల్ రూపు రేఖలు మారుతాయని భావించిన కొడంగల్ ప్రజలకు అభివృద్ధి మాత్రం కాగితాలకే పరిమితం అయిందని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్ బి గుల్షన్ అన్నారు.కొడంగల్ అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నామం టున్న, ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని ఆరోపించారు. కొడంగల్ లో అంబేద్కర్, వినాయక చౌరస్తాలను విస్తరి స్తామన్న కాంగ్రెస్ నాయకులు అంబేడ్కర్ చౌర స్తాలో విస్తరణ చేపట్టకుండా నామమాత్రపు పనులతో అధికారులు చేతులు దులుపుకున్నా రని మండిపడ్డారు. శిథిలావస్థకు చేరిన షాదీ ఖానా నూతనంగా నిర్మిస్తామని, కాగితాలకే పరిమితము చేశారని ఆరోపించారు..ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం,ఎన్నికల్లో గెలిచిన తర్వాత హామీలను విస్మరించడం పాల కులకు పరిపాటిగా మారిందని దుయ్యబ ట్టారు. ప్రభుత్వాలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారనీ.. కొంత మంది నాయకులు తమ స్వలాభాల కోసం.. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ముస్లిం ఓటర్లను మభ్య పెడుతున్నారని అన్నారు. పాలకులు మారుతున్నా.. కొడంగల్ కు పట్టిన శని మాత్రం వీడటం లేదన్నారు. సీఎం ఇలాఖ అంటే ఏ మేర అభివృద్ధి జరుగుతుందో అని భావించిన ప్రజలు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తున్నా.. కాగితాలకే పరిమితం కావడంతో అభివృద్ధి జరుగు తుందో..? లేదోనని..?ప్రజలు అయోమయం లో ఉన్నట్లు గుర్తుచేశారు.కొడంగల్ అభివృద్ధి ఎందుకు చేపట్టడం లేదో, ఎవరు అడ్డు పడుతున్నారోనని ప్రజల్లో అనుమానం వ్యక్తం అవుతుంది.కొడంగల్ అభివృద్ధి గురించి అడిగే నాయకులు కానరావడం లేదని, వారి సొంత ప్రయోజనాలు,స్వలాభంపైనే వారి దృష్టి పెడుతూ కేవలం ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప వారు అభివృద్ధి గురించి ఆలోచించే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఇప్పుడు అభివృద్ధి జరగకుంటే వందేళ్ల అయినా అభివృద్ధి జరగదని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పై ప్రత్యేక చొరవతో సిరిసిల్ల, గజ్వేల్ తరహా అభివృద్ధిని చేపట్టి చిత్త శుద్ధిని చాటుకోవాలని ముఖ్యమంత్రి ని డిమాండ్ చేశారు.

## యోగ సెలబ్రేషన్



మహేశ్వరం, జూన్ 20 (నినాదం న్యూస్) : జిల్లెల్గుడా మంద మల్లమ్మ చందనచెరువు దగ్గర రోజు యోగ అభ్యాసం చేసే యోగ ప్రియులు ఈరోజు భారీ సంఖ్యలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన యోగ సెలబ్రేషన్ కి అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది యోగా గురు లక్ష్మారెడ్డి సత్యం ఆధ్వర్యంలో యోగ ప్రియులు ఆకుల శ్రీనివాస్, శంకర్, జంగన్న, యాదన్న ,ఠాగూర్, రాజేష్ రెడ్డి, నవీన్ రెడ్డి, నారాయణరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఒకే సర్వే నెంబర్‌లో రెండు వెంచర్‌లా.?




- అనుమతులు ఎలా సాధ్యం • ప్లాట్లు కొన్న వారి పరిస్థితి
- ఇరువురి మధ్య ముదురుతున్న వివాదం.!

జిన్నారం/ పటాన్ చెరు జూన్ 20 (నినాదం న్యూస్) : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రామేశ్వరం బండ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 183, 184, 221లో గల భూమిని రామేశ్వరం బండ గ్రామానికి చెందిన రాచమొల్ల రామచందర్, ముగ్గురు అన్నదమ్ములు కలిసి 1970 లొ భూమి పట్టా పాస్ బుక్ పై మాటిగేజ్ లోన్ లో ట్రాక్టర్ కొనుగోలు చేశారు. ఐతే ఆ ట్రాక్టర్ ఫైనాన్స్ కట్టకపోవడంతో బ్యాంకు కోర్టు యాక్షన్ ఆర్డర్ ద్వారా వేలంలో అమ్మ కానికి పెట్టడంతో పెనుమూరు రాజగోపాల్, ఆర్.సత్యనారాయ రాజ్, ఎ. గోపాల సత్యనారాయణ రాజ్, విగ్నేషన్, పి. శారద, రాజేశ్వరి కొనుగోలు చేసి ఇంద్రేశం గ్రామపంచాయతీ ఉన్నప్పుడు పర్మిషన్ తీసుకున్నారు. అందులో 12 ఎకరాల భూమి నీ మ్యుటేషన్ పెట్టుకోకపోవడంతో రైతుల పేరు పై పట్టా కాగా, తిరిగి మళ్లీ రామరాజు అనే వ్యక్తి కి అమ్మి 2006 లో రామేశ్వరంబండ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి మళ్ళీ కొత్త వెంచర్ లేఔట్ అనుమతులు తీసుకొని రైతులు మళ్ళీ కబ్జా కి పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తప్పిదంతో ఇరువురి మధ్య గొడవలు అవుతున్నాయని మొదటి డాక్యుమెంట్ పట్టాదారులు వాపోయారు. ప్రభుత్వం చర్యలు తీసుకోని తమ భూమిని తమకు ఇవ్వాలని కోరారు.

## టాంపరింగ్ చేయడం సిగ్గుచేటు

- కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, గుండా నిరంజన్



అల్వాల్, జూన్20 (నినాదం న్యూస్) : మైనంపల్లి అనుచరులం పై నిగా పెట్టి ఫోన్ ట్యాంపరింగ్ చేయడం అప్పటి ప్రభుత్వం సిగ్గుచేటైన పని అని మైనంపల్లి హనుమంతరావు అనుచరులు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, గుండా నిరంజన్ అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ప్రస్తుత మెదక్ ఎమ్మెల్యే రోహిత్ బాబు ఫోన్ టాంపరింగ్ లే కాకుండా ప్రధాన అనుచరులైన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,గుండా నిరంజన్,కపిల్ ల ఫోన్లను ట్యాంపరింగ్ చేసినట్లు అధికారులు నిర్ధారించారు. ఫోన్ టాంపరింగ్ విచారణలు జరుగుతున్న తరుణంలో మైనంపల్లి అనుచరులైన గుండా నిరంజన్ ను బుధవారం ఫోన్ టాపరింగ్ కేసులను దర్యాప్తు చేస్తున్న పోలీసులు విచారించారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న మైనంపల్లి హనుమంతరావు అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే అయితే గత ప్రభుత్వ అప్రజాస్వామికం విధానాల వలన అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా నేటి ప్రభుత్వంతో విచారణను ఎదుర్కొంటున్నారు.విచారణ అనంతరం గుండె నిరంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రజాపాలన కొనసాగుతుందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను,గుట్టుచప్పుడు కాకుండా ఎన్నో అరాచకాలను చేసిందని వాటి అన్నిటిని కూడా రేవంత్ రెడ్డి సర్కారు బయటకి తీస్తుందని తెలిపారు.మైనంపల్లి అనుచరులం పై నిగా పెట్టి ఫోన్ ట్యాంపరింగ్ చేయడం అప్పటి ప్రభుత్వం సిగ్గుచేటైన విధానంగా చెప్పారు.దమ్మున్న నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అని వారి అంచలమైన మా ఫోన్లను కూడా వారి అధికారానికి ఎక్కడ దెబ్బ వస్తుందో అని భయంతో ఇలాంటి చట్ట వ్యతిరేక విధానాలకు కేసీఆర్ ప్రభుత్వం అప్పుడు పూనుకుందని చెప్పారు. ఇలాంటి విషయాలన్నిటి పైన రేవంత్ రెడ్డి సర్కార్ సరైన విచారణ చేపడుతుందని చేపట్టాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో నియంత్రణలో లేని ఫీజులు

- స్కూల్ పేరుతో పుస్తకాలు, బ్యాగులను విక్రయిస్తున్నా పట్టించుకోని అధికారులు
- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్



**కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో నియంత్రణలో లేని ఫీజులు ఆందోళనకు గురిచేస్తున్నాయని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్, మెయింటనెన్స్, స్పెషల్ ఫీజులంటూ విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి దోపిడీ చేస్తున్నారని అన్నారు. పుస్తకాలు, నోట్ బుక్కులతో పాటు పాఠశాలల పేర్లతోఉన్న బ్యాగులను విక్రయిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ఇంత జరుగుతున్నా జిల్లా విద్యాశాఖాధికారి పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, స్కూల్లో రాసిచ్చిన నోట్బుక్స్, టెక్స్ట్ బుక్లను వాళ్ల సంబంధించిన స్కూల్లోనే ఎక్కువ రేటుకు అమ్ముతున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం నిషేధ మైనప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీకి అడ్డు కట్ట వేయాలని, లేకుంటే విద్యార్థులకు అండగా నిలబడి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలి

- క్రీడా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర క్రీడ సంస్థ చైర్మన్
- ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ఆరోగ్యం, భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది
- తెలంగాణ రాష్ట్ర క్రీడ సాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి




**కరీంనగర్, జూన్20 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా మానేరు తీరంలో గల క్రీడా పాఠశాలను తెలంగాణ రాష్ట్ర క్రీడా సాధికారిక సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.పాఠశాలలోని క్రీడామైదానంతో పాటు స్విమ్మింగ్ పూల్ విద్యార్థుల వసతి గదులను, వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించిన శివసేన రెడ్డి అక్కడ పరిశుభ్రత నాణ్యత లోపించడం పట్ల సంబంధిత కాంట్రాక్టర్ తో నేరుగా టెలిఫోన్లో మాట్లాడి తీవ్రంగా హెచ్చరించడం జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని విద్యార్థులకు ఆరోగ్యకర జీవితం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కాస్మెటిక్ మెస్ చార్జీలను పెంచడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం మీడియాను ఉద్దేశించి శివసేనారెడ్డి మాట్లాడుతూ, మానేరు తీరంలోని స్పోర్ట్స్ స్కూల్ అభివృద్ధి కోసం ఇటీవల జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 20 లక్షల రూపాయలు మంజూరు చేయగా ఆ నిధులతో విద్యార్థులకు సౌకర్యవంతమైన పడకలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా క్రీడా అధికారి తమకు తెలియజేసినారని, క్రీడా పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కోసం తన శాఖ ద్వారా మరో 20 లక్షలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పొన్నం ప్రభాకర్ గారు తమతో స్వయంగా తెలిపినారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే జిల్లా క్రీడా పాఠశాలలో మౌలిక వసతుల కోసం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు 10 లక్షల రూపాయలు సుడా నిధులు వెచ్చించడం జరిగిందని, ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ క్రీడా పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ విషయంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఉండడం వల్ల క్రీడా పాఠశాల అభివృద్ధి జరుగుతుందని వారి చొరవతో ఇటీవలే స్విమ్మింగ్ పూల్ ఆధునికరించడం జరిగిందని తెలిపినారు.క్రీడా పాఠశాల క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ప్రైవేట్ సంస్థలు, ప్రవాస భారతీయులు, వ్యాపారులు ముందుకు రావాలని క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, స్పోర్ట్స్ కిట్స్ అందజేయడం కోసమైనా అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎవరైనా క్రీడా స్ఫూర్తి ఉన్నటువంటి ధనవంతులు, విద్యావంతులు క్రీడా మైదానాల ఏర్పాటు కోసం స్వచ్ఛందంగా మూడు ఎకరాల వరకు భూమి ఇవ్వగలిగితే వారు కోరుకున్న వారి పేరు మీద చిరస్థాయిగా క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారిని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పక్షాన స్వాగతిస్తున్నామని, కేవలం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మాత్రమే ఈ నిర్ణయం తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ పలువురు క్రీడాకారులు, శిక్షకులు ఉన్నారు.

# తాగునీటి సమస్యను తీర్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) :** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హుజరాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణ మండల పరిధిలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో బోర్ వెల్స్ వేయించి గ్రామస్తుల దాహార్తి తీర్చాడు. ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, జమ్మికుంట మండలంలోని శాయంపేట శంభుని పల్లె గండ్ర పల్లె పాపక్కపల్లె బిజిగిరి షరీఫ్ గ్రామాలలో నీటి ఎద్దడి ఉందని తెలపడంతో ఆ గ్రామాలలో బోరవెల్ వేయించి అక్కడి ప్రజల దాహార్తిని తీర్చాడు. పట్టణంలోని రామన్న పల్లె ప్రాథమిక పాఠశాలలో కూడా విద్యార్థుల సౌకర్యార్థం బోర్వెల్ వేయించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత బండి సంజయ్ కె దక్కుతుందని ఆకుల రాజేందర్ తెలిపారు. బోర్ వెల్స్ వేయించడానికి కృషిచేసిన జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు లకు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి ధ్యేయంగా టీడీపీలో చేరికలు



- కరీంనగర్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, జూన్20 (నినాదం న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని మానకొండూర్ నియోజకవర్గ తిమ్మాపూర్ మండలానికి చెందిన గుండోజు తిరుపతి గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధికి గాను ఆకర్షితుడై తెలుగుదేశం పార్టీలో చేరాడు. శుక్రవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో అడహక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి గుండోజు తిరుపతికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంచశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా బూతు స్థాయిలో అందరూ కృషి చేయాలని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ముందుకు వెళుతూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ అధ్యక్షుడు రొడ్డ శ్రీధర్, కరీంనగర్ పార్లమెంటు తెలుగు యువత మాజీ అధ్యక్షుడు నందాల శివచంద్ర ప్రసాద్, బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు తాటికొండ శేఖర్, కీర్తి కనకయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన జిల్లా నాయకులు



**కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్) :** నూతనంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వర్ రావును సచివాలయంలో జిల్లా నాయకులు డిసిసి అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథా లయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం కలిశారు. పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వివిధ అంశాలపై చర్చించారు.

# బూజునూరు సీతంపేటలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మండలం బూజునూరు ,సీతంపేట గ్రామాలకు చెందిన ముదిరాజ్ కులస్తులు శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు ఉదయాన్నే లేచి అమ్మవారికి బోనాలు రెడీ చేసి వందలాదిగా మహిళలు తరలి వెళ్లి చల్లంగా చూడు తల్లి అని పెద్దమ్మతల్లికి బోనాలను సమర్పించారు. ప్రతి సంవత్సరం జరుపుకునే ఉత్సవాలలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని బూజునూరు సీతంపేట గ్రామాలకు చెందిన ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి బోనాల జాతరను కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి పెద్దమ్మ తల్లి బోనాలను తీసుకొని వచ్చి పెద్ద మొత్తంలో మహిళలు డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ గ్రామపురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ:%-% ప్రతి సంవత్సరం మాదిరిగానే బూజునూరు ,సీతంపేట గ్రామాల ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఈరోజు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగిందని గత సంవత్సరం 20 లక్షల రూపాయలతో పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం జరిగిందని, ఆ పెద్దమ్మ తల్లి కృపా కటాక్షాలు సీతంపేట, బూజునూరు గ్రామాల ప్రజలపై ఉండి సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండుకుండలా ఉండి మత్స్య సంపద పెరిగి మత్స్యకారులకు లాభ కలగాలని గ్రామంలోని పాడిపంట గోడ్డుగోదా చల్లగా ఉండి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ పెద్దమ్మ తల్లిని కోరుకుంటూ ముగ్గులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో బూజునూరు, సీతంపేట, గ్రామము ముదిరాజ్ కులస్తుల తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీమణి వర్ధంతి సందర్భంగా స్కూలులో నోటుబుక్కులు పంపిణీ



**మల్యాల, జూన్ 20 (నినాదం న్యూస్):** చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూప దేవి మొదటి వర్ధంతి సంద ర్భంగా మల్యాల మండ లంలో పలు కార్యక్ర మాలు నిర్వహించి కొండగట్టు దిగు వ ప్రభుత్వ పాఠశాలలో మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యా ర్థులకు నోటుబుక్కులు పెన్నులు దాదాపు 550 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పంపి ణీ చేశారు .అంతేకాకుండా రాజా రంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల ను పంపిణీ చేశారు. అలాగే సీనియర్ నాయకు లు రామన్నపేటకు చెందిన వెల్మ లక్ష్మారెడ్డి రామన్నపేట జిల్లా పరిషత్ పాఠ శాలలో విద్యార్థులకు 100 నోటుబుక్కులు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తోట్ల చంద్రశేఖర్ మేక లక్ష్మణ్, శనిగారపు తిరుపతి ,బండి రవి, హరినాథ్ ,రామాంజనేయులు ,దూస వెంకన్న, ఎండి ఇమామ్ ఉన్నారు.

# ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు


- మండల పట్టన పరిధిలో 3062 దరఖాస్తుల స్వీకరణ
- జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారం తో ముగిసాయని జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానంలో భూ భారతి పోర్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని దీనిపై గతంలో రైతులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా జూన్ మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించామని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కూడా రెండు రోజులు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుండి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మండల పట్టణ పరిధిలో 3062 దరఖాస్తులు మాకు అందించారని మా పరిధిలో ఉన్నటువంటి సమస్యలను మేము పరిష్కరిస్తూ మిగతా వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులో మాకు సహకరించిన మండల పట్టణ రైతులకు ప్రజలకు మీడియా మిత్రులకు అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ సత్యనారాయణ సర్వేయర్ మనోజ్ రావు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌కు ఏటీసీ సెంటర్ మంజూరు

- విద్యా వ్యవస్థలో సరికొత్త అధ్యయనం
- ఫలించిన ప్రణవ్ కృషి
- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ప్రణవ్



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియో జకవర్గానికి ప్రభుత్వం ఏటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) మంజూ రు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. తమ ప్రభుత్వం విద్యారం గంపై అధిక దృష్టి వహిస్తుం దని,ఈ సెంటర్ మంజూరు కావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోనీ యువతీ, యువకులకు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి,ఉద్యోగ కల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.గతంలో ఎన్నికల సమయంలో యువత భవిష్యత్ కు సంబంధించి దృష్టిసారిస్తానని నిరుద్యోగ యువతి,యువకులకు అండగా ఉంటానని అన్నారు.

# స్మశానాన్ని కూడా వదలని భూ కబ్జాదారులు

- ప్రభుత్వ భూమిని కాపాడాలని అధికారులకు వినతి
- భూ అక్రమణాలపై ప్రశ్నిస్తే బెదిరింపులా?
- కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న



**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపా లిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431లో ఎకరాలు 6-30 గుంటల భూమి ఉండగా ఇందులో నుండి రెండు ఎకరాల భూమిని కొత్తపల్లి గ్రామ శ్మాశా నవాటిక కొరకు కెటాయించారు.కానీ కొందరు రాజకీయ ముసుగులో అక్రమ సంపాదననే వృత్తిగా పెట్టుకుని ఎంతో పవిత్రమైన వైకుంఠ దామం స్థలం భూమిని కూడా వదిలిపెట్టడం లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అన్నారు. శుక్రవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ శ్మాశానవాటిక కొరకు కేటాయించిన భూమి ప్రక్కన ఉన్న పట్టా భూమిని కొంతమంది వ్యక్తులు కొనుగోలు చేసి శ్మాశానవాటిక భూమిని కబ్జా చేసి అక్రమ లేఅవుట్ ప్లాట్స్ చేసి విక్రయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కొత్తపెల్లి గ్రామానికి చెందిన శ్మాశాన వాటిక భూమిని భూకబ్జా దారులు కబ్జా చేసి అక్రమ లేఅవుట్ లు చేయడం వల్ల కొత్తపల్లి గ్రామ ప్రజల మనోభావాలను దెబ్బ తీయడమే కాకుండా భవిష్యత్తులో స్థలం కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.రాజకీయ ముసుగులో ఇలాంటి శ్మాశా నవాటిక భూములను కబ్జాలు చేసి అమ్ముకొని లక్షాలాది రూపాయలు కూడబెట్టిన సొమ్ముతో జల్సాలు చేస్తూ విలాస వంతమైన జీవితం గడుపుతున్నారని అన్నారు.అక్రమ సంపాదన కొరకు శ్మాశానవాటిక భూమిని అమ్ముకొని తినటానికి కొంచెమైనా సిగ్గు,శరం ఉండాలని రేపు మనం చస్తే ఖననం చేయడానికి కూడా స్థలం లేకుండా ఇలాంటి పనులు చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇదంత కొత్తపెల్లి గ్రామ ప్రజలు గమనిస్తున్నారనీ ఇలాంటి వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించి సర్వేయర్ ద్వారా సర్వే చేయించి హద్దులు నిర్ణయించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి కొత్తపల్లి గ్రామానికి శ్మాశానవాటిక కొరకు కేటాయించిన రెండు ఎకరాల భూమిని భూకబ్జా దారుల నుండి కాపాడాలని కోరుతూ ఈ విషయమై హైదరాబాద్ సి సి ఎల్ ఏ కమీషనర్ కి, జిల్లా కలెక్టర్ కరీంనగర్ కి, స్థానిక జమ్మికుంట తహశీల్దార్ కి, జమ్మికుంట మున్సిపాలిటీ కమీషనర్ కి హుజూరాబాద్ సబ్ రిజిస్ట్రార్ కి పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఒలింపిక్ స్ఫూర్తిని కొనసాగించాలి

- వచ్చేయేడాది అందుబాటులోకి స్పోర్ట్స్ వర్సిటీ
- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్, జూన్ 20(నినాదం న్యూస్) :** క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ పతకాల సాధనే లక్ష్యమైన ఒలింపిక్ స్ఫూర్తిని యువతలో రగిలించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ లో శుక్రవారం ఒలింపిక్ డే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివసేన రెడ్డి మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి క్రీడాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 860 కోట్లతో విస్తృత కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో సరికొత్త క్రీడా వాతావరణాన్ని నెలకొల్పేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. దాతలు ముందుకు వచ్చి అందిస్తే వారి పేరును ఆ మైదానాలకు పెట్టనున్నట్లు తెలిపారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకై 25 లక్షలు మంజూరు చేసినారు, స్టేడియం అభివృద్ధికై జిల్లా కలెక్టర్ తమ వంతు సహకారం అందించారని తెలిపారు. సుడా చైర్మన్ మాట్లాడుతూ, ఈ ఒలింపిక్ డే రన్ యువతలో నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'సుడా' పరిధిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు. క్రీడా మౌళిక సదుపాయాల నిమిత్తం సుడా ద్వారా రూ.పది లక్షలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి అందించి నట్లు చెప్పారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలో శిక్షణ పొందాలన్నారు. అంబేద్కర్ స్టేడియం నుండి భగత్ నగర్, కలెక్టరేట్, తెలంగాణ చౌక్ నుండి తిరిగి స్టేడియం వరకు ఈ రన్ ఉత్సాహంగా కొనసాగింది. ఆర్టిఏ సభ్యులు పడాల రాహులు, ఎన్సిసి కమాండెంట్ ఆఫీసర్ కల్నల్ జయంత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ కృష్ణ , ఆర్డీవో మహేశ్వర్, జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి శ్రీనివాస్ , జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం మొండయ్య, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ బుర్ర మధుసూదన్ రెడ్డి , ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్దారెడ్డి, జిల్లా పెటా అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్య దర్శులు బాబు శ్రీనివాస్ , ఆడెపు శ్రీనివాస్, శంకరయ్య ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్ వ్యా యామ ఉపాధ్యాయులు వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రమణారెడ్డి,అధ్యక్షులు కన్నం శ్రీనివాస్, వెంకటేష్, కిషన్ రావు, శ్రీధర్ రెడ్డి, టి శ్రీనివాస్, ఆడెపు కమలాకర్, పెద్ది శ్రీనివాస్, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, జిల్లా ప్రైవేట్ పీఈటీల సంఘ బాధ్యులు, స్పోర్ట్స్ స్కూల్ తో పాటు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఆర్మీ బెటాలియన్ , ఎన్సీసీ కేడేట్లు ఈ రన్ లో పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా చేయండి

- సర్వరోగ నివారణకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుంది
- నిత్య యోగ సాధన సమితి ఆధ్వర్యంలో ర్యాలీ





**జమ్మికుంట, జూన్ 20 (నినాదం న్యూస్) :** యోగా చేయడం వలన మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ప్రశాంతత లభిస్తుందని సర్వరోగ నివారణకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని నిత్య యోగ సాధన సమితి సభ్యులు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినాన్ని పురస్కరించుకొని శనివారం అనగా నేడు జమ్మికుంట పట్టణంలోని గీతా మందిర్ లో ఉదయం 6 గంటల నుండి 7:30 గంటల వరకు యోగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ యోగ కార్యక్రమాన్ని ప్రజలకు ఉపయోగించుకోవాలని పట్టణంలోని నిత్య యోగ సాధన సెంటర్ నుండి పట్టణంలోని గాంధీ చౌరస్తా వరకు స్థానిక బిజెపి నేతలతో కలిసి వారు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యోగా చేయడం వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. నేడు నిర్వహించే యోగ కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నిత్య యోగ సాధన సమితి సభ్యులతోపాటు స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# 'యోగా' ఆరోగ్య సంజీవిని



- యువతకు ఎంతో ఉపయోగం
- మానసిక, ప్రశాంతతకు దేహదం
- యోగాకు అంతర్జాతీయ గుర్తింపు
- నేడు 'ప్రపంచ యోగా దినోత్సవం'



**.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** అతి పురాతన భారతీయ సంప్రదాయంలో భాగమైన యోగ ప్రపంచ మానవాళికి ఒక ఆధునిక సంజీవిని. తన మహత్తర శక్తితో యోగ అనేక దేశాలను సుడిగాలిలా చుట్టేసింది. దీని ప్రాముఖ్యతను గుర్తించిన ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గుర్తింపునిచ్చి గౌరవించింది. ఫలితంగా ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది. భారతీయ సంస్కృతికి ప్రతీక అయిన యోగ విశ్వవ్యాప్తమైన సంస్కృతి మీద మోజు పెంచుకోకుండా ప్రాచీన సంప్రదాయాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. యోగాతో ఆరోగ్యానికి ఆకృతికి ఎంతో మేలు చేస్తుంది. శరీర దృఢత్వం మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో దోహదం చేస్తుంది.

**.యోగా చరిత్ర..!**

క్రీస్తుపూర్వం రెండో శతాబ్దానికి ముందే మనదేశంలో యోగా మనిషి దైనందిన జీవితంలో ఒక భాగంగా ఉందని గ్రంథాల ద్వారా తెలుస్తోంది. 22,23 శతాబ్దాల మధ్యకాలంలో పతంజలి మహర్షి యోగ సూత్రాలను సమీకరించి గ్రంథాన్ని రచించాడు. మొట్ట మొదట మనిషి ఈ ప్రాపంచిక సుఖ దుఃఖాలు, భావ బంధాల నుంచి విముక్తి పొందడానికి శాశ్వతమైన ఆనందం అన్వేషించే క్రమంలో, సృష్టి మూలాన్ని అర్థం చేసుకునేందుకు యోగాను ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

**.యోగాతో లాభాలు..!**

యోగాను ఆధునిక సంజీవిని అనడంలో అతిశయోక్తి లేదు. యోగాతో అనేక



దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతున్నాయి. మానవులు ఎదుర్కుంటున్న ఒత్తిడిని తగ్గించుటకు శారీరక మానసిక వ్యాధులను నయం చేయుటలో యోగ అద్భుతంగా పని చేస్తుంది. యోగ ఒక అత్యాధునిక శక్తి సంపూర్ణ ఆరోగ్యానికి యోగ పనికొస్తుందని ఉద్దేశంతోనే యోగాకు అంతర్జాతీయంగా ప్రాచుర్యం కల్పించారు.

**.యోగా దినోత్సవం..!**



జూన్ 21న సూర్యుడు భూమధ్య రేఖకు దూరంగా వెళ్తాడు. అందుకే ఈ రోజు 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' గా పాటించాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించారు. దీనికి సభ్యులు సర్వ ప్రతినిధి సభ ఆమోదం తెలిపి ఉత్తర్వులు జారీచేసింది. దీంతో జూన్ 21న 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' గా ప్రకటించింది.

**.సూర్య నమస్కారాలు..!**

సూర్య నమస్కారాలు అంటే సూర్యుని నమస్కరించడం అని అర్థం. సూర్య నమస్కారాలు సాంప్రదాయ విలువలు శాస్త్రీయత కలిగి ఉన్నాయి. ప్రతి రోజు 20 సూర్య నమస్కారాలు చేస్తే బరువును తగ్గించుకోవచ్చు. కాళ్లు, చేతులు, పొట్ట శరీరానికి వ్యాయామం జరుగుతుంది. తల కిందికి ఉండడం వల్ల తల భాగానికి రక్త ప్రసరణ పెరుగుతుంది. రక్త ప్రసరణ వల్ల నాలో బలంగా తయారవుతాయి. నడుంపై భాగమంతా తయారవుతుంది. పొట్ట ఛాతి అవయవాలు దృఢంగా మారుతాయి. జీర్ణశక్తి పెరుగుతుంది. మానసిక ప్రశాంతత కూడా



కలుగుతుంది.

**.యోగాసనాలు, ఉపయోగాలు..!**

అన్ని రకాల వ్యాధులను నివారించే శక్తి సామర్థ్యాలు యోగాకే ఉన్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం మన జాతికే గర్వకారణం. యోగాలో ఎనిమిది రకాలున్నాయి. నియమం, ఆసనం, ప్రాణాయమం, ప్రత్యాహారం, ధారణం, ధ్యానం, సమాధి యోగ సాధనలో ప్రధానంగా పాటించాల్సిన అంశాల్లో నియమాలు, ఆసన ప్రాణాయామాలు ముఖ్యమైనవి.

**.శ్రీ శ్రీ యోగ..!**

శ్రీశ్రీ యోగ అనేది మూడు నుంచి ఐదు రోజుల వ్యవధితో జరిగే 10 గంటల కార్యక్రమం. ఆరోగ్యకరమైన శక్తిని పంచుకునే ఆనందకరమైన అనుభూతి. ఇది సులభమైన మరియు కష్టతరమైన శ్వాస ప్రక్రియతో ఉన్నటువంటి ప్రక్రియ. దీని ద్వారా శారీరక మానసిక సమతుల్యత ఏర్పడుతుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్ని కలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు శ్వాస ప్రక్రియ యోగాకు సంబంధించిన జ్ఞానము, ధ్యానము పొందుపరచబడి ఉంటాయి. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి బయటపడ్డారు.

**.అందరికీ యోగా..!**

ఈ యోగాలో ఉన్న విశేషమేంటంటే యోగాసనాలు శరీరానికి దృఢత్వానికి శక్తినిస్తాయి. అందుకే పెద్ద వారైనా, చిన్నవారైనా, దూరంగా ఉన్న వారైనా, లేని వారైనా, ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్దీ ఆసనాల వెనక ఉన్న అంతరార్థం అవగాహనకు వస్తుంది. పసి పిల్లల్ని చూస్తున్నట్లు అయితే వారు రోజు మొత్తంలో మకరాసనం, పవనముక్త ఆసనం ఎన్నోసార్లు వేస్తూనే ఉంటారు. యోగా అనేది ఒక్కొక్క రకంగా అర్థం అవుతుంది.


**.ఆయుర్వేదం..!**


ఆయుర్వేదం అనేది ప్రపంచంలో సున్నితమైన, శక్తివంతమైన, మానసిక, శారీరక, ఆరోగ్య విధానం. కేవలం అనారోగ్యానికి చికిత్సని ఇవ్వడమే కాకుండా ఆయుర్వేదం అనేది జీవన విజ్ఞానం. ఇది ప్రకృతిలో మిళితమైన సూత్రాలను పాటిస్తూ మానవుని శరీరం, మనస్సు, అంతశ్శక్తిని ప్రకృతిలో ఉన్నట్లుగానే సమతౌల్యానికి తీసుకు వస్తుంది. ఆయుర్వేదం యోగా సాధన కూడా అభివృద్ధి చేస్తుంది. ఈ




రెండు సరైన గెలుపు ఇస్తుంది. ఈ తరగతులు విస్తృతంగా ఆయుర్వేద చిట్కాలు ఆరోగ్య జీవన విధానానికి కావలసిన సూచనలు చెప్పబడతాయి.

**.ప్రాణాయామం..!**








ప్రాణాయామం అంటే శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చి శక్తిని పెంచడం. సరైన శ్వాసప్రక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోని మెదడులోకి ప్రసరింపజేసి శక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయడంలో దోహదపడుతుంది. యోగాసనాలు శరీరం మనస్సు స్వచ్ఛతను వ్యక్తిగత ఉల్లాసాన్నిస్తాయి.

**.యోగాకు ఆధరణ పెరుగుతోంది..!**



తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ క్రీడా పాఠశాల కోచ్‌నేటి హైటెక్ యుగంలో సైన్స్‌కు అందని వ్యాధులను సైతం యోగా నయం చేస్తుంది. దీంతో ప్రపంచంలో యోగాకు ఆధరణ పెరుగుతోంది. యాంత్రికమైన ఆధునిక మానవుని జీవన విధానంలో ఒత్తిడిని నివారించి మనిషి నడవడిక జీవన విధానంపై యోగా సాధన పనిచేసి విశాలత్వాన్ని పెంచి సమతూల్యతను కాపాడుతుంది.

-వావిలాల కిష్టయ్య జాతీయ యోగా క్రీడాకారుడు

**యోగ అనేది ప్రాచీన శాస్త్రము.**



యోగ అనేది శరీరం.. మనస్సు మరియు ఆత్మ సమన్వయాన్ని సాధించేందుకు భారతదేశంలో పుట్టిన ప్రాచీన శాస్త్రము. "యోగ" అనే పదం సంస్కృతంలో "యుజ్" అనే ధాతువులోనిది, దీని అర్థం "ఐక్యత" లేదా "ఏకత్వం."యోగ ముఖ్య ఉద్దేశ్యం మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం, ఆధ్యాత్మిక ఉత్తేజనను కలిగించడం. దీనిలో ఆసనాలు (శరీరానికి సంబంధించిన అభ్యాసాలు), ప్రాణాయామం (శ్వాస నియంత్రణ), ధ్యానం (ధ్యానం) మొదలైనవి ఉంటాయి.


-సదానందం గౌరోజు యోగాచార్యులు ( శ్రీపరివార్) ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ మోటివేషనల్ స్పీకర్

---

## నినాదం మార్కెట్

### త్వరలోనే వెండి ధర

## రూ.2 లక్షలను దాటేస్తుంది..!




.ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఆకాశన్నంటుతున్నాయి. తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటేసింది. ఇక కిలో వెండి ధర విషయానికొస్తే అది కూడా లక్షా ఎప్పుడో దాటేసింది.వెండి ధర గురించి ఒక ప్రముఖ పెట్టుబడిదారుడు, ధనవంతుడైన రాబర్ట్ కియోసాకి ఒక ప్రధాన అంచనా వేశారు. వెండి ఇప్పుడు కిలోకు రూ. 1.10 లక్షలకు చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో అయితే రూ.1.20 లక్షలుగా ఉంది. ప్రస్తుత పారిశ్రామిక డిమాండ్, ఆర్థిక పరిస్థితులు మరియు సాంకేతిక పురోగతి కారణంగా వెండి ధర మరింత పెరుగుతుందని విశ్లేషకులు అంటున్నారు.వెండి ధర త్వరలో రూ. 2 లక్షలకు చేరుకుంటుందని, దేశంలోని విశ్లేషకులు దీనిపై పరిశోధనలు చేస్తున్నారని రాబర్ట్ కియోసాకి చెప్పిన అంచనాలు రిటైల్ పెట్టుబడిదారులలో, మార్కెట్ పరిశీలకులలో సంచలనం సృష్టించాయి. వెండి ధరలు రూ.110,000కి చేరుకున్న తర్వాత కియోసాకి ఈ అంచనాకు వచ్చారు. కియోసాకి వ్యాఖ్యలు దీర్ఘకాలిక బేరిష్ దృక్పథాన్ని సూచిస్తున్నప్పటికీ, భారతదేశంలోని మార్కెట్ నిపుణులు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

**.భారత మార్కెట్ నిపుణులు వెండి ధరలను అంచనా వేస్తున్నారు!**

రాబర్ట్ కియోసాకి మాత్రమే కాదు, రిలయన్స్ సెక్యూరిటీస్‌లో సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ (కరెన్సీ, కమోడిటీస్) జిగర్ త్రివేది కూడా మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచ పరిస్థితిలో వెండి, బంగారం రెండింటికీ డిమాండ్ పెరుగుతోందని అన్నారు. కానీ వెండి ముఖ్యంగా వార్తల్లో ఉంటుంది. ఎందుకంటే ఇది సురక్షితమైన పెట్టుబడి మాత్రమే కాదు, భారీ పారిశ్రామిక డిమాండ్ కూడా ఉంది. భౌగోళిక రాజకీయ, ఉద్రిక్తతలు, వాణిజ్య అనిశ్చితుల మధ్య బంగారం ఎల్లప్పుడూ పెట్టుబడిదారుల మొదటి ఎంపిక అని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు వెండి కూడా వేగంగా పెరుగుతోంది. ఎలక్ట్రిక్ వాహనాలు , సౌరశక్తి వంటి రంగాలలో వెండికి డిమాండ్ పెరుగుతూనే ఉంది. ఈ రెండు రంగాలు భవిష్యత్తు అవసరాలు, వాటిలో వెండి కీలక పాత్ర పోషిస్తుంది. వెండి ధరలు త్వరలో ఔన్సుకు 36-37కి చేరుకోవచ్చని జిగర్ త్రివేది అంచనా వేశారు. అదే సమయంలో వెండి ధరలు వచ్చే నెలలో కిలోపై భారీగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. బలహీనమైన డాలర్, పారిశ్రామిక డిమాండ్, సురక్షితమైన పెట్టుబడి వంటి కారణాల వల్ల వెండి ధర పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. జిగర్ త్రివేది కూడా పెట్టుబడిదారులు తమ పోర్ట్‌ఫోలియోలో 6-8% బంగారంలో, 12-15% వెండిలో పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు. ఇది స్థిరత్వాన్ని అందించడమే కాకుండా 2025లో వెండి ధరల పెరుగుదలను సద్వినియోగం చేసుకోవడానికి కూడా సహాయపడుతుంది. వెండిలో పెట్టుబడి పెట్టడం సమతుల్య, లాభదాయక వ్యూహం అని ఆయన అంటున్నారు.

**.కేవలం రెండేళ్లలో వెండి ధర 60% పెరిగింది:**

LKP సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది వెండి ధరల గురించి మాట్లాడుతూ, 2020 నుండి వెండి ధరలో పెద్ద మార్పు వచ్చింది. 2011 లో వెండి %వి%49.50 (సుమారు రూ.73,000) వద్ద గరిష్ట స్థాయికి చేరుకుంది. కానీ ఆ తర్వాత అది తగ్గడం ప్రారంభమైంది. మార్చి 2020 వరకు వెండి తగ్గుదలలో ఉంది.

---

# పిల్లల భవిష్యత్తే ముఖ్యం

### ఈ ఇన్సూరెన్స్‌కు పెరుగుతున్న ఆదరణ



భారతీయ దిగ్గజ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఓ కీలక సర్వే నిర్వహించింది. పిక్సిస్ గ్లోబల్, క్వాల్స్.ఏఐ భాగస్వామ్యంతో చేపట్టిన 'బజాజ్ అలయంజ్ లైఫ్ ఉమెన్ టర్మ్ సర్వే' ఆసక్తికర అంశాలను వెలుగులోకి తెచ్చింది.దేశంలోని మెట్రో, ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాల నుండి వెయ్యి మందికి పైగా ఉద్యోగినులు, స్వయం ఉపాధి పొందుతున్న మహిళలు ఈ సర్వేలో పాలుపంచుకున్నారు.

**.ఆర్థిక ప్రాధాన్యతలలో మార్పులు**

మహిళల ఆర్థిక ప్రాధాన్యతలలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నట్లు సర్వే స్పష్టం చేసింది. పిల్లల భవిష్యత్తు, వారి విద్యా వ్యయాలు, ఆరోగ్యం ముఖ్యమైన అంశాలుగా మారాయి. పిల్లల భవిష్యత్తు రక్షణకు ఆర్థిక సాధనాలలో టర్మ్ ఇన్సూరెన్స్‌కు మహిళలు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆరోగ్య సంబంధిత రిస్కులపై వారిలో అవగాహన పెరిగినట్లు ఇది సూచిస్తుంది.వైద్యపరమైన అనూహ్య ఖర్చుల వల్ల తమ కుటుంబ పొదుపు తీవ్రంగా దెబ్బతింటుందని 53 శాతం మంది మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజీకి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని 87 శాతం మంది పేర్కొన్నారు. తమ టర్మ్ ప్లాన్‌లో అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు తప్పనిసరిగా ఉండాలని 50 శాతం మంది తెలిపారు.పిల్లల చదువు ప్రయోజనాలు టర్మ్ ప్లాన్‌లో భాగంగా ఉండాలని మహిళలు ఆకాంక్షిస్తున్నారు. ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్న మహిళలు, బీమాను కేవలం జీవిత రక్షణకు మాత్రమే పరిమితం చేయకుండా, దీర్ఘకాలిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి ఉపయోగపడే సాధనంగా పరిగణిస్తున్న విషయాన్ని ఈ సర్వే ధృవీకరిస్తుంది.

**.సర్వేలో ప్రధానాంశాలు**

ఏదైనా అనుకోనిది జరిగితే పిల్లలకు ఆర్థిక స్థిరత్వం ఎలా కల్పించాలనేది 61 శాతం మంది మహిళల ప్రాథమిక ఆందోళన. ఆదాయ స్థిరత్వం (61%), ఆరోగ్య వ్యయాలు (53%), రిటైర్మెంట్ ప్లానింగ్ (54%), పిల్లల చదువు (57%) ప్రధాన ఆర్థిక ప్రాధాన్యతలుగా ఉన్నాయి.తమ పిల్లల ఆర్థిక భవిష్యత్తును కాపాడటానికి 46 శాతం మంది మహిళలు టర్మ్ ఇన్సూరెన్స్‌లో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ లక్ష్య సాధనకు ఇది ఆర్థికంగా అత్యంత ముఖ్యమైన ఎంపికగా నిలుస్తుంది.టర్మ్ ఇన్సూరెన్స్‌లో 'క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజీ' అత్యంత ఆకర్షణీయమైన అంశమని 87 శాతం మంది మహిళలు భావిస్తున్నారు. టర్మ్ ప్లాన్‌లో 'అంతర్గతంగా హెచ్‌ఎంఎస్, హెల్త్/సీఐ కవర్' తప్పనిసరిగా ఉండాలని 57 శాతం మంది మహిళలు కోరుకుంటున్నారు.టర్మ్ ప్లాన్‌లో 'చైల్డ్ ఇన్‌కం సెక్యూరిటీ' ఫీచర్ అత్యంత ఆకర్షణీయమైనదిగా 93 శాతం మంది మహిళలు భావిస్తున్నారు.జీవితంలో ముందుకెళ్లే కొద్దీ పరిస్థితులకు అనుగుణంగా కవరేజీ పెంచుకునే వెసులుబాటు, మెచ్యూరిటీ బెనిఫిట్స్ కావాలని 51 శాతం మంది ఆశిస్తున్నారు. టర్మ్ ప్లాన్లలో పిల్లల చదువుపరంగా ఆర్థిక ప్రయోజనాలు తప్పనిసరిగా ఉండాలని 33 శాతం మంది తల్లులు కోరుకుంటున్నారు. అత్యధిక లైఫ్ కవరేజీ ఉన్న టర్మ్ ప్లాన్‌లు కావాలని 28 శాతం మంది మహిళలు ఆకాంక్షిస్తున్నారు.

**.టర్మ్ ప్లాన్లలో లోపాలు:**

కవరేజీని సవరించుకునే వెసులుబాటు లేకపోవడం, మెచ్యూరిటీ ప్రయోజనాలు లేకపోవడం, క్లెయిమ్ ప్రక్రియలు సంక్లిష్టంగా ఉండటం ప్రధాన నిరోధకాలుగా ఉన్నాయని మహిళలు తెలిపారు. ప్రీమియంలు అందుబాటు స్థాయిలో ఉండాలని, హెల్త్/సీఐ కవరేజీ రైడర్లు కావాలని అత్యధికంగా కోరుకుంటున్నారు.

---

### ఎయిర్ ఇండియాను వెంటాడుతున్న ప్రమాదాలు..

## ఫ్లైట్‌ను ఢీకొట్టిన పక్షి.. అత్యవసర ల్యాండింగ్!



.గత కొన్ని రోజులుగా ఎయిర్ ఇండియా విమానాలు వరుస ప్రమాదాలను చవి చూస్తున్నాయి. తాజాగా ఎయిర్ ఇండియా విమానం 2470 ఒక పక్షితో ఢీకొట్టింది. దీంతో విమానాన్ని పూణేలో సురక్షితంగా ల్యాండ్ చేశారు.ఆ తర్వాత ఈ విషయం బయటపడింది. ఇందుకు సంబంధించి, జూన్ 20న పూణే నుండి ఢిల్లీకి ఎగురుతున్న 2470 విమానం పక్షి ఢీకొనడం వల్ల రద్దు చేయడం జరిగిందని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఇన్‌కమింగ్ విమానం పూణేలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత ఇది బయటపడింది. దర్యాప్తు కోసం విమానాన్ని నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణీకులను ఢిల్లీకి తీసుకెళ్లడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.మరోవైపు తనిఖీల నేపథ్యంలో ఎయిర్ ఇండియా జూన్ 21 మరియు జూలై 15 మధ్య 16 అంతర్జాతీయ విమాన మార్గాల్లో విమానాలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. ఈ సమయంలో, 3 విదేశీ మార్గాల్లో విమానాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత, ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా పేర్కొంది. ఈ లక్ష్యం ప్రోగ్రామ్ స్థిరత్వాన్ని పునరుద్ధరించడమేనని ఎయిర్‌లైన్ తెలిపింది. అలాగే, ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించాలని నిర్ణయించింది.శుక్రవారం నాడు ఎయిర్ ఇండియా 8 విమానాలను రద్దు చేసింది. వీటిలో 4 అంతర్జాతీయ, 4 దేశీయ విమానాలు ఉన్నాయి. నిర్వహణ, కార్యాచరణ కారణాల వల్ల విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్ పేర్కొంది. ఈ విషయంలో అధికారిక ప్రకటనలో ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని పేర్కొంది. వీలైనంత త్వరగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణీకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

---

### బుల్లెట్ ప్రూఫ్ కారు కొనాలంటే ఎవరి అనుమతులు కావాలి?



.సెలబ్రిటీ అయినా, రాజకీయ నాయకుడైనా ప్రతిరోజూ చాలా మందికి హత్య బెదిరింపులు వస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఈ వ్యక్తులు తమ భద్రత కోసం బుల్లెట్ ప్రూఫ్ కార్లను ఉపయోగిస్తారు.రాజకీయ నాయకులు, నటులు, చాలా మంది లు బుల్లెట్ ప్రూఫ్ కార్లలో ప్రయాణిస్తుంటారు. ఈ బుల్లెట్ ప్రూఫ్ కార్లు ఎలా తయారు చేస్తారు అనే ప్రశ్న మీ మనసులో ఎప్పుడైనా వచ్చిందా? దీనితో పాటు, ఒక పెద్ద ప్రశ్న ఏమిటంటే, ఒక వ్యక్తి తన కారును బుల్లెట్ ప్రూఫ్ కారు కొనాలంటే ఎంత ఖర్చు అవుతుంది.బుల్లెట్ ప్రూఫ్ గా తయారు చేసిన తర్వాత మీ కారు ఎంత బలంగా ఉంటుందంటే, ఎలాంటి వారు అయినా ఏమి చేయలేరు. కారు హ్యాండ్ గ్రెనేడ్ల నుండి %ూఖ%-47 వరకు దాడులను తట్టుకోగలదు. ఏదైనా సాధారణ కారును బుల్లెట్ ప్రూఫ్ గా మార్చడానికి కారు అసలు నిర్మాణం మారిపోతుంది. కారును బలంగా తయారు చేయడంతో పాటు, విండో గ్లాస్, ఇంటీరియర్ వైరింగ్ కూడా మారుస్తారు.

---

## మహేష్ బ్యాంక్ గచ్చిబౌలి శాఖలో ఆధునిక ఎటిఎం

### ఈ-సర్వేలెన్స్ వ్యవస్థతో మరింత భద్రత



**.హైదరాబాద్, నినాదం :** ఆంధ్రప్రదేశ్ మహేష్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ గచ్చిబౌలి శాఖలో శుక్రవారం ఆధునిక సాంకేతికతతో కూడిన ఎటిఎంను ఏర్పాటు చేసినట్లు గానూ, ఈ ఎటిఎం లో భద్రతాపరమైన కొత్త ఫీచర్లతో ఉన్నాయనీ బ్యాక్ తెలిసింది. అందువల్ల ఖాతాదారులు మరింత సురక్షితంగా లావాదేవీలు చేయ వచ్చునని బ్యాక్ తెలిపింది.బ్యాంకు డైరెక్టర్ బి. కైలాష్ నారాయణ్, ఎండీ అండ్ సీఈఓ వి.అరవింద్ అధునాతన ఏటీఎం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ వి. అరవింద్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన ఎటిఎం యొక్క అత్యాధునిక సౌకర్యాల గురించి వివరించారు. ఖాతాదారుల సౌలభ్యం మరియు భద్రత కోసం నాణ్యమైన ఎటిఎంలు ఏర్పాటు చేయడంపై బ్యాంకు మేనేజ్‌మెంట్ గట్టి కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. డైరెక్టర్ కైలాష్ నారాయణ్ మాట్లాడుతూ బ్యాంకుతో చాలా కాలంగా ఉన్న తన అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ ప్రారంభోత్సవానికి అనేకమంది ఖాతాదారులు హాజరయ్యారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

- పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి
- రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- వార్షిక తనిఖీల్లో భాగంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఆఫీస్ తనిఖీ





.సుల్తానాబాద్, జూన్ 20(నినాదం న్యూస్): ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వ రమే పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమి షనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగం గా గురువారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు.ముందుగా పోలీస్ కమిష నర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ తని ఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వ చ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిం దని పోలీస్ కమిషనర్ అధికారులను అడి గి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిం దితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమా దాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, కోర్ట్ లో పెం డింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన ద ర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహి స్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నేర పరిశోధన దర్యాప్తు లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి నింది తులకుతప్పనిసరిగా శిక్షపడేందుకుఈ సాక్ష్య యా ప్ ద్వారా విచారణ, దర్యాప్తు సమయంలో లభిం చిన భౌతిక సాక్షాలు ను ఫోటోగ్రఫీ వీడి యోగ్రఫీ ద్వారా సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సా క్ష్యం లో అప్లోడ్ చేయడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలు ఇబ్బంది జరగకుండా నిం దితులకు శిక్ష పడే అవకాశం ఉంటుందని తెలిపా రు. పోలీస్ స్టేషన్ కు అధికారులు,సిబ్బంది మర్యా దపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరి ష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగిం చాలి.

ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్ర జలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగా నే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పో లీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధం గా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిష నర్ తెలిపారు. ఈ తనీఖీలో పెద్దపల్లి డీసీపీ క ర్ణాకర్, ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సు బ్బారెడ్డి, ఎస్ఐ శ్రవణ్ కుమార్, సర్కిల్ ఎస్ఐ లు, సిసి హరీష్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పా ల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకి

# భూమి పూజ చేసిన మనాలి





.గోదావరిఖని జూన్ 20 (నినాదం న్యూస్): రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,శుక్రవారం ఆయన సతీమణి మనాలి ఠాకూర్ పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఇంటికి భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పాలకుర్తి, తెక్కళ్లపల్లి, జయ్యారం, గుడిపల్లి, పుట్నూర్, వెంనూర్, కుక్కలగూడూర్ గ్రామాల్లోని 453 మంది నిరుపేద లబ్దిదారుల ఇళ్లకు శంకుస్థాపన చేసి, వారి కుటుంబాలకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం అనేక పేద ప్రజలకు ఆశాజ్యోతి వెలిగించిందని, ప్రతి అర్హులైన లబ్దిదారుడి ఇంటి కల నెరవేరే దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు.అలాగే, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్నారని, వారి అభ్యున్నతికి నిబద్ధతతో పని చేస్తున్నారని మనాలి ఠాకూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నుల పండవగా సీతారామ చంద్ర స్వామి

# ఆలయ 20 వ వార్షికోత్సవ వేడుకలు



.సుల్తానాబాద్, జూన్ 20(నినాదం న్యూస్): శ్రీ సీత రామ చంద్ర స్వామి ఆలయ 20వ వార్షికో త్సవ వేడుకలు ఘనం గా నిర్వహించామని శ్రీ సీ తా రామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దీ కొండ భూమేష్ తెలిపారు.శుక్రవారం సుల్తానాబా ద్ మండలం ఐత రాజ్ పల్లి గ్రామంలోని శ్రీ సీతా రామ చంద్రస్వామి 20 వ వార్షికోత్సవ వేడుకలు ఆలయకమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలు వేద బ్రాహ్మణులు చంద్రశేఖర్ శాస్త్రి, నా గేందర్ చార్యులు,కన్నయ్య వేద మంత్రోచ్చారణ తో హోమం, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి క ళ్యాణం జరిగింది.స్వామివారి కళ్యాణం కన్ను లారా వీక్షించడానికి గ్రామ ప్రజలు, మహిళలు అ ధిక సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్దలతో పూజలు ని ర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అ నంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ దేవేంద్ర వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఎర్రం విజయ రమణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎర్రం రాజిరెడ్డి,ఆలయ పాలక మం డలి సభ్యులు ఎర్రం రమణారెడ్డి,మడ్డి సాయి కి షోర్, కొమురవెల్లి రమణాచారి, దాసరి రమణా రె డ్డి, సత్యనారాయణ రెడ్డి,ఎర్రం రాజి రెడ్డి, శ్రీనివా స్ రెడ్డి, రామ్మోహన్, కాల్వల తిరుపతి తో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్కర్ష అభియాన్ క్యాంపును

# సద్వినియోగం చేసుకోవాలి



.మంథని జూన్ 20 (నినాదం న్యూస్): పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. బట్టుపల్లి గ్రామంలో నేడు జరుగుతున్న ప్రత్యేక క్యాంపులో ప్రజల నుంచి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ , నరేగా జాబ్ కార్డు, మొదలగు వివిధ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరించి అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు.ప్రభుత్వానికి సంబంధించి ప్రతి కార్యక్రమం సాక్షి రేషన్ పద్ధతిలో గిరిజన ఆదివాసులందరికి అందించేందుకు ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం అవగాహన క్యాంప్ ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ క్యాంప్ ను వినియోగించుకుని ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు తమ దరఖాస్తులను సమర్పించి అర్హులైన వారు లబ్ధి పొందాలని కోరారు. పోడు భూముల పట్టాలు ఉన్న గిరిజన ఆదివాసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ మోటార్, డ్రిప్ సౌకర్యం ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేసి అందిస్తున్నారని, దీనికోసం కనీసం 5 ఎకరాల భూమి ఉండాలని, మన జిల్లాలో అంత విస్తీర్ణంలో ఒక్కరి దగ్గరే పోడు భూములు లేనందున, 2,3 గిరిజన రైతులు కలిసి వస్తే సంయుక్తంగా 5 ఎకరాల బ్లాక్ తయారు చేసి ఈ పథకం వర్తింప చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి సదస్సులో

# కాకర్లపల్లి గ్రామస్తుల దరఖాస్తు



.మంథని జూన్ 20 (నినాదం న్యూస్): మంథని మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి కి కాకర్లపల్లి దళితులు దరఖాస్తు అందజేశారు. మంథని శివారులోని సర్వే నెంబర్ 633,634 లో 16 ఎకరాల రెడ్డి చెరువు ప్రభుత్వ భూములు గత 50 సంవత్సరాల క్రితం నిరుపేద దళితులకు ప్రభుత్వం ఇచ్చిందని భూములకు పట్టాలు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా దళితులు న్యాయపోరాటం చేస్తున్నారని అన్నారు. భూభారతి చట్టం ప్రకారం పేదలకు అసైన్డ్ ప్రభుత్వ భూములను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకర్లపల్లి గ్రామ దళితుల ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోని రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను దళితులకు ఇచ్చి పట్టాలు చేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ కాకర్లపల్లి గ్రామ దళితులు గుండారపు శ్రీనివాస్, మంథని రామచందర్ బూడిద మధునయ, గుండారపు భూమయ్య, బోసిల్లి గట్టయ్య ,మంథని అశోక్, మంథని రాజశేఖర్, మంథని సమ్మయ్య ,శ్రీకాంత్, చంద్రమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మాత శిశు ఆరోగ్య కేంద్రంలో

# ప్రసవ సేవలు వినియోగించుకోవాలి

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్నకుమారి



.మంథని జూన్ 20( నినాదం న్యూస్): మంథని పట్టణంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి సందర్శించారు.శుక్రవారం మాత శిశు ఆరోగ్య కేంద్రం లో ప్రసూతి కేసును పరిశీలించారు. ప్రసూతి సేవల గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. మంథని కి చెందిన యం. గీత ప్రసూతి కొరకు ఆసుపత్రి లో అడ్మిట్ కాగా సాయంత్రం ప్రసూతి అయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ డాక్టర్ బి. సోని ఉదయం9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. కావున ప్రజలు ఈ ప్రసూతి సేవలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత రాయితీ విద్యను అందించాలి



.మంథని జూన్ 20( నినాదం న్యూస్): జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత, రాయితీ విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే (హెచ్143) ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాశ్, టీయూడబ్ల్యూజే(హెచ్143) జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్‌లు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 451 మంది అక్రిడేటెడ్ జర్నలిస్టులు మరో 200ల మంది వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులున్నారన్నారు. ప్రతీ ఏడాది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ నుంచి సర్క్?యులర్ ఇస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లల్లో ఒకరికి ఉచితం, మరోకరికి 50శాతం రాయితీ కల్పిస్తూ సర్క్?యులర్ ఇవ్వాలని కోరుతున్నా మన్నారు. ప్రతీ జర్నలిస్టు కుటుంబంలో ఇద్దరు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఈ విధానం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యా శాఖ అధికారులతో మట్లాడారు. జర్నలిస్టు పిల్లలకు ఉచిత, రాయితీ విద్య అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(హెచ్ 143) నాయకులు అర్కూటి మల్లేష్, చిలారాపు కిషన్, తిరి తిరుపతిగౌడ్, మేకల సంతోష్, తిరి సుధాకర్, అనకట్ల ప్రసాద్, తూర్పాటి శ్రీనివాస్, కోయ్యడ తిరుపతియాదవ్, కత్తెర్ల తిరుపతిలు పాల్గొన్నారు.

బిజెపి

# బలోపేతానికి కృషి చేస్తా



.సుల్తానాబాద్, జూన్ 20(నినాదం న్యూస్) సుల్తానాబాద్ మండలంలో భారతీయ జనతా పా ర్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని నూత నంగా ఎన్నికైన బిజెపి మండల అధ్యక్షుడు కందు ల శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పా ర్టీ నియమ నిబంధనలు కట్టుబడి ఉంటారని, కా ర్యకర్తలతో సమన్వయంగా ఉంటూ పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకం తో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీ వరెడ్డి మండల అ ధ్యక్షుడిగా నియమించి నందుకు ప్రత్యేక ధన్య వా దాలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే నూ తన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తాం



మంచిర్యాల ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్): తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలం గాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలి స్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడు తుందని, ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.

# వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు





- ఊషన్నపల్లికి రావద్దని వాహనదారులకు సూచన
- పిల్లల్ని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరిన ప్రజలు
- వాహనదారులపై ఎంఈఓ ఆగ్రహం

కాల్వ శ్రీరాంపూర్,(సుల్తానాబాద్) జూన్ 20 (నినాదం న్యూస్): .కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి గ్రామం లో శుక్రవారం గ్రామానికి వచ్చిన ప్రైవేటు స్కూళ్ల వ్యాన్లు, బస్సులను గ్రామస్తులు అడ్డుకున్నారు. త మ గ్రామానికి రావద్దని, గ్రామంలోని పిల్లలందరినీ మా ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చదువాలని ప్ర జలు ప్రైవేటు స్కూళ్ల వాహనాలను అడ్డుకున్నా రు. గ్రామంలోని పిల్లలందరినీ సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందించే ఊష న్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివిం చాలని వారు కోరుతూ ప్రైవేట్ వాహనాలను అ డ్డుకున్నారు.వాహనాలు వచ్చే సమయానికి వారు గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద వేచి ఉన్నారు. వ్యాన్లు, బస్సుల్లో ఎక్కుతున్న పి ల్లల్ని దించి వేశారు. ఈ ఘటనతో అక్కడ గ్రామ ప్రజలందరూ గుమిగూడారు. గ్రామ ప్రజలందరూ కలిసి ప్రైవేట్ పాఠశాలల వ్యాన్లు, బస్సులను అ డ్డుకుంటున్నవిషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఈర్ల సమ్మయ్య శ్రీరాంపూర్ ఎంఈఓ సిరి మల్ల మహేష్ కు సమాచారం ఇవ్వడంతో ఆయ న హుటా హుటిన సంఘటనస్థలానికిచేరుకున్నా రు.అక్కడ ప్రైవేటు పాఠశాలల వ్యాన్లు ఎక్కించ డానికి సిద్ధంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులతో మా ట్లాడారు. పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంపించాలని కోరారు. అక్కడే ఉన్న పెగడపల్లి, శ్రీరాంపూర్ గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశా లల వ్యాన్లు, బస్సులను తనిఖీ చేశారు. పిల్లల్ని వ్యాన్లలో తీసుకెళ్లడానికి మీకు పర్మిషన్ ఉందాని ఎంఈఓ అడగడంతో వారు లేదని సమాధానమి చ్చారు. పర్మిషన్ లేకుండా ఎలా నడుపుతున్నార ని, పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి పిల్లలను తీసు కెళ్లడానికి అనుమతి లేని, మంచి కండిషన్లో లేని ఏ వాహనం వచ్చినా వారిపై చట్టపరమైన చర్య లు తీసుకుంటామని, సంబంధిత పాఠశాలల గు ర్తింపును రద్దు చేస్తామని ఎంఈఓ మహేష్ హెచ్చ రించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహేష్ మా ట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపా ధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ పిల్లల్ని అద్భుతంగా తయారు చేస్తున్నారని, పాఠశాల పి ల్లల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఊషన్నపల్లి ప్రభు త్వ పాఠశాల "బెస్ట్ స్కూల్, ఛాంపియన్ స్కూల్" అవార్డులు పొందిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంత మంచి స్కూల్ ను కాదని మీ రు ప్రైవేట్ స్కూళ్లకు పిల్లల్ని ఎందుకు పంపిస్తు న్నారని ఎంఈఓ తల్లిదండ్రులను ప్రశ్నించారు. ఇ ప్పటికైనా తల్లిదండ్రులు నిజం తెలుసుకొని తమ పిల్లల్ని ప్రైవేట్ స్కూళ్లకు పంపించి, డబ్బును వృ ధా చేసుకోవద్దని, అందుబాటులో ఉన్న ఊషన్నప ల్లి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని చదివించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, గ్రామస్తులు, పిల్ల ల తల్లిదండ్రులు, నాయకులు, యువకులు, పలు వురు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యం

.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్): యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి దోహదపడుతుందని బిజెపి సీనియర్ నాయకుడు రఘునాథ్ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా వన్ డే కౌంట్ డౌన్ ఈవెంట్ లో భాగంగా "యోగ తో మీ జీవితాన్ని మార్చుకోండి" అనే నినాదంతో మంచిర్యాల పట్టణం ఐబీ చౌరస్తాలో యోగ వేడుకలు నిర్వహించిడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యోగ గురువులు, యోగ సాధకులు, పుర ప్రముఖులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం



యోగా గురువులను రఘునాథ్ ను సన్మానించడం జరిగింది.

# బీఆర్ఎస్వీ నాయకుడి పై కాంగ్రెస్ నాయకుల దాడి

- చికిత్స పొందుతున్న దగ్గుల మధు
- పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు





.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 20( నినాదం న్యూస్): మంచిర్యా లలో గురువారం రాత్రి కాంగ్రెస్ నాయకు లు బీఆర్ఎస్ వీ నాయకుడు దగ్గుల మధుపై దాడికి తెగబడ్డారు. నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిళ్ళ వేణు, కాంగ్రెస్ నాయకులు రాకేష్, కుమార్, వంశీ లు ఆయనపై విచక్షణ రహితంగా దాడి చేశారు. దీంతో తీవ్ర గాయాలైన మధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు దగ్గుల మధు తెలిపిన వివరాల ప్రకారం 'కాంగ్రెస్ నాయకుడు నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిళ్ల వేణు, నేను ఇద్దరూ క్లాస్మేట్స్. ఆ సానిహిత్యంతో ఇద్దరూ కలిసి గురువారం దావత్ చేసుకున్నారు.దావత్ అయిపోయాక నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో వంశీ అనే వ్యక్తి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నాడని, దానికి పర్మిషన్ తీసుకునేందు కని వేణు బైపాస్ రోడ్డులోని సైట్ వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ అరికె రాకేశ్, కుమార్, వంశీ ఉన్నారు. వెళ్లగానే నాపై విచక్షణ రహితంగా దాడి చేశారు. గతంలోనూ 2024 సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం రోజున ఇదే బ్యాచ్ తనపై దాడి చేశారు. అప్పుడు నా కుటుంబం గురించి ఆలో చించి పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. కానీ, ఈ రోజు మరోసారి దాడి చేశారు. నాకు ఐదు నెలల చిన్న పాప ఉందని చెప్తున్నా విన కుండా దారుణంగా కొట్టారని బాధితుడు బోరుమన్నాడు. తనకు ఏం జరిగినా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు (పీ ఎస్ఆర్) పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ రోజు మంచిర్యాలలో ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరాడు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ వేడుకున్నాడు. కేవలం కేసీఆర్, కేటీఆర్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్రావు, బీఆర్ఎస్ నాయకుడు నడిపెల్లి విజిత్ రావు తో వెంట తిరిగినందుకే తనకీ శిక్ష అని, తన లాంటి విద్యార్థి నాయకులకు ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని వాపోయాడు. చేతులు ఎత్తి దండం పెడుతున్నా.. తనకు న్యాయం చేయాలంటూ దగ్గుల మధు పేర్కొన్నారు. లిమంచిర్యాలలో గుండాయిజం జరుగుతుంది మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు టిఆర్ఎస్వి నాయకుడు దగ్గుల మధుకర్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. మంచిర్యాలలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో గుండాయిజం, జరుగుతుందని ముఖ్యమంత్రి చొరవ చూపి దాడులు అరికట్టాలని పేర్కొన్నారు. స్థానిక పోలీసులు నిమిత్త మాత్రంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని మంచిర్యాల పోలీస్ స్టేషన్ ఎదురుగా బైఠాయించారు. లినాపై ఆరోపణలు అవాస్తవం లినస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్, సుర్మిళ్ళ వేణు టీఆర్ఎస్వి నాయకుడు దగ్గుల మధు పై దాడికి నాకు ఎటువంటి సంబంధం లేదని నస్పూర్ మున్సి పాలిటీ మాజీ చైర్మన్ సురిమిళ్ళ వేణు పేర్కొన్నారు. దాడి జరుగుతుంటే నేను అడ్డుకొని అతన్ని పంపిస్తే నాపై ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై అసత్య ఆరోపణ చేస్తున్నారని ఆరోపించారు. మధుకర్ అతని వ్యక్తిగత పని నిమిత్తం తరచూ నాకు ఫోన్ చేస్తున్నాడని పోలీసులు ఇద్దరి కాల్ డాటా పరిశీలించాలని పేర్కొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

శనివారం | తెలంగాణ
21 . 6. 2025
www.ninadam.co.in

## స్వయం సహాయక సంఘాల సభ్యుల
# ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 20 (నినాదం న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ 170 లక్ష్యం కాగా ఇప్పటి వరకు 12 గ్రూపుల వారు లింకేజీ పూర్తి చేశారని, మిగిలిన 158 స్వయం సహాయక సంఘాల లింకేజీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, నూతన సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. క్రొత్తగా వివాహం అయిన వారిని గ్రూపులో సభ్యురాలుగా చేర్పించాలని, గ్రూపు సభ్యుల ఆధార్ సీడింగ్ ప్రక్రియలో 823 మందికి గాను 819 మంది ఆధార్ సీడింగ్ పూర్తి చేశారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రూప్ ఎంటర్ప్రైజెస్, వ్యక్తిగత ఎంటర్ప్రైజెస్ నిర్వహించాలని, ప్రధాన మంత్రి జన్ మన్ పథకం క్రింద పివిటిజి లలో సభ్యులు లేని వారిని గుర్తించి గ్రూపులలో చేర్పించాలన్నారు. ప్రధానమంత్రి జుగా క్రింద ఇతర గిరిజన మహిళలను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని, ప్రధానమంత్రి స్వ నిధి, సమృద్ధి నిధి, విశ్వకర్మ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 170 మహిళా సంఘాలు ఉన్నాయని, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నూతనంగా ఏర్పాటు అయినందున మెప్మా సిబ్బంది గ్రూపుల వివరాలను సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ మోతిరామ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, డిపిఎంలు, స్త్రీ నిధి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక డంపింగ్‌కు బ్రేక్

నినాదం ఎఫెక్ట్




**మంగపేట, జూన్ 20 (నినాదం న్యూస్):** అనుమతులు నిల్ ... ఇసుక డంపింగ్ ఫుల్, పట్టించుకోని అధికారులు, అక్రమ డంపింగ్ వెనుక విష్ణు చక్రం తిప్పింది ఎవరు, అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు ఉండేనా? అంటూ గురువారం నినాదం దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు ఉలిక్కిపడ్డారు (స్పందించారు). మండలంలోని రమణక్కపేట, గొల్లగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఇసుక క్వారీల నిర్వాహణ కోసం పూర్తి స్థాయి అనుమ తులు లేనప్పటికీ గోదావరి నుండి ఇసుక తరలించి రమణక్కపేట గ్రామంలో నిల్వ చేశారు. ఇందుకు సంబంధించి వివరాలు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని రమణక్క పేట, గొల్లగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఇసుక రీచ్ (క్వారీల) కోసం అధికారులు ఇటీవల పెసా గ్రామసభలు నిర్వహించారు. అయితే రమణ క్కపేట, గొల్ల గూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఇసుక క్వారీల నిర్వాహణ కోసం అన్ని రకాల అనుమతులు ఇప్పటికీ పూర్తి స్థాయిలో రాలేదు. కాని ఆ రెండు ఇసుక క్వారీలకు సంబంధించిన రైజింగ్ కాంట్రాక్టర్లు మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండానే నిభందనలకు విరుద్ధంగా గోదావరి నుండి టిప్పర్ల ద్వారా రాత్రి వేళల్లో ఇసుకను స్టాక్ యార్డ్ వద్దకు డంపింగ్ చేయడం మొదలు పెట్టారు. ఈ రెండు ఇసుక రీచ్‌లకు సంబంధించి ఎస్1, ఎస్4, టీజీఎండీసీ అగ్రిమెంట్ (ఎం.డీ.ఎల్) కాకుండానే, స్టాక్ యార్డ్ రిజిస్ట్రేషన్ పూర్తవకుండానే నిబంధనలకు విరుద్ధంగా టన్నుల కొద్దీ అక్రమంగా ఇసుక తరలింపు కార్యక్రమం చేపట్టారు. ఈ విషయాన్ని నినాదం దిన పత్రిక గురువారం వెలుగులోకి తెచ్చింది. అనుమతి లేకుండా ఇసుక డంపింగ్ విషయం టీ.జీ.ఎం.డీ.సి పీ.ఓతో పాటు ఇతర అధికారులకు తెలిసే జరిగిందా లేక తెలియ కుండా జరిగిందా అనే అనుమానం పక్కకు పెడితే నినాదం దిన పత్రికలో వచ్చిన ప్రత్యేక కథనానికి అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. ఇసుక తరలింపు నిలిపివేయాలని ఇసుక తరలించిన వారికి ఆదేశాలు జారీ చేశారు.

### పూర్తి స్థాయి అనుమతులు లేవు
### - విష్ణువర్ధన్ (టీ.జీ.ఎం.డీ.సిపీ.ఓ)

మంగపేట మండలంలోని రమణక్కపేట, గొల్లగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో ఇసుక క్వారీల నిర్వాహణ కోసం పూర్తి స్థాయి అనుమతులు ఇంకా రాలేదు. పూర్తి స్థాయి అనుమతులు రాకుండానే గోదావరి నుండి ఇసుక తరలించి నిల్వ చేశారు అనే విషయం నా దృష్టికి కూడా వచ్చింది. ఈ విషయంపై సంబంధిత సొసైటీ అధ్యక్షుడిని, సభ్యులను పిలిపించి మాట్లాడం. అనుమతి లేకుండా ఇసుక డంపింగ్ చేయవద్దని వారికి తెలిపాం.


## ఇంటర్మీడియట్ స్థాయిలోనే
# లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 20 (నినాదం న్యూస్):** భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందేందుకు విద్యార్థినిలు ఇంటర్మీ డియట్ స్థాయిలోనే మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోని ఆ లక్ష్యసా ధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలి కల జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సంవత్సరం కళాశాలలో నూతన ప్రవేశాలు, ఇదివరకు ఉన్న విద్యార్థుల సంఖ్య, తదితర వివ రాలను, ఇటీవల కళాశాలలో చేపట్టిన మరమ్మతు పనులు, ఇతర అభివృద్ధి పనులను ప్రిన్సిపల్ సుధారాణి ద్వారా అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. ఏ పాఠశాల నుండి వచ్చారని? పదవ తరగతిలో ఎన్ని మార్కులు వచ్చాయని? జీవితంలో మీ ఆశయాలు ఏంటని? అందుకు ఎలా కష్టపడుతున్నారని? అడుగుతూనే ఇంజ నీరింగ్‌లో మంచి కోర్సులు సంపాదించేందుకు, అలాగే భవిష్యత్తులో మంచి మంచి కంపెనీలలో ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన మెళకువలను గురించి తెలిపారు.ఒక మంచి ఇంజనీర్ కావాలంటే చేయాల్సిన పనులను ,అలాగే మంచి డాక్టర్ అయ్యేం దుకు చదువులో ఎలాంటి పద్ధతులు అవలంబించాలో సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ సుధారాణితో పాటు, అధ్యాపక బృందం, తదితరులు ఉన్నారు.

# వరల్డ్ రికార్డుకు ఎంపికైన అలకనంద




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మూడు సంవత్సరాలుగా అనేక వేదికల ద్వారా తన భరతనాట్య నృత్యప్రదర్శనను ప్రదర్శించి ప్రముఖుల చేతుల మీదుగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకనంద వరల్డ్ రికార్డుకు ఎంపికైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం ఆన్‌సాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ భరతనాట్య వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకనంద గతంలో అనేక వేదికలపై ఇచ్చిన అద్భుతమైన నృత్య ప్రదర్శనలను పరిశీలించిన ప్రముఖ రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, 21 సెంచరీ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థల ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ ఎం. హారిక, తెలంగాణ రాష్ట్ర చీఫ్ కో-ఆర్డినేటర్ ఇసనపల్లి నగేష్ అలకనంద భరత నాట్యంలో వరల్డ్ రికార్డ్ అవార్డుకు ఎంపిక చేస్తూ ఎంపిక నియామక పత్రం అందజేశారు. చిన్నారి అలకనంద భూపాలపల్లి పట్టణం బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 7వ తరగతి చదువుతూ భరతనాట్యంలో ఏకలవ్య శిష్యురాలిగా రానిస్తు వరల్డ్ రికార్డ్‌కు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు బాలాజీ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

# సమగ్రాభివృద్ధి తుమ్మల లక్ష్యం

### ఖమ్మం నగర మేయర్ నీరజ



**ఖమ్మం,జూన్ 20(నినాదం న్యూస్):**సమగ్ర అభివృద్ధి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లక్ష్యమని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. తుమ్మల చొరవతో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ లిమంత్రి తుమ్మల నాగేశ్వర్రావులి సూచన మేరకు ఖమ్మం నగరంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి శుక్రవారం 29,30,33,34,35,36,47 డివిజన్లో జరిగింది. కార్యక్రమంల్లో ఆమె మాట్లాడుతూ పనుల ఒత్తిడి కారణంగా లిరాష్ట్ర మంత్రి తుమ్మలలి కార్యక్రమాలకు రావడం కుదరక తమను కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయాల్సిందిగా సూచిం చారని ఆమె తెలిపారు. ఖమ్మం నగరంలో పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరు చేయిం చారని తెలిపారు. ప్రభుత్వ పథకాల ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నగరంలో ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజ కవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగా ధర్ తిలక్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు రుడావత్ శంకర్ నాయక్, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ నాయకులు కన్నం ప్రసన్న, నాళం సతీష్, సాదే శంకర్, బొమ్మ ఉదయ్, లక్కీ ఉపేందర్, అర్వపల్లి శివ, నల్లపు శ్రీనివాస్, బాలిని శ్రీను, వెన్న పండు, వెంకన్న, ఎస్కే.జానీ, ఎస్కే.జాకీర్, మరాఠీ రమేష్, బొమ్మగాని సైదులు, ముద్దు కృష్ణ, తోట రంగారావు, తుపాకుల మధు, సాయి, సాదె భవాని, అర్వపల్లి స్వాతి, రేసు ప్రసన్న, రాజేంద్ర ప్రసాద్, తోట దమయంతి, పి.ఉపేందర్, పి.మల్లికార్జున్, స్థానిక ప్రముఖులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# 8 వసంతాలు...కొత్త ప్రయత్నం




అగ్ర నిర్మాణ సంస్థలు అప్పుడప్పుడూ కొత్తతరంతో... పరిమిత వ్యయంతో కూడిన సినిమాలు కూడా నిర్మిస్తుంటాయి. అలా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి వచ్చిన చిత్రమే... '8 వసంతాలు'. పలువురు కొత్తతరం నటులు కలిసి నటించిన ఈ చిత్రం శుక్రవారం పరేక్షకుల ముందుకు వచ్చింద. ఓ ప్రేమజంట జీవితంలోని 8 వసంతాల కథ ఇది. శుద్ధి అయోధ్య (అనంతిక సనీల్‌కుమార్) అనే యువతి ఓ రచయిత. ఊటీలో ఉంటూ తన టీనేజ్‌లోనే ఓ పుస్తకం రాస్తుంది. దాంతో ఎంతోమంది అభిమానుల్ని సొంతం చేసుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్‌లోనూ ఆమె ప్రావీణ్యం సంపాదిస్తుంది. ప్రయాణాలు, రచనలు, మార్షల్ ఆర్ట్స్‌తో గడుపుతున్న ఆమె జీవితంలోకి వరుణ్ (హను రెడ్డి) వస్తాడు. కొన్ని రోజుల్లోనే ఇద్దరి మనసులు కలుస్తాయి. వరుణ్ తన మనసులోని మాటని చెబుతాడు. శుద్ధి కొంత సమయం కావాలని కోరుతుంది. అందుకు వరుణ్ కూడా అంగీకారం చెబుతాడు. అలా కొన్ని నెలలు గడిచిపోతాయి. ఆ తర్వాత శుద్ధి తన మనసులోని ప్రేమని వ్యక్తపరచాలని ఎంతో ఆత్రుతగా వరుణ్ దగ్గరికి వస్తుంది. మరి వరుణ్... ఆమె ప్రేమని స్వీకరించాడా? ఈ మధ్యలో వరుణ్ జీవితంలో ఏం జరిగింది? వరుణ్ విదేశాలకు వెళ్లిపోయిన తర్వాత ఆమె జీవితంలోకి వచ్చిన సంజయ్ (రవి దుగ్గిరాల) ఎవరు? శుద్ధి ఎనిమిది వసంతాల ప్రేమ ప్రయాణంలో ఎన్నో మలుపులు చోటుచేసుకున్నాయన్నది చిత్ర కథ. 8 వసంతాలు కవితాత్మకంగా సాగే ఓ ప్రేమకథ ఇది. తెరపైన కనిపించే ప్రతి ఫ్రేమ్... ప్రతి సంభాషణ భావుకతని నింపుకొని ఉంటాయి. విజువల్స్ వరకూ కట్టిపడేసినా... ఒక దశ దాటిన తర్వాత సంభాషణలే కృత్రిమంగా అనిపిస్తాయి. అవి సినిమాపై ఏమాత్రం ప్రభావం చూపించకపోగా, పాత్రలతో పనిగట్టుకొని పలికించినట్టుగా అనిపిస్తాయి. భావుకత గురించి ఎక్కువగా ఆలోచించిన దర్శకుడు... భావోద్వేగాల సంగతిని మరిచిపోయాడు. దాంతో కథ హృదయాల్ని తాకదు. కథనం నెమ్మదిస్తుంది. కొంతలో కొంత ప్రథమార్ధం ఈ సినిమాకి బలం. వరుణ్, శుద్ధి కలవడం, ఆ ఇద్దరి మధ్య ప్రేమ చిగురించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. అందంగా కనిపించిన హను రెడ్డి, అనంత మధ్య కెమిస్ట్రీ, హెషామ్ సంగీతం సినిమాని ఆకర్షణీయంగా మార్చేశాయి. అయితే విరామం తర్వాత సినిమా పూర్తిగా గాడి తప్పినట్లు అనిపించింది.

## శేఖర్ కమ్ములకు
# పరీక్ష పెట్టిన కుబేర



ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిం చిన తొలి మల్టీస్టారర్, పాన్ ఇండియా మూవీ 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి శేఖర్ కమ్ముల సైతం నిర్మాణ భాగస్వామి. నాగా ర్జున, ధనుష్, రశ్మికా మందణ్ణ కీలక పాత్రలు పోషించిన 'కుబేర' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఉన్నవారికి, లేనివారికి మధ్య వ్యత్యాసం నానాటికి పెరిగిపో తోంది తప్పితే తగ్గడం లేదు. ధనవంతులు మరీ ధనవంతులు అవుతుంటే, బీదవారు ప్రభు త్వాల సబ్సిడీలతో జీవితాల్ని వెళ్ళబుచ్చుతు న్నారు. ఈ సబ్సిడీలు రాజకీయ పార్టీలు ఎన్ని కల సందర్భంగా ఇచ్చే తాయిలాలు మాదిరిగా అయిపోయాయి. ప్రభుత్వా ధీనంలో ఉండాల్సిన ప్రధాన రంగాలు సైతం నిదానంగా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. వాటి ద్వారా కోటానుకోట్లు సంపాదిస్తున్న ఆ కంపె నీలే ప్రభుత్వాలను ఆటాడిస్తున్నాయి. అలాంటి ఓ కార్పొరేట్ టైకూన్ కథే 'కుబేర'. దేశంలోనే అత్యంత ధనికుడైన నీరజ్ మిత్ర (జిమ్ సార్బ్) కు వరల్డ్ రిచెస్ట్ పర్సన్ గా నిలవాలనే కోరిక. దాంతో కేంద్ర మంత్రి సిద్ధప్ప (హరీశ్ పేరడి)తో డీల్ కుదుర్చుకుని లక్షల కోట్ల లంచం ఇచ్చి బంగాళఖాతంలోని ఆయిల్ డిగ్గింగ్ ఏరి యాను తన వశం చేసుకుంటాడు. ప్రభుత్వా నికి ఇవ్వాల్సిన లంచంలో సగం వైట్ లో, సగం బ్లాక్ లో ఇవ్వాల్సి వస్తుంది. దాంతో నిజాయితీతో నడుచుకుని జైలు పాలైన సస్పెం డెడ్ సీబీఐ ఆఫీసర్ దీపక్ రాజ్ (నాగార్జున) సాయం తీసుకుంటాడు. అతన్ని జైలు నుండి బయటకు తీసుకొచ్చి... ఈ డీల్ ను ఫుల్ ఫిల్ చేసే పనిని అప్పగిస్తాడు. రంగంలోకి దిగిన దీపక్... నలుగురు బిచ్చగాళ్ళను ఎంచుకుని వారి ద్వారా కథ నడుపుతాడు. అలా వీరు ఎంచుకున్న దేవా (ధనుష్) అనే బిచ్చగాడి కారణంగా పరిస్థితులు చేజారిపోతాయి. ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు నీరజ్ ఇవ్వాల్సిన లక్షల కోట్ల లంచం ముట్ట చెప్పగలిగాడా? వరల్డ్ రిచ్చెస్ట్ పర్సన్ కావాలనుకున్న నీరజ్ కోరిక నెరవేరిందా? తిరుపతిలో బిచ్చగాడిగా ఉన్న దేవా... ప్రభుత్వాలను శాసించగలిగే కార్పొరేట్ టైకూన్ జీవితాన్ని ఎలా అల్లకల్లోలం చేశాడు? అనేది 'కుబేర' కథ. రాజకీయ నాయకులకు బినామీలు ఉన్నట్టే... కార్పొరేట్ సంస్థలు బినామీలతో షెల్ కంపెనీస్ నిర్వహిస్తుంటాయి. వాటి ద్వారా కోటానుకోట్ల ట్రాన్సాక్షన్స్ చేస్తుంటాయి. ఒకవేళ అవినీతి నిరోధక శాఖ వంటి వారు వీరిని టచ్ చేసినా... చేతికి మట్టి అంటకుండా హాయిగా దులిపేసుకుంటారు. అనామకుల పేర్లతో దందాను సజావుగా నడిపేస్తుంటారు. ఇందులో ఆ అనామకులు నలుగురు బిచ్చగాళ్ళు! అదే ఈ కథలోని కొత్తదనం. దాంతో ఇది కోట్లకు పడగలెత్తిన ఓ మల్టీ మిలియనీర్ వర్సెస్ బెగ్గర్ కథగా మారిపోయింది. వీరిద్దరి మధ్యలో కథను నడిపేది ఓ సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్!! ఇలాంటి ఓ కథను మూడు గంటల సినిమాగా తీసి... ప్రేక్షకులను మెప్పించడం అనేది చాలా కష్టసాధ్యం. దర్శకుడిగా పాతికేళ్ళ అనుభవం ఉన్న శేఖర్ కమ్ముల వల్ల కూడా అది కాలేదు. ఈ మధ్య కాలంలో స్టార్ హీరోలు బిచ్చగాడి పాత్రలు చేయడానికి పోటీ పడుతున్నట్టుగా ఉంది. సినిమా మొత్తం కాకపోయినా.. కొన్ని సన్నివేశాలలో అయినా ఇలా డీ గ్లామర్ గా కనిపించడం జరుగుతోంది. ఇందులోనూ మల్టీమిలియనీర్ అయిన విలన్ తన డబ్బుల్ని కాపాడుకోవడానికి అలాంటి పనే చేస్తాడు. ధనుష్ బిచ్చగాడి పాత్రలో ఒదిగిపోయాడు. అతని నటనను వంక పెట్టడానికి లేదు. నిజానికి ఇందులో ధనుష్ కంటే నాగార్జున పాత్రకే నిడివి ఎక్కువ. అతని క్యారెక్టర్ 360 డిగ్రీస్ ఉంది. తీవ్ర మానసిక సంఘర్షణకు లోనయ్యే ఆ పాత్రను నాగ్ బాగానే చేశాడు. అయితే ఆ క్యారెక్టర్ కు సినిమాటిక్ ముగింపు ఇవ్వడంతో తేలిపోయింది. ఇక రశ్మిక మందణ్ణ పాత్రను చూస్తుంటే 'చూడాలని ఉంది'లో సౌందర్య గుర్తొస్తుంది.



# సినిమా వాళ్ల కోసం సితారే జమీన్ పర్

### ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలసి వచ్చిన అమీర్ ఖాన్



బాలీవుడ్ స్టార్‌హీరో ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సితారే జమీన్ పర్'. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఆర్.ఎస్.ప్రసన్న దీనిని రూపొందించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సినీ తారల కోసం గురువారం సాయంత్రం ఈ సినిమా ప్రీమియర్ షో ముంబయిలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ స్టార్ హీరోలు షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అలనాటి నటి రేఖ, నటుడు విక్కీ కౌశల్‌తోపాటు పలువురు హాజరయ్యారు. సిని మా వీక్షించిన అనంతరం చిత్రబృందంతో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమి ర్ ప్రత్యేకాకర్షణగా నిలిచారు. తన ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో కలిసి ఆయన ఈ వేడుకలో సందడి చేశారు. ఆమెతో చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్ ఖాన్.. తన స్నేహితుడు ఆమిర్‌పై జోకులు వేశారు. ఈ సినిమా తానే చేయాల్సిందని మధ్యలో ఆమిర్ వచ్చి చేరారంటూ సరదాగా చెప్పారు. 'ఈ సినిమా తెరకెక్కించడానికి ముందు ఏం జరిగిందో మీకు తెలియదు. ఈరోజు నేను మీతో ఆ కథంతా చెబుతా. ఓసారి ఆమిర్ నన్ను ఇంటికి ఆహ్వానించి ఈ కథ గురించి చెప్పాడు. కథ నాకెంతో నచ్చిం ది. తప్పకుండా చేస్తానని చెప్పా. కొన్నిరోజు ల తర్వాత ఆయన నుంచి ఫోన్ వచ్చింది. తానే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాడు. అందుకు నేను సంతోషించాను. తన నిర్ణయాన్ని మెచ్చుకున్నాను' అని అన్నారు. అనంతరం ఆమిర్ ఖాన్ - కిరణ్‌రావు విడాకుల పైనా సల్మాన్ సరదాగా వ్యాఖ్యలు చేశారు.




నాచురల్ స్టార్ నాని హీరోగా, శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హిట్-3'. మే 1వ విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించింది. నాని కెరీర్‌లోనే 100 కోట్ల క్లబ్‌లో చేరింది. అయితే తాజాగా ఈ సినిమా చిక్కుల్లో పడింది. ఈ సినిమాలో తన కథను కాపీ కొట్టారని అంటూ.. ఓమహిళ కోర్టుకెక్కింది. హిట్-1, హిట్-2 చిత్రాల సిరీస్‌లో భాగంగా శైలేష్ హిట్-3ని తెరకెక్కించారు. అయితే తన స్టోరీని కాపీ కొట్టారంటూ మహిళా రచయిత విమల్ సోని మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతేకాక విమల్ సోని నానికి వీరాభిమాని అని పేర్కొన్నారు. తాను రాసిన ఏజెంట్ 11, ఏజెంట్ కథల నుంచి హిట్-3 సినిమాను తీశారని ఆమె తెలిపారు. దీంతో హిట్-3 మేకర్స్‌పై కాపీరైట్ కేసు వేశారు. ఆమె రచించిన ఒరిజినల్ కాపీని కోర్టుకు సమర్పించారు. అయితే గతంలో కూడా దర్శకుడు శైలేష్ కొలను ఇలాంటి వివాదాన్ని ఎదురుకున్నారు. వెంకటేష్ హీరోగా ఆయన 'సైంధవ్' అనే సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథను కూడా కాపీ కొట్టారు అంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.

6tPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741